Vol. IX

No. 5

20th June, 1979.
(Wednesday)
30 Jyeshtha, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 331 |
| Short Notice Questions and Answers. | .. 352 |
| Written Answer to Question (Starred) | .. 356 |
| Matter Under Rule 329 | |
| re : Releay hunger strike by the public of Palasa for Bus stand at Palasa, Srikakulam District. | .. 357 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| (1) Serious situation arising due to the Fire accident at Kankanalapalli village, Yerragondapalem Taluk, Prakasham District. | .. 358 |
| (2) Situation arising due to the Fire accident in three Fishermen villages of Ekkavuru, Nandamuru and Battigalluru, Sompeta Taluk, Srikakulam District. | .. 360 |
| Papers Laid on the Table: | .. 362 |
| Government Bills : | |
| (1) The A.P. Municipalities (Amendment) Bill, 1979. | .. 362 |
| (2) The A.P. Municipalities and Gram Panchayats. (Amendment) Bill, 1979. | .. 363 |
| Discussion on Cyclone. | .. 363 |
| Announcement : | |
| re : Receipt of Amendments to Bills, | .. 370 |
| Discussion on Cyclone (contd.) | .. 370 |
| Government Bill : | |
| The Tirumala Tirupathi Devasthanams Bill, 1979. | .. 412 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fifth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 20th June, 1979.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Extension of Retirement age of Govt. Employees

59—

*4633 Q.— Sri Bhattam Sriramamurthy (Paravada) :—Will the Chief Minister be pleased to state;

(a) whether the Government proposed to extend the age of retirement in respect of Government employees etc ;

(b) whether any representations to this effect were received by Government ; and

(c) whether the Government have taken any final decision in the matter ?

The Minister for Finance (Sri G. Rajaram) : —(a)The issue has to be examined in the light of the recommendations of the Pay Revision Commissioner which have been received recently.

(b) Yes, Sir.

(c) No, Sir.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :— పే రివిజన్ కమీషన్ వారు ఎంత వరకూ పెంచవచ్చునని సిఫార్సు చేశారు ? ప్రభుత్వం తుది నిర్ణయం ఎప్పటికి తీసికొంటుంది ?

శ్రీ జి. రాజారాం :— తొందరగానే నిర్ణయం తీసికోవాలని ఆశించబడింది కాని ఈ మధ్య ఏర్పడిన కొన్ని పరిస్థితుల వల్ల యింకా కొంత కాలం పట్టవచ్చు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : — వారి సిఫార్సులు ఏమిటి ?

శ్రీ జి రాజారాం :— ప్రభుత్వం తుది నిర్ణయం తీసికొనేవరకు సిఫార్సులు చెప్పటానికి వీలు లేదు.

---

*An asterisk before the name indicates confirmation by the Member

శ్రీ పి. వెంకటాద్రి (నూజివీడు) :— దీని విషయంలో యంగ్‌స్టర్స్ అభిప్రాయం 58 సంవత్సరాల వరకు పెంచకూడదు, 55 సంవత్సరాలకే పదవీ విరమణ చేస్తే తమకు ఉద్యోగ అవకాశాలు కల్గుతాయని వుంది కనుక వారి అభిప్రాయాన్ని కూడా దృష్టిలో వుంచుకొంటారా ?

శ్రీ జి. రాజారాం :— తుది నిర్ణయం తీసికొనే ముందు అందరి అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొనే నిర్ణయం తీసికొంటున్నాం.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :— ఆంధ్ర ఉద్యోగులకు నష్టం తెలంగాణా వారికి ఉపయోగం కలిగించేటందుకు ప్రభుత్వం వాయిదా వేస్తున్నదనే అభిప్రాయం ఆంధ్ర ఉద్యోగులలో వుంది. దీనిని క్లారిఫై చేస్తారా ?

శ్రీ జి. రాజారాం :— దీనిలో ఆంధ్ర, తెలంగాణా లేదు. ఎవరు ఎప్పుడు రిటైర్ అవుతారో ఎక్సైజ్ మంత్రిగార్కి తెలియదు, మాకు తెలియదు. ఈ సిద్ధాంతంపై నిర్ణయం తీసికోవలసివుంది. అందరి అభిప్రాయాలు తీసికొనే తుది నిర్ణయం తీసికొంటాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— మా అభిప్రాయం ఎప్పుడు వింటారు ?

శ్రీ జి. రాజారాం :— తుది నిర్ణయం తీసికొనే ముందు అందరి అభిప్రాయాలూ తీసికొంటాము.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— ఆంధ్ర, తెలంగాణాలలో పదవీ విరమణ వయస్సు వెరువేరుగా వున్నదా ?

శ్రీ జి. రాజారాం :— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులందర్కీ ఒకే వయసు వర్తిస్తుంది.

## Amount Given by Centre for the Relief of Cyclore Victims in 1977

49—

*4185-Q.— Sri G. Mallikarjuna Rao (Gurajal) :—Will the Minister for Revenue be pleased to state :

(a) the amount given so far by the Central Government for the relief of victims of the cyclone during the year 1977 ;

(b) the amount therein given as advance from Plan assistance;

(c) the amount given as grant ; and

(d) the amount given as loan ?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి) :—(ఎ) 1977 నవంబరులో సంభవించిన తుఫానువల్ల అవసరమైన ఖర్చు భరించడానికి అడ్వాన్సు ప్రణాళికా సహాయంగా కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది మొత్తాలను కేటాయించింది

| | |
|---|---|
| 1977-78 లో | రూ. 56.52 కోట్లు |
| 1978-79 లో | రూ. 11.16 కోట్లు |
| మొత్తం | రూ. 67.98 కోట్లు |

పై అడ్వాన్సు ప్రణాళికా సహాయానికి అదనంగా, ఈ క్రింది కేంద్ర ప్రభుత్వ రంగ పథకాల క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు కేంద్ర సహాయం లభ్యం చేయబడింది :—

(రూ. కోట్లలో)

| | | |
|---|---|---|
| (i) సన్నకారు, పేద రైతుల నిమిత్తం పొగాకు బ్యారన్ లకు మరమ్మత్తులు | .. | 0.11 |
| (ii) కేంద్ర ప్రభుత్వ రంగం ప్రకారం జంతువులు, పశుగణం, కోళ్ళు మొదలైన వాటి నిమిత్తం సన్నకారు, పేద రైతులకు, వ్యవసాయ కార్మికులకు సహాయం. | .. | 2.00 |
| | మొత్తం | రూ. 2.11 |

(బి) రూ. 67.98 కోట్లు

(సి) కేటాయించిన ఆర్థిక సహాయానికితోడు, ఉచిత సహాయార్థం, 45,000 మెట్రిక్ టన్నుల బియ్యం, 45,000 మెట్రిక్ టన్నుల గోధుమలు ఉచితంగా మంజూరు చేయడానికి కూడ కేంద్రప్రభుత్వం ఆమోదించింది.

(డి) ఋణంగా ఏమీ ఇవ్వబడలేదు.

శ్రీ జి. మల్లిఖార్జునరావు :— కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్నది అంతటికి ఇచ్చివున్నదా. లేక యింకా ఇవ్వవలసింది ఏమైనా వున్నదా

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—77 సైక్లోన్ కోసం ఇవ్వవలసింది ఏమీలేదు. వారు చెప్పింది ఇచ్చారు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—వారు ఇచ్చిన డబ్బు ప్రణాళికా డబ్బునుండి మనకువచ్చే వాటా డబ్బులోనే ఇచ్చారా లేక ప్రత్యేకంగా కేంద్ర ప్రణాళికనుండి ఇచ్చారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఎప్పుడైనా ముందు ఎడ్వాన్స్ ప్రమ్ ప్లాన్ అసిస్టెన్సు అంటారు. ఇచ్చిన డబ్బులో 70 పర్సెంటులోను, 30 పర్సెంటు గ్రాంటుగా ఇస్తారు. ఇప్పుడిచ్చిన దానిలో మన ప్లానులో 70 పర్సెంటు ఎడ్జస్టు చేసుకోవాలి. వారు ఏ ప్లానులో ఇచ్చారో ఆ ప్లాన్ పీరియడ్ అయిపోయింది. కేంద్ర ఆర్థికమంత్రి ప్లాన్ ఎడ్జస్టుమెంట్ చేసుకోకుండా వుండటానికి ప్రయత్నిస్తామని ఎస్యూరెన్స్ ఇచ్చారు. ప్లాన్ ఎడ్జస్టుమెంట్ జరగదని మనం ప్రెష్యూమ్ చేస్తున్నాము.

శ్రీ ఎం. ఆదెయ్య (పాయకరావు పేట) :— ఇచ్చిన డబ్బు పూర్తిగా ఖర్చు అయిందా లేక యింకా మిగిలివుందా? మిగిలితే ఎంత మిగిలింది?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— పూర్తిగా ఖర్చు చేయబడింది.

శ్రీ పి. వెంకట్రావు :— 7 వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు కట్ చేయకుండా వుండటానికి వీలు వున్నదా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— క్లియర్ గా వారి నుండి ఉత్తరం రాలేదు. ఈ ప్లాను నుండి ఎడ్జస్ట్ చేయాలి కాని వారు చేయలేదు. The Union Finance Minister assured that the annual plan would not be allowed to suffer on account o the general assistance given for 1977 cyclone ఉదారంగా ఉన్నారు కనుక వుండదనేది ప్రిజమ్షన్.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— మంత్రిగారిచ్చిన సమాధానం వివరంగా లేదు. ప్రణాళికాపరంగా గాని, నాన్ ప్రణాళికా పరంగా కాని, ఎయిడ్ క్రిందగాని కేంద్ర ప్రభుత్వం 77 తుఫాను క్రింద ఇచ్చినది ఖర్చు పెట్టారా? లేకయింకా మిగిలి వున్నదా అదేది స్పష్టంగా తెలియచేయాలి. మంత్రి గారు ఇంతకు ముందు తెల్పుతూ మిగలలేదని చెప్పారు. ప్లాన్, నాన్ ప్లాన్ ఎయిడ్ కలిపే చెప్పారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— వారికి కొంత ఇన్ ఫర్ మేషన్ తెలిసినట్టువుంది. ఐ నీడ్ ఇనఫర్ మేషన్ ఐవిల్ గెట్ ఇట్.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, మన ప్రణాళికలో భాగం కాదని సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు క్రిందనే వుంటుందనే విషయం సెంట్రల్ గవర్నమెంటులో ఫైనలుగా తేల్చడానికి ఏమి చర్య తీసుకున్నారు. ఎంజమ్షన్స్, ప్రిజంప్షన్స్ కావు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— మనము అడిగాము దానిని గ్రాంటు క్రింద ట్రీట్ చేయుమని. గ్రాంటు క్రింద ట్రీట్ చేస్తామనే సమాధానము వారినుండి యింతవరకు రాలేదు. ఇప్పటి వరకు మనము దాని క్రింద ఎడ్జస్ట్ చేసుకోవలసిన ప్లానులో ఎడ్జస్టు చేసుకోని దానివల్ల క్లియరుగా గ్రాంటుగా వుంటుందని అనుకుంటున్నాము. మేము గ్రాంటుగా ట్రీట్ చేయమని అడిగాము, కాని యింత
8-40 a.m. వరకు రాలేదు. గ్రాంటుగా ట్రీట్ చేస్తామని చెప్పకపోయినా దానిని యిది వరకు ప్లానులో ఎడ్జస్ట్ చేసుకోడానికి చర్య తీసుకోలేదు కాబట్టి గ్రాంటుగా ట్రీట్ చేస్తున్నారు. దాని గురించి పెద్దగా వివాదములోకి దిగవలసిన పని లేదు. వారు సహాయం చేసే దోరణిలో వున్నారు. The Union Finance Minister assured that the Annual Plan would not be allowed to suffer on account of the general assistance given for 1977 cyclone.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :— అధ్యక్షా, 1977 వ సంవత్సరములో వచ్చిన తుఫాను సందర్భంగా యిచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వము సహాయం. ఆనాడు రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినటువంటి ధనం ఎంత? ఆరవ ఫైనాన్స్ కమీషను రిపోర్టు ప్రకారం దానిని పుల్ ఫిల్ చేస్తే గ్రాంటుగాని అడ్వాన్స్ గాని

యిచ్చారా? మనస్టేటు డిమాండు ఎంత? వారు ఇచ్చింది ఎంత? ఇంకా రావలసింది ఏమైనా వుందా?

శ్రీ యన్. జనార్ధన రెడ్డి:—రావలసింది ఏమీ లేదు. వారు ఇచ్చింది సభ ముందు పెట్టాను.

MEDIUM IRRIGATION PROJECTS IN RAYALASEEMA REGION

50--

*3939-(H) Q.-Dr V. Sivaramakrishna Rao (Badwel) : Will the Minister for Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that 20 medium irrigation projects are investigated and ready for implementation; and

(b) if so, the number and names of the projects out of the same taken up in Rayalaseema region ?

మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఓబుల రెడ్డి) : —

(ఎ) 21 మధ్యతరహా నీటిపారుదల పథకాల దర్యాప్తు పని చేపట్టబడింది. వీటిలో రాయలసీమలోని వరదరాజస్వామి ప్రాజెక్టు, విజయనగరం జిల్లాలోని ఆండ్ర రిజర్వాయరు ప్రాజెక్టుల దర్యాప్తు పని పూర్తయింది ఇటీవల జరిపిన వర్గీకరణలో 10 ప్రాజెక్టులు చిన్న పారుదల వనరుల క్రిందికి వచ్చాయి.

(బి) మిగిలిన (11) మధ్యతరహా పారుదల వనరుల్లో ఈ క్రింది నాలుగు రాయలసీమ ప్రాంతంలో అమలు జరుగుతాయి.

(1) పెద్దేరు రిజర్వాయరు రెండవ దశ,
(2) బుగ్గవంక ప్రాజక్టు
(3) మద్దిలేరు రిజర్వాయరు

డాక్టరు వి. శివరామకృష్ణారావు :—21 స్కీములు వున్నవి అన్నారు. అందులో యిటీవల జరిగిన వర్గీకరణ ప్రకారం 10 ప్రాజక్టులు చిన్న పారుదల వనరుల క్రిందికి వచ్చాయి అన్నారు. నాలుగు మాత్రం రాయలసీమలో తీసుకోవడం జరిగింది ; ప్రస్తుతం రెండు ప్రారంభించబడినవి అంటున్నారు. మిగతా రెండు ఎప్పుడు ప్రారంభం చేస్తారు ? ఇన్వెస్టిగేషను ఎప్పుడు పూర్తి అవుతుంది ?

శ్రీ కె. ఓబులరెడ్డి:— పెద్దేరు రిజర్వాయరు స్కీము, యిన్వెస్టిగేషను- Under the control of Chief Engineer, Medium Irrigation will be completed shortly. Buggavanka project is in an advanced stage of investigation. Foundation exploration is in progress as per the directions of the Geological Survey of India. Investigation will be completed by the end of 1979. Maddileru reservoir scheme is under preliminary investigation. It is reported that the water supplies

are saline and the suitability of the same for irrigation is under examination by the Agriculture Department. If waters are found suitable the investigation programme will be completed by the end of March. 1980.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—మంత్రిగారు నాలుగు ప్రాజక్టులు రాయలసీమలో తీసుకున్నామన్నారు. అవి ఏ ఏ జిల్లాలకు వుపయోగంగా వుంటాయి. అనంతపురం జిల్లాకు పనికి వచ్చే ప్రాజక్టును తీసుకున్నారా ? నీళ్ళు కన్నీళ్ళుగా మారుతున్నాయి. చాలా యిబ్బందిగా వుంది, కొత్త స్కీము వుందా ?

శ్రీ కె ఓబుల రెడ్డి —మద్దిలేరు రిజర్వాయరు స్కీము అనంతపురములో వుంది.

శ్రీ యం. ఆదెయ్య : —ప్రశ్నలో whether it is a fact that 20 medium irrigation projects - అన్నారు. ఆ 20 యిరిగేషను ప్రాజక్టులు ఏవో తెలియజేస్తారా ?

Sri K. Obul Reddy :—I will put it on the Table. I do not have the information now.

శ్రీ యం. ఆదెయ్య :– మా విశాఖ జిల్లాలో తాండవ నదిపై రెకవాగు ప్రాజక్టు యిన్వెస్టిగేషను జరిగింది. 6 కోట్ల 72 లక్షలు. అది ఏ దశలో వుందో తెలుసుకోవాలనే వుద్దేశం తప్ప మరొకటి కాదు. 20 ప్రాజక్టులు సేకప్ చేశామన్నారు, అవి చెబితే బాగుంటుంది.

శ్రీ కె. ఓబులరెడ్డి :—టేబుల్ మీద పెడుతాను.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపురం) :— వరదరాజస్వామి ప్రాజక్టు విషయం, కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు తాలూకాలో విషాద గాథ. ఇద్దరు ముఖ్యమంత్రులు పునాది రాళ్ళు వేశారు. అవి ఏమి అయినవి ? ఎప్పుడు ప్రారంభించబోతున్నారు ? ఏ దశలో వుంది ?

శ్రీ కె. ఓబులరెడ్డి :– వరదరాజస్వామి ప్రాజక్టు ఎప్రూవ్ అయిన స్కీము దాని నిర్మాణం పని ప్రారంభం అయింది. ప్రాతిపదిక చర్యలన్నీ తీసుకున్నారు సెంట్రల్ వాటరు కమీషను నుండి యింకా క్లియరెన్సు రాలేదు. అది రాగానే దానికి తగిన ఫండ్సు వుంటే మూడు సంవత్సరాలలో పని పూర్తి చేయడానికి వీలు అవుతుందని అంచనా.

శ్రీ ఎన్ ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్నం-2) :—విశాఖపట్నం జిల్లా గజపతి నగరం తాలూకాలోని ఆంద్ర రిజర్వాయరు 5 కోట్ల 34 లక్షలతో స్కీమును తయారు చేశారు. కృష్ణమూర్తిగారు శంఖుస్థాపన చేశారు. సర్వే అంతా కంప్లీటు అయింది. అది ఏ దశలో వుందో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ కె. ఓబులరెడ్డి :—సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ క్వశ్చన్‌తో వుంది.

(శ్రీ) కె. ఓబులరెడ్డి :—వారు పర్టిక్యులర్స్ అడుగుతున్నారు. ... పూర్తి అయింది.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు :—ఏ, బి, 20 మధ్య తరహా నీటిపారుదల ప్రాజక్టుల విషయములో దర్యాప్తు పని పూర్తి చేసి, వాటిని అమలు పరచడానికి సిద్ధం చేసిన మాట నిజమేనా అంటే ముఖ్యమంత్రి గారు 2 ప్రాజక్టులు దర్యాప్తు చేయబడిందని చెప్పారు. బి. లో రాయలసీమలో ఎన్ని ప్రాజక్టులు పెట్టారని వున్న వాటి పేర్లు ఏమిటి అని అడగడం జరిగింది. దానికి టేబులు మీద పెడుతానన్నారు. వారికి వచ్చిన సమాధానములో ఇన్ఫర్మేషను వుండి వుంటుంది. ఆ 20 ప్రాజక్టు పేర్లు చెబుతారా?

Sri K. Obul Reddy :—List of 20 Medium Irrigation Projects investigated and presently under execution. ఉన్నాయి గాని యిన్వెస్టిగేషను చేయవలసినవి, ఆ లిస్టు లేదు. టేబులు మీద పెడతాను అని చెబుతున్నాను

మిస్టర్ స్పీకర్ :—సమగ్రమైన ఆన్సరు టేబులు మీద పెట్టండి. 8-50 a. m

(శ్రీ) సి.హెచ్. విఠల్ రెడ్డి :—ఈ వెనుకబడిన ప్రాంతం రాయలసీమలోని 20 ప్రాజెక్టుల గురించి అడిగితే 4 ప్రాజెక్టులు దర్యాప్తు పూర్తి అయిందని అన్నారు. 4 ప్రాజెక్టులు ప్రారంభం అయినాయని మేము అనుకున్నాము. ఇప్పుడు ఆ 4 ప్రాజెక్టులకు కూడా డబ్బులు లేవని మంత్రిగారు అంటున్నారు. కాబట్టి కనీసం ఆ 4 ప్రాజెక్టులను అయినా ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు అడుగుతారా? ప్రతి ప్రాజెక్టు అంచనా ప్రకారం ఎంత డబ్బు ఉంది?

మిస్టర్ స్పీకర్ :—ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేస్తున్నాను.

## Shortage of Kerosene in the State

51—

*3976-Q.—Sri B. Rama Subba Reddy (Kanigiri) :—Will the Minister for Agriculture & Civil Supplies be pleased to state :

(a) whether the Government are aware of the shortage of kerosene in the State from November 78, onwards ;

(b) if so, the resons for the same ; and

(c) the way in which the Government are trying to tackle the issue ?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ వై. వెంకట్రావు) :—వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE VIDE ANSWER TO L.A.Q. No. 3976

(a) Yes, Sir. The Government are aware of the shortage of supply of Kerosene being effected by the oil companies to the State.

(b) The State requires about 40,000 kilo-litres as monthly allocation. The following statement shows the monthly allotment of kerosene from November, 1978 and the off take based on supplies effected ;

| S No. | Month & Year | Allotment figures (KLS) | Off-take (Kls) |
|---|---|---|---|
| 1. | November 1978 | 32,576 | 32,079 |
| 2. | December 1978 | 32,576 | 32.564 |
| 3 | January 1979 | 32,576 | 32,848 |
| 4 | February 1978 | 30,100 | 32,766 |
| 5. | March 1979 | 29,770 | 29,758 |
| 6. | April 1979 | 27,173 | NA* |
| 7. | May 1979 | 25,935 | NA* |
| 8. | June 1979 | 27,544 | NA* |

It will be seen that the supplies allotted to the State have been dwindling from the month of January 1979 onwards. It fell to 25,935 Kls. in May from the November quota of 32,544 Kls. For June 1979, 37.544 Kls. have been given i.e. a slightly higher quota though less than the actual allotment in November 1978. This small increase has been the result of the continuing efforts of the Civil Supplies Department. In addition to supplies being reduced, the unsatisfactory
9-30 a m. movement of the kerosene product by the Railways has also been generally responsible for temporary shortages now and then. Again, the lorry operators' strike in the State between 25th and 28th January 1979 created a temporary scarcity in the flow of kerosene from the oil depots to retail outlets. Similarly, the disruption of Railway movement from the Madras–Tondiorpet, oil depot to Vijayawada and other areas as a result of the railway lines washed out in the recent cyclone, the tanker operators strike at Visakhapatnam for the period between 25th May and 8th June 1979 created situations of temporary scarcity, In general, the supply of non-availability of railway rakes and Tankers have also contributed to the temporary shortages of supply by the oil companies. The total availability of the product it self of the national level is a constraint.

(c) The Civil Supplies Department has been constantly reviewing the situation and taking necessary action keeping in constant touch with the oil corporations, the Ministry of Petrolium, Chemicals and Fertilisers, Government of India and all other concerned. The Collectors (Civil Supplies are similarly reviewing the position at district level and taking steps to ensure that the kerosene supply is normal. I have recently reviewed the situation at a high level conference of the representatives of the oil companies on 12-6-1979. The oil company representatives have been introduced to ensure that there is satisfactory movement and supply of kerosene product throughout the State. The State Vigilance Department is also taking action to

* Correct figures not available to oil companies.

curb black marketing by the retailers and prosecuting the offenders. 86 cases were booked till 31-5-79 and 76 persons arrested.

శ్రీ ఎమ్. ఓంకార్ :— సభాసమక్షంలో ఉంచినటువంటిదానిలో ఏప్రిల్, మే, జూన్ మాసాలలో మనం ఎంత ఎత్తుకున్నాము అంటే ఫిగర్సు నాట్ ఎవైలబుల్ అన్నారు. మనకు 40 వేల కిలో లీటర్సు అవసరముంటే ఇప్పుడు 32 వేల కిలో లీటర్సు మించలేదు. జనవరినుంచి తగ్గుతూ వస్తున్నాయి. మన రిక్వయిర్ మెంట్సుకు తగినట్లుగా కోటా పెంచడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు? రెండవ వైపున ఎలాట్ అయిన దానిని ఎత్తుకొని సక్రమంగా సప్లయి చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? బ్లాక్ మార్కెట్ను అరికట్టడానికి ఏమి ప్రయత్నం చేస్తారు?

శ్రీ వై. వెంకట్రావు:—తుఫాను వచ్చినందువల్ల రైల్వే కమ్యూనికేషన్సు డిస్టర్బు కావడంవల్ల ఈ మధ్య కొంత అవాంతరం వచ్చింది. అది కాకుండా విశాఖ పట్టణంలో టాంకర్సువారు సమ్మె చేసినందువల్ల కొంత అవాంతరం వచ్చింది. ఆ సమ్మె జూన్ 8వ తేదీన విరమించడం జరిగింది, అది కొంత ఇబ్బంది అయింది. మన రిక్వయిర్ మెంట్సుకు లోగడ 32 వేల కిలో లీటర్సు వరకు వస్తున్నది. ఇప్పుడు తగ్గిపోయింది. మేలో 25 వేలు అయితే జూన్లో 27 వేలవరకు వచ్చింది అది చాలదు. అందుచేత మాకు 40 వేల కిలో లీటర్సు ఇస్తే కాని చాలదని కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. నేను ప్రత్యేకంగా మాట్లాడి వచ్చాను. దాని కోసం కృషి చేస్తున్నాము. టాంకర్సుమీద సనత్ నగర్ డిపోకు, ట్విన్ సిటీసుకు ఈ నెలలో దాదాపు 2,165 కిలో లీటర్సు విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు దాదాపు 1093 కిలో లీటర్సు స్టాకు నిల్వ ఉంది. 400 కిలో లీటర్సు వస్తున్నది, ఇప్పుడు 10, 15 రోజులు కవరు చేయడానికి సరిపడి ఉంది. ఇప్పుడు పొజిషను కంఫర్టబుల్ గా ఉంది. బ్లాక్ మార్కెట్ జరుగుతూ ఉంటే విజిలెన్సువారిని పెట్టి కేసులు పెట్టించాము. కొందరిని అరెస్టు చేయడం కూడా జరిగింది. ఇందులో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సరావుపేట/నక్రేకల్లు) :— విజిలెన్సు వారు కేసులు పెడుతున్నారని మంత్రిగారు చెప్పారు. మీరు ఎక్కడ కేసులు పెడుతున్నారో తెలియదు కాని ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్సు దగ్గర ఉన్నటువంటి షాపుకు కిరోసిన్కు పంపితే 5 లీటర్సు అని 4 1/2 లీటర్సే పోస్తున్నారు కిరోసిన్ ఉంచుకొని లేదని చెబితే నేను స్వయంగా మంత్రిగారికి ఫోను చేయవలసిన పరిస్థితి వచ్చింది. చెక్ చేయడానికి వెళ్ళినవారు ఊరికే మాట్లాడి వెళ్లిపోతున్నారు. అందుచేత బ్లాక్ మార్కెట్ను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ వై. వెంకట్రావు :— మన ట్విన్ సిటీసు రిక్వయిర్ మెంటు 190 కిలో లీటర్సు రోజుకు. ఈమధ్య కొంత తక్కువ వచ్చింది. దానికితోడు ఆర్టిఫిషియల్ స్కేర్సిటీ కూడా కొంత ఉంది దీనిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోమని విజిలెన్సు వారికి చెప్పాము. గౌరవసభ్యులు నాకు ఫోను చేసారు దానిని గురించి తరువాత చెప్పాను. ఇప్పుడు పొజిషను ఈజీ అయింది. తగు చర్యలు తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ఇటీవల మంత్రిగారు ఢిల్లీ వెళ్ళి వచ్చినప్పుడు పేపర్లలో స్టేట్‌మెంటు చేశారు. ఫెయిర్ ప్రయిస్ షాపు్స త్వరలోనే వీలైతే ఒకటవ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని చెసారు ఫెయిర్ ప్రయిస్ షాపు్స త్వరలోనే వీలైతే ఒకటవ తేది నుంచి ప్రారంభం అవుతాయని చెప్పారు. ఆ ఫెయిర్ ప్రయిస్ షాపు్సలో కిరోసిన్ కూడా సేల్ చేసే ఆలోచన ఉందా ?

శ్రీ వై. వెంకట్రావు :—22 వేల ఫెయిర్ ప్రయిస్ షాపు్స మన స్టేట్‌లో ఉన్నాయి. కిరోసిన్ షాపులు వేరే కొన్ని వున్నాయి. ఫెయిర్ ప్రియిస్ షాపు్స, కిరోసిన్ కలసి ఉన్నవి కొన్ని ఉన్నాయి. ట్విన్ సిటీస్‌లో 570 ఫెయిర్ ప్రియిస్ షాపు్స ఉంటే 1270 కిరోసిన్ షాపు్స ఉన్నాయి. దానికి దీనికి భేదం లేదు. అవి ఇవి కూడా కలిసి ఉన్నాయి

శ్రీ గౌతు లచ్చన్న :—కొత్తగా ఏర్పాటు చేయదలచుకున్న గ్రామాలకు సంబంధించి కొత్తగా ఏర్పాటు చేయదలచుకున్న ఫెయిర్ ప్రియిస్ షాపు్సలో ఈ కిరోసిన్ కూడా పెడితే సౌలభ్యంగా ఉంటుందనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా ?

శ్రీ వై. వెంకట్రావు :— 2 వేల జనాభా ఉన్న చోట ఒక ఫెయిర్ ప్రియిస్ షాపు ఇవ్వాలని ఉంది, అక్కడ లోగడ ఏమైనా కిరోసిన్ డీలరు ఉంటే కష్టం. లేకపోతే తప్పకుండా దానికి ఆలోచన చేసి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. ట్రయిబల్ విలేజెస్‌లో 2 వేల కన్నా తక్కువ పాపులేషను ఉన్నా ఫెయిర్ ప్రియిస్ షాపు్స ఇవ్వాలని ఉంది. ఇప్పటికే డొమిస్టిక్ రిక్వయిర్‌మెంట్సు షాపు్స అని ఉన్నాయి. అదనంగా ఫెయిర్ ప్రయిస్ షాపు్స ఇవ్వాలని కూడా ఉంది.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి (తిరుపతి) :—తిరుమల హిల్సులో ఒక లీటరు కిరోసిన్ 3,4 రూపాయలు అమ్ముతున్నారు. కాబట్టి యాత్రికులకు యిబ్బంది కలుగకుండా ప్రత్యేకమైన కోటా ఇప్పించడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వై. వెంకట్రావు:-మనకు దాదాపు 40 వేల కిలో లీటర్సు కావలసి ఉంటే 27, 28 వేల కిలో లీటర్సు వస్తున్నది అదనంగా తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తాము తక్కువ వస్తే We have got to live in the situation.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— విశాఖపట్టణంలో టాంకర్స్ స్ట్రియికు వల్ల కొంత వరకు ఎఫెక్టు అయిందని చెప్పారు జూన్ 8 వ తేదీకి స్ట్రియికు పూర్తి అయింది. ఇప్పుడు వారు సప్లయి చేస్తున్నారా లేదా ?

శ్రీ వై. వెంకట్రావు :—అంతా చేస్తున్నారు. ఈ మధ్య ఆయిల్ కంపెనీల వారినందరినీ పిలిపించి 12వ తేదీన సమావేశము చేశాము. కొంచెము ఆలశ్యం అయినా, అదనంగా ఖర్చు అయినా టాంకర్సు మీద మీరు మూవ్ చేయాలనే చెప్పాము. తాడేపల్లి నుంచి కూడా ట్యాంకర్స్ మీద మూవ్ చేశారు నిన్న స్పెషల్ ట్రియిను ఒకటి వచ్చింది. మద్రాసు ఫోను చేసి డీజల్ ఇంజనులు మధ్యలో హాల్టు లేకుండా ఇక్కడకు ట్రెయిను వచ్చేట్లు చేయాలని అడగడం జరిగింది. ఆ ప్రకారంగా రైల్వే వారు కూడా శ్రద్ధ తీసుకొని త్వరగా మూవ్ చేస్తున్నారు.

శ్రీ బి సమ్మయ్య:—కిరోసిన్ సరఫరా తగ్గడమే కాకుండా రైల్వేవారు కిరోసిన్ రవాణా చేయకపోవడంవల్ల తాత్కాలిక కొరత ఏర్పడుతున్నదని చెప్పారు. ఈ రవాణాలో అంతరాయం కలుగకుండా చూడాలని రైల్వేవారికి మన రాష్ట్ర ప్రభుత్వం వ్రాసిందా? 31-5-1979 వరకు 83 కేసులు రిజిష్టరు చేశామని అన్నారు. అవి ఎక్కడెక్కడ చేశారు?

శ్రీ వై. వెంకట్రావు:—రైల్వే వారికి వ్రాయడం జరిగింది డే టు డే టచ్‌లో ఉన్నాము అక్కడ లోడ్ చేయడంతోనే జయిను సరాసరి వచ్చేట్లు ఏర్పాటు చేస్తున్నాము అన్ని ప్రాంతాల నుంచి కేసులను బుక్ చేస్తున్నాము. ట్విన్ సిటీస్‌లో ఎక్కువ ఉన్నాయి గ్రామాలలో కూడా కేసులు బుక్ చేశారు.

శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్).—గ్రామాలలోని ప్రజలకు కూపన్స్ లేవు. వారికి కిరోసిన్ దొరకడం లేదు. డీజెల్ ఆయిల్ దొరకడం లేదు. దానిని గురించి మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా?

శ్రీ వై. వెంకట్రావు:—గౌరవ సభ్యులు శ్రీ జనార్ధనరెడ్డిగారు చెప్పింది వాస్తవం. ట్రాక్టర్లు వస్తే ఆ ట్రాక్టరు ట్యాంకులో 20, 30 లీటర్ల డీజెల్ పడుతుంది ఆంధ్ర ప్రదేశ్‌లో 14 వేల ట్రాక్టర్లు ఉన్నాయి రైతులు ఇబ్బంది పడకుండా ఉండడానికి పర్మిట్సు ఇవ్వాలని మొన్న కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. అదే విధంగా ఆయిల్ ఇంజనులకు కిరోసిన్ కావాలి మన రాష్ట్రంలో రాదాపుగా 2 లక్షల ఆయిల్ ఇంజనులు ఉన్నాయి. వాటికి ఇమ్మని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. దాని గురించి ఫాలోఅప్ యాక్టు చేసి రైతులకు సకాలంలో కిరోసిన్, డీజెల్ అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము 9-00 a.m.

## Establishment of Cotton Research Centre in A P

52—

*3668-Q.—Sri Nallapareddi Sreenivasul Reddy(Venkatagiri):—Will the Minister for Agriculture and Civil Supplies be pleased to state:

(a) whether the State Government have requested the Government of India to establish a Cotton Research centre in Andhra Pradesh; and

(b) whether the Government of India have accepted for the same?

వ్యవసాయ పౌర సరఫరా శాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు):—

(ఎ) అవునండీ.

(బి) ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ అంగీకారం అంగలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:-ఈ ప్రత్తి రీసెర్చి స్టేషను పెట్టడానికి కేంద్ర

ప్రభుత్వం అంగీకరించినట్లుగా వెంకటరావుగారి ప్రకటన పత్రికలలో వచ్చినట్లు జ్ఞాపకం. అది రాష్ట్రంలో ఎక్కడ పెట్టబోతున్నారు? ఎంత ఖర్చు అవుతుంది? దీని వలన ఉండే ఉపయోగాలు ఏమిటి?

శ్రీ వై. వెంకటరావు:— ఇటీవల ఒక సెమినారు జరిగింది. మేము ఐ.సి.ఆర్. వారిని మేము అడిగాము. ఆదిలాబాదు, కర్నూలు ఇంకా చాలా జిల్లాలు ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో కూడా రైసు ఫేలోస్‌లో ప్రతి పండిస్తున్నారు. ఇక్కడ ఒక ఆపరేషను రిసెర్చి ప్రాజెక్టు అవసరమని అడిగాము, ఇప్పటికి 5 రిసెర్చి సెంటర్సు ఉన్నాయి అవి కొంత పని చేస్తున్నాయి. దానిని స్ట్రెంగ్‌దెన్ చేస్తూ ఆపరేషన్ రిసెర్చి ప్రాజెక్టు అవసరమని అడిగాము. ఇటీవలనే పంజాబు అగ్రికల్చరల్ యూనివర్సిటీవారు ఫరీద్ కోటలో పెట్టారు. దీని ఫలితంగా 20 స్ప్రేయింగ్సు ఇవ్వవలసిన దానికి 7,8 స్ప్రేయింగ్సుతో సరిపోతోంది. అట్లాగే ఇది సరిపోతుంది. లేకపోతే సిస్టమిక్ పాయిజన్ వాడుతారు. ఇది పాయిజన్‌గా ఉండి రెండవ క్రాపుకి వచ్చే ప్రమాదం కూడా ఉంది కాటన్ ఏరియాలో టాంకో అని ఈ మధ్యన చిలకలూరి పేట ఏరియాలో ఆక్షేపణ పెట్టారు. ఈ ఓ.ఆర్.పి. ప్రాజెక్టు క్రింద తీసుకోమని మేము అన్నాము. వారు తీసుకునే ప్రయత్నం మీద ఉన్నారు. ఇంకా ఫైనలైజు కాలేదు. అవి నెల్లూరు, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో రైస్ ఫాలోస్‌లో ఎక్కడ పెడితే బాగుంటుందో ఆలోచిస్తున్నాము.

## Sanction of loans to Burma Repatriates for Their Rehabilitation

53—

*4346 Q.- Sarvasri N.S.N. Reddy and C. Janga Reddy (Shyampet):— Will the Minister for Rehabilitation, Wakfs and Fisheries be pleased to state :

(a) The amount of loan sanctioned to each Burma repatriate and the sehemes sanctioned for their rehabilitation;

(b) whether it is a fact that an amount of Rs 10 lakhs was granted for construction of houses to Burma repatriates at Visakhapatnam and Anakapalli

(c) if so, the number of houses constructed?

(d) whether it is a fact that one Sri M. Arjuna Rao the self-styled President of Burma Repatriates Association is collecting large sums illegally from the repatriates at the time of disbursement of loans at Visakhapatnam;

(e) whether the Government has issued any instructions of the Collector, Visakhapatnam to stop such illegal collections ;

(f) If so, the action taken against Mr. Arjuna Rao ?

The Minister for Rehabilitation and Wakf (Sri Ahmed Sharif):-

(a) The patteru of rehabilitation assistance to each repatriate family is an initial loan assistance of Rs. 2,000/ foi starting a trade or business. oan upto a maximum of Rs. 5,000 is sanctioned to such of Burma iepatriates who utilised the initial loan assistance properly and in whose cases, Collector or the loan sanctioning authority is satisfied that it is necessary to sanction a loan of increased amount having regard to the type of trade or business back-ground of the repatriate and other relevant circumstances besides, the burma repatriates are also sanctioned housing loan assistance for construction of houses at the rate of Rs. 5,000 per family in Urban areas and Rs.3,000 in Rural areas.

(b & c) An amount of Rs. 10,53, 7oo/- was sanctioned by Government to implement the scheme for setting up 5 housing colonies for hurma iepatriates at Gullalapalem, Marripalem and Kapparada in Visakhapatnam District, in the year 1968, A Housing Colony consisting of 1oo houses was constructed at Gullalapalem in Visakhapatnam District and allotted to Burma repatriates in December, 1970. The proposal of construction of a colony at Marripalem was given up, as the land was found unsuitable for housing colonies. For Kapparada Colony, a total amount of Rs. 1o.55 lakhs is available for Visakhapatnam Urban Development Authority for consruction of houses, Visakhapatnam Urban Development Authority called for tender.

(d) Several complaints were received by Government and were forwarded by Government of India who received them against Sri Arjuna rao, the President of Burma Repatriates' Association in the matter of collection of money as commission from the repatriates at the time of disbursement of loans to them. But the Visakhapatnam Collector reported that no proof was forthcoming. In view of the fact the repatriates are afraid of Sri Arjuna Rao.

(e) Instructions were issued to the Collector, Visakhapatnam that no cognisance should be given to Sri Arjuna Rao or to the so called Association pleading financial assistance on behalf of Burma repatriates of Visakhapatnam nor entertaiu any representation from them on matters connected with rehabilitation of Burma repatriates in and around Visakhapatnam. In regard to disbursement of loan to Burma repatriates it was felt by Government that the scope for Sri Arjuna Rao to play the role he has playing would not probably arise if the District staff were easily approachable by the repatriates in regard to the loans. Government therefore requested the Collector to ensure that atmosphere favourable to the repatriates is created to avoid any scope for interference by Sri Arjuna Rao.

(f) In the absence of evidence, it is not possible to take any action against Sri Arjuna Rao.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:— మంత్రిగారు సమగ్రమైన రిపోర్టు ఇచ్చారు. ఇప్పుడు బర్మా కాందిశీకులకు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన గైడు లైన్సులో 2000 రూపాయలు వ్యాపారం చేసుకోడానికి అప్పు క్రింద ఇస్తూ కంపల్సరిగా 5 వేల రూపాయలు కూడా సబ్సిడీగా ఇచ్చివేయాలి అని ఉన్నదా? లేకపోతే వారి అవసరాన్ని బట్టి ఇవ్వవలసిన అవశ్యకత ఉన్నదా? అర్జునరావు అనే వ్యక్తిని గురించి మంత్రిగారు సమగ్రమైన రిపోర్టు ఇచ్చారు. ఆయన బర్మా కాందిశీకుడు బర్మాలో అవుట్ లా అయిన వాడు. విశాఖపట్టణంలో ఒక కూనీ చేయించిన వ్యక్తి ఆయన. బర్మా కాందిశీకులను దోపిడీ చేసుకొని లక్షల కొలది రూపాయలు సంపించాడు, వారి అందరిని కొట్టి డబ్బులు తీసుకుటున్నట్లుగా కలెక్టరుగారు 14 చార్జీలు చీఫ్ సెక్రిటరీగారికి తెలియజేశారు. కలెక్టరుగారు చుట్టుప్రక్కలకు రావడానికి కూడా వీలు లేదని తెలియజేశారు. దానికి గవర్నమెంటు మెమో. ఇచ్చారు. అతని మీద చర్య తీసుకోడానికి ఆయన రూలింగు పార్టీ, ఇందిరా కాంగ్రెస్ పార్టీలో చేరి మీ పార్టీకే చెడ్డ పేరు తీసుకువస్తున్నాడు. మంత్రిగారు విశాఖపట్టణం వచ్చినప్పుడు అనేక మంది తెలియజేశారు. నేను కూడా తెలియజేశాను. ముఖ్యమంత్రిగారు విశాఖపట్టణం వస్తే మొట్టమొదట పూల దండ వేసేది ఆయనే. ఏ మంత్రి వచ్చినా మొట్టమొదట పూల దండ వేసేవారు వారే. My point is when so many atrocities have taken place at the instance of that individual person, why proper action has not been taken by the police, by the Minister and the Government? In the name of Indira congress he is doing all this mischief. Why proper action has not been taken?

*Sri Ahmed Shareef :—We are giving a loan of Rs. 5,000/—. Initially we are paying Rs. 2,000/— to each and every family and thereafter on the recommendation of the collector we are paying upto the extent of Rs. 2,000/—. With regard to Arjuna Rao the matter has been referred to the colloctor and the colloctor has taken steps in this regard. Now the repatriates are satisfied. We are directly listening to their grievances. This man is not in the picture at all.

శ్రీ జి. లచ్చన్న:—అర్జునరావుగారి మీద చాల కంప్లయింట్స్ వచ్చాయి. ఢిల్లీవారు కూడా ఎంక్వయిరీ చేయించాము. మన కలెక్టరుగారిచేత ఎంక్వయిరీ చేయిస్తే దానికి సరి అయిన రుజువులు కాలేదు అని రిపోర్టు వచ్చింది అని మంత్రిగారి శెలవు ఇచ్చారు. ఎవరైతే కంప్లయింటు ఇచ్చారో వారికి నోటీసు ఇచ్చి ఆరోపణలు రుజువు చేసుకోడానికి అవకాశం ఇచ్చిన తరువాత సాక్ష్యం రాలేదు అని చెబుతున్నారా, లేక ఏదో డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కంప్లయినెంట్సుకి సంబంధం లేకుండా జరిగిందా ? ఆ కంప్లయింట్ విచారణ యొక్క విధానం దయచేసి శలవిస్తారా ? మొట్టమొదట మూడు కోలనీలు ప్రపోజు చేశాము అన్నారు. అందులో ఒకటే టేకప్ చేయడానికి తీర్మానించాము అన్నారు. రెండవ చోట స్థలం సూటబుల్‌గా లేనందువల్ల డ్రాప్ చేశాము అన్నారు. రెండవది టేకప్ చేయడానికి సూటబుల్ స్థలము విశాఖపట్టణంలో ఎక్కడా లేదా ?

* Sri Ahmed Shereef :—With regard to Mr. Arjun Rao, practically through we have received complaints, specifically nobody is dare enough to give any statement and come forward. Therefore, we could not have any direct evidence. With regard to the second colony, as the land was not suitable, the amount was allotted to Visakhapatnam only. About Rs. Ten lakhs are at the disposal of the Urban Development Autority. They have called for tenders and they have taken up the work. 9-00 a. m.

Sri S. Jaipal Reddy (Kalvakurthy) :—Sir, it is very important to note that the Minister in his original reply has confessed that no proof against Mr. Arjunarao was forthcoming because of the fear among the people. The Minister in his supplementary reply also conceded that people are not daring to come forward So, this is the kind of courage that this Government could give to the citizens of Andhra Pradesh. That is No. 1. No. 2-Is this fear due to the fact that Arjunarao is passing for an important leader of the Congress-I? If so, what is the action proposed to be taken to instill courage among the people in the first place and to take action against Mr. Arjunarao in the second place ?

Sri Ahmed Sherieff :—We do not know about the genuineness of the applications. When we went to the persons, those people actually said that they nothing to do with it.

Sri S. Jaipal Reddy :—The proof was not forthcoming because they were afraid. So. are the Hon'ble Minister and the Government so helpless in the matter ?

Sri Ahmed Sheriff .—Now the matter is settled and we are directly attending to the matters.

Sri Poola Subbaiah :—The Minister said in his reply that the matter is scored or settled. How it is scored or settled ? My point is that people themselves are afraid of him. After all, they are repatriates. Therefore, the Government should come to their rescue How the Government could come to their rescue and how the Government could dispel the fear from the repatriates ?

Sri Ahmed Sheriff :—I had personally visited the place and collected all the repatriates and advised them not to fear. Thereafter we are directly attending to all their grievances and there is no trouble now.

Sri S. Jaipal Reddy :—Mr. Arjunarao is a notorious hooligan and a cheat. The very fact that inspite of the visit of the Minister, people did not dare to come forward to give evidence against him shows that the visit of the Minister is futile and it served no purpose.

Therefore, what is the point in the Collector reporting that the people are not coming forward to give evidence ?

Dr. M. Channa Reddy :—Is it very unbecoming of us if we say hooligan and cheat against an officer of the rank of a Collector.

Mr. Speaker :—It is about the Collector ?

Sri S. Jaipal Reddy :—Not about the Collector. Now that the Chief Minister has shown interest in the problem, I would like to explain to him through you Sir. One Mr. Arjunarao a local hooligan has been able to frighten the repatriates into collecting money from them and when the enquiry was instituted against him, people are so much frightened that they are not prepared to give evidence against him. The Collector's report has confessed that the people are so frightened and that they are not prepared to give evidence against him. The Minister says that the allegations have not been denied by the Government. What the Government should do under the circumstances, I wonld like to seek the advice of the Chief Minister.

Dr. M. Channa Reddy :—I am sorry Sir, It stands corrected. As far as the point raised by the Hon'ble Jaipal Reddy is concerned I would certainly look into it and see what difficulties the Collector is experiencing about making a thorough enquiry, I would look into it.

Sri S. Jaipal Reddy :--C. B. C. I D. enquiry can be instituted. That is the best way of finding out the truth.

Mr. Speaker : -In view of the assurance given by the Chief Minister. . .

Sri S. Ja'pal Keddy : --I am trying to give a specific shape to the general assurance.

Dr M. Channa Reddy :--I will look into this suggestion also or any other thing

9-10 a.m. శ్రీ కె. దనరాజు (ఆచంట):—అధ్యక్షా, 1964లో సెంట్రల్ గవర్నమెంటు యిస్యూచేసిన జి. ఓ. 1315 ప్రకారంగా ప్రతికుటుంబానికి రెండు వేల రూపాయలు యివ్వాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు, తణుకు, భీమవరం మొదలగు మొదలగు చోట్ల 1500 కుటుంబాలు వున్నాయి. వీటికి గవర్నమెంటు యిస్యూ చేసిన జి.ఓ. ప్రకారం రెండువేల రూపాయలు ఒక్కసారి ఇవ్వాలి. ఒక వంద, రెండు వందల చొప్పున ఆ డబ్బును 8 సంవత్సరాల్లో ముట్ట చెప్పారు. వీరు ముట్ట చెప్పిన .00-.00 ఎవరికి ... తిని వేసారు. అవి అడ్జస్ట్ చేసుకోవడం కోసం జి.ఓ లో మళ్లీ మూడు వేల రూపాయలు యివ్వమని ఆల్ టుగెదర్ 5 వేల రూపాయలు యివ్వమని అందులో వుంది. ఇదివరకు వున్నటు వంటి మిగిలిన రెండు వేల రూపాయలు, అనెదర్ 3 వేల రూపాయలు, ముట్ట

చెప్పే కృషి చేస్తారా? అతితొందరలో జిల్లా కలెక్టర్సుకు ఆదేశాలు పంపించి నట్లయితే వాళ్లకు చాలా మేలు చేసిన వారౌతారని కోరుతున్నాను.

Sri Ahmed Sheriff :—Wherever the Collector recommends we are paying and we will pay.

Sugar Production in the State

54—

*3853-Q.-Sarvasri M. Omkar, (Narasampet) K. Satyanarayana, (Repalle) Y. Raghava Reddy (Nakrekal) and A. Lakshiminarayana (Miryalguda):—Will the Minister for Mines & Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that the Minister for Small Scale Industries and Sugar told Pressmen at Hyderabad on 15—11—1678 that sugar production in the State might go down; and

(b) the steps taken by the Govt. to prevent the fall in the production of Sugar?

శ్రీ నిజాంవలి :—(ఎ) అవునండి.

(బి) తొందరగా పంటకొచ్చే రకాల చెరకు పండించెందుకు ప్రోత్సాహకరమైన ధరలు చెల్లించడం ద్వారాను, బడ్జెట్ కేటాయింపులను పెంచడం ద్వారాను, కేంద్ర ప్రతిపాదిత పథకాల ద్వారాను చెరకు ఉత్పత్తిని పెంచడం, తద్వారా చెరకు ఉత్పత్తి పడిపోకుండా చేయడానికి ప్రభుత్వ సంకల్పం వుంది.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా! చక్కెర ఉత్పత్తి తగ్గిపోవచ్చునని ఒప్పుకున్నారు. తగ్గిపోవడానికి ఏ కారణాలు ఉన్నాయని వారు భావిస్తున్నారు? బి లో యిచ్చిన సమాధానంలో తీసుకునేటటువంటి చర్యల గురించి చెప్పారు. కాని ఈ చర్యల యొక్క పరిణామం ఎంత? మీరు ఏ రకమైన ధర నిర్ణయించబోతున్నారు? ఎన్ని ఎకరాలలో ఉత్పత్తిని పెంచబోతున్నారు? ఏ రకమైన ఇన్సెంటివ్స్ యివ్వబోతున్నారు? ఆ వివరాలు చెబుతారా?

శ్రీ నిజాంవలి :—చెరకు ధర పడిపోవడానికి కారణం చక్కెర ధర పడిపోవడమే. అగ్రో బేస్ ఇండస్ట్రీస్‌లో అది సహజంగా జరుగుతుంది. చక్కెర ధర ఎప్పుడైతే పడిపోయిందో చెరకు ఉత్పత్తి దారుడు చెరకును పండించడానికి ప్రయత్నం చేయడు. దాదాపు 30 లక్షల హెక్టార్లలో చెరకు ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక ధర పెరగలేదు. ధర పెరగాలనుకుంటె కేంద్ర ప్రభుత్వం లెవీ రేటు ఆంధ్ర దేశానికి ఒక రేటు. యు. పి. కి ఒక రేటు పెట్టింది. ఈ లెవీ ధర మొత్తం దేశ వ్యాప్తంగా ఒకటిగా తెచ్చేవరకూ ఇక్కడ చెరకు ఉత్పత్తి పెరగదని నా ఉద్దేశం

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—లెవీ కంట్రోలు రేట్ అనేది తీసివేసి యిప్పటికి 6 నెలలు అయింది. వారికి మొన్ననే ఈ పోర్టు ఫోలియో యిచ్చారు

వారు చెప్పే సమాధానం వింటుంటే నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు. సభను తప్పుదారి పట్టిస్తే ఎట్లా ?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— హెక్టారు అంటే ఎన్ని ఎకరాలు ?

శ్రీ నిజాంవలి :— ఇటీజ్ ఇర్రిలవెంట్. పరీక్ష చేయదలచుకున్నారా ? ఐయామ్ నాట్ గోయింగ్ టు ఆన్సర్.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : - సమాధానం చెప్పడంలో ఏముంది ?

శ్రీ కె. గోవిందరావు :— చక్కెర ఉత్పత్తి పడిపోవడానికి యిది ఒక్కటే కారణం కాదు. చెరకు కావలసిన రెమ్యునరేటివ్ ప్రైస్ రాకపోవడం, ఎర్ర తెగులు రావడం అనే సమస్యలు యిందులో కలిసి ఉన్నాయి. ఇకముందు అయినా దానిని స్టెప్ అప్ చేయడానికి కావలసిన యిన్‌సెన్‌టివ్స్ యిస్తారా ? దానికోసం జాగ్రత్త వహిస్తారా ? ఫాక్టరీస్ నడవడానికి అవకాశం కల్పిస్తారా?

9-00 a.m.

శ్రీ నిజాంవలి : - తప్పకుండా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— వారు సబ్జక్టును స్టడీచేయకుండా చెప్పారు అనుకోండి. చెరకు ఉత్పత్తిని పెంచాలంటే రెమ్యూనరేటివ్ ప్రైస్ యివ్వాల నేది బేసిక్ ఫాక్టు. పంజాబ్ హరియానా, యు.పి. బీహార్‌లలో టన్నుకు 150 రూపాయలు మద్దతు ధర యిస్తున్నాయి. ఆ విధంగా చేయమని లోగడ కె. బి. నరసప్పగారికి, ప్రభుత్వానికి మనవిచేశాము. దానిపైన కాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకున్నారా ? 150 రూపాయల మద్దతు ధర ఈ రాష్ట్రంలో చెరకు రైతాంగానికి ప్రభుత్వం యిస్తుందా ?

శ్రీ నిజాం వలి :— ఇంతవరకు ఏమి నిర్ణయం తీసుకోలేదు. దానిని తప్పనిసరిగా ఆలోచిస్తుంది

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— ఉత్తర భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వమే షుగర్ కేన్ ధర పెంచారు. కాని మన ఆంధ్ర రాష్ట్రానికి వచ్చేవరకు షుగర్ కేన్ కాంటిటిబట్టి తగ్గించారు దానివల్ల రైతులకు గిట్టుబాటు ధర రాక చాలమంది చెరకు ఉత్పత్తిదారులు చెరకు పంట వేయడం మానివేశారు మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చినా ప్రధానకారణం ఇది. దీనిని ఆలోచించ కుండా వేరేవిధంగా తగ్గిపోతున్నదని సమాధానం చెపుతున్నారు. అది సరైనది కాదు. చెరకు ఉత్పత్తిదారుకు ఉత్తర భారతదేశంలో ఏ విధంగా ధరలు యిస్తున్నారో మన రాష్ట్రంలో కూడ అ ధర యిచ్చేటందుకు రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో పరిష్కారం చేసుకొనేటందుకు పూనుకుంటారా?

శ్రీ నిజాంవలి :— దిగుబడిని బట్టి ధర నిర్ణయించబడుతుంది. యు. పి. బీహార్ ఈ రాష్ట్రాలలో దిగుబడి తక్కువ. ఇక్కడ మనకు ఎక్కువగానే వున్నది. మనది ధర్డు వస్తుంది రేట్స్ విషయంలో యూనిఫారమ్‌గా తీసుకురావడానికి సాధ్యం కాదు. దిగుబడి బట్టి రేట్స్ నిర్ణయిస్తారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—మినిస్టర్ గారికి ప్రొడక్షన్ ఎంత తగ్గిపోయిందో తెలియదు ఈ మంత్రిగారికి షుగర్ అంటే తెలియదు. పెర్కాన్ అంటే తెలియదు. 30 లక్షలు అంటే తెలియదు. 9.20. a.m.

Setting up of a Corporation for Sugar Industries

55—

*4404—Q.–Sarvasri D. Narsaih (Asifabad) A. Bal Reddy (Ditchpalli) G. Mallikarjuna Rao and B. Ramasubba Reddy (Kanigiri):—Will the Minister for Mines and Sugar Industries be pleased to state:

(a) whether there is any proposal with the Government for setting up a Corporation for Sugar Industries; and

(b) if so, the stage at which the matter stands now?

శ్రీ నిజాం వలి:—(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నము కాదు.

శ్రీ డి. నరసయ్య:—ఇప్పటికి చాల షుగర్ ఫ్యాక్టరీలు మూత పడి పోయినాయి. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ షుగర్ ఫ్యాక్టరీ నడవడానికి కొన్ని గైడ్ లైన్స్ దొరుకుతాయి. తొందరలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ నిజాం వలి:—కార్పొరేషన్ యొక్క అవసరం లేదని ప్రభుత్వం భావించింది. ఉత్తరాది రాష్ట్రాలలో సెపరేట్ లేదు. ఇక్కడ సెపరేట్ డైరక్టర్ ఉన్నారు. కాబట్టి అది అనవసరం.

Scheme proposed by R. T. C. for unemployed graduates and non-graduates

56—

*3946—(T) Q.—Sri P. Venkata Rao (Nuzvidu) :—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) whether the R.T.C. propose to take up any schemes for unemployed graduates and non-graduates;

(b) if so, the details of the scheme; and

(c) the number of persons to be taken in the said scheme and the areas where they will be taken?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:—ఈ కార్పొరేషన్‌లో రెండు రకాల స్కీమ్స్ ఉన్నాయి. 1. లైట్ వెహికల్స్ డ్రైవింగ్స్ లైసెన్స్ ఉన్నవారికి ట్రెయినింగ్ ఇచ్చి హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్సుకు అర్హత పొందేటట్లు. ఆ

విధంగా 300 మందికి ట్రెయినింగ్ యిస్తున్నాము. 300 మందికి ఆ ట్రెయినింగ్ పీరియడ్‌లో నెలకు 100రూపాయల చొప్పున స్టయిఫండ్ ఇస్తున్నాము. ఇంకా స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద 2400 మంది ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్ పీపుల్‌ను రిక్రూట్ చేసి వారికి ట్రెయినింగ్ యిచ్చి డ్రైవర్‌గా కండక్టర్‌గా, క్లీనర్స్‌గా, స్మాల్ ఆర్టిజాన్స్‌గా రిక్రూట్ చేస్తున్నాము, వారికి కూడ ట్రెయినింగ్ పీరియడ్‌లో 100 రూపాయలు స్టయిఫండ్ యివ్వడం జరుగుతున్నది. ఇంకో రకం స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కాదు గాని డైరెక్టర్ ఆఫ్ ట్రెయినింగ్ అండ్ స్పెషల్ ఎంప్లాయిమెంటు వారు స్టేట్ మొత్తం మీద దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ వారికి కోటా ఫిక్స్ చేశారు. దానిలో గ్రాడ్యుయేట్స్‌కు ట్రేడ్ అప్రెంటిస్‌గా ట్రెయినింగ్ యిచ్చి, ట్రెయినింగ్ పీరియడ్‌లో వారికి 130 రూపాయలు స్టయిఫండ్ యిస్తున్నాము. ఆ విధంగా 178 మందికి ట్రెయినింగ్ యిచ్చాము. వారికి ఈ ట్రెయినింగ్ పీరియడ్ పూర్తి అయిన తరువాత క్వాలిఫయింగ్ టెస్టు పెడతాము. ఆ టెస్టులో పాస్ అయితే కార్పొరేషన్‌లో ఎన్ని వేకెన్సీస్ ఉంటే అంతమందిని రిక్రూట్ చేసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి వెంకటరావు: - యిర్రెస్పెక్టివ్ ఆఫ్ ది కాస్టు. బాక్‌వర్డునెస్ యిన్ ది మైనారిటీ వారికి స్పెషల్ ఎంప్లాయిమెంటు స్కీమ్స్ టేకప్ చేయడానికి అవకాశం వున్నదా?

(L.A.Q. No. 57 *4612 was not put)

re: L.A.Q. No. 58 *4666

శ్రీ జి. లచ్చన్న:—ప్రశ్న వేసే ముందు ఒక మనవి. ఈ సందర్భంగా మన బిజినెస్ అడ్వయిజరి కమిటీలో దీనికి చర్చకు టైమ్ కేటాయించు కుందాము అన్నాము. ఆ ఆలోచన ఉన్నప్పుడు యిప్పుడు ఏదో ముక్తసరిగా సమాధానం ఈ సమస్యకు న్యాయం జరగదేమో నని నా మనవి.

డా. ఎమ్. చెన్నారెడ్డి:—క్వశ్చన్ పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker.—Question No. 58 is postponed.

Complaints against the persons to whom stainless steel and Iron quotas were issued during 1977—78 and 1978—79

60—

*4000-Q.-Sri M. Yarraiah Reddy (Bhadrachalam) :—Will the Chief Minister be pleased to state :

(a) the number of persons to whom stainless steel and iron quotas have been issued during the last two years i.e., 1977—78 and so far in 1978—79;

(b) out of them the number of persons against whom complaints have been received about misuse;

(c) the action taken thereon;

(d) the steps being taken to prevent such misuse hereafter; and

(e) the value of the permits so misused?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—

(ఎ) స్టెయిన్‌లెస్ స్టీలుకొరకు :—1977—78 సంవత్సరములో 185 యూనిట్లు. 1978—79లో 39 యూనిట్లు.

ఇనుము, ఉక్కు కొరకు :—1977—78 సంవత్సరములో 765 యూనిట్లు. 1978—79 సంవత్సరములో 1446 యూనిట్లు.

(బి) 1978—79 సంవత్సరములో 91 ఇనుము, ఉక్కు యూనిట్లు.

(సి) ఒక నెల నుండి 5 సంవత్సరముల వరకు ఇనుము, ఉక్కు సామగ్రి పొందకుండా 67 యూనిట్లను రిజిస్ట్రేషను నుండి తొలగించడం జరిగింది.

(డి) శాఖకు సంబంధించిన క్షేత్ర అధికారులు యూనిట్లకు వెళ్ళి సక్రమంగా వినియోగమయ్యేటట్లు చూసే నిమిత్తం, సామగ్రిని, రికార్డులను తనిఖీ చేసారు.

(ఇ) రూ. 12.31 లక్షలు.

## Issue of barytes Mining Licences to Educated Unemployed Persons

352—

*3931-E. Sri Nallapareddy Sreenivasul Reddi :—Will the Minister for Mines and Sugar Industries be pleased to state :

(a) whether the Andhra Pradesh Mining Corporation has requested the State Government not to issue licences to private individuals for Barytes mines ; and

(b) whether the State Government have decided to issue Barytes mining licences to the educated unemployed persons in private patta lands ?

శ్రీ నిజాంవలీ :—(ఎ) అవునండీ.

(బి) లేదండీ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (వెంకటగిరి) :—నిరుద్యోగులైన విద్యా 9-30 a.m.
వంతులు బారైట్స్ మైన్స్ సంబంధించి లైసెన్సుల నివ్వవలసిందిగా కోరుతున్నారు. మైనింగ్ కార్పొరేషన్ వారు కేవలం దురాశతో మాకే అన్నీ కావాలి అంటూ వీరికి ఇవ్వడం లేదు. వారు చేసింది లేదు, వీరికి యివ్వడం లేదు. కనీసం పట్టా లాండ్సుకి సంబంధించి కూడా యివ్వడానికి వీలులేదు అంటున్నారు. కొన్ని నెలలుగా యీ ఫైలు పెండింగుగా వుంది, పట్టా భూములలో వున్న బారైట్స్ మైన్స్‌ను నిరుద్యోగులైన విద్యావంతులకు యివ్వడానికి నిర్ణయం తీసుకుంటారా?

ప్రభుత్వం వద్ద ఆరు నెలలుగా యీ ఫైలు పెండింగుగా వుంది. ఎప్పట్లోగా డిస్పోజల్ యిస్తారు?

శ్రీ నిజాం వలి:—స్పెసిఫిక్‌గా నేను పట్టుభద్రుడయిన నిరుద్యోగిని, యీ మైన్స్ నాకు యివ్వండి అని ఎవరూ రాలేదు. అందువలన అది పరిశీలన చెయ్యలేదు. కాని. మైన్స్ ప్రైవేట్ పార్టీస్‌కు కాదు, కార్పొరేషన్‌కి మాత్రమే మొత్తం రిజర్వ్ చేయవలసిందిగా కార్పొరేషన్ వారు కోరారు. ఈ విషయమై ప్రభుత్వం మొత్తంగా రిజర్వ్ చెయ్యాలా, లేక కొంత భాగం చెయ్యాలా అనేది ఆలోచిస్తున్నది, త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —దీనికి ఆరునెలలుగా ఆలోచన ఎందుకు?

(నో ఆన్సర్)

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### SELLING OF SIVAKAMI SUGARS, TANUKU

300-A —

*3937 G. — Sarvasri S. Jaipal Reddy and K.B. Siddaiah :— Will the Chief Minister be pleased to state ;

(a) whether it is a fact that the A.P. State Financial Corporation offered to sell the Sivakami Sugar Ltd , Tanuku and invited tenders for the same ;

(b) if so, the number of tenders received and the amount quoted in these tenders ;

(c) whether M/s. Mohan Reddy & Co. submitted its tender and if so, the amouut quoted by this firm ;

(d) whether the Managing Director even after obtaining the tenders entered into individual negotiations with the tenderers ; and

(e) if so, the circumstances that lead to this practice ?

డా. ఎం. చెన్నారెడ్డి :—(ఎ) అవునండీ.

(బి) మరియు (సి) :—4 టెండర్లు అందినాయి. వాటి వివరాలు, అందులో పేర్కొన్న మొత్తాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

| | | |
|---|---|---|
| 1. | శ్రీ పి. సుబ్బరాజు | రూ. 8,85,000.00 |
| 2. | మెసర్సు సి పటేల్ అండ్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్ | రూ. 9,51,001.00 |
| 3. | శ్రీ సిహెచ్. బాపినీడు | రూ. 11,00,007,00 |
| 4. | మెసర్సు మోహన్ రెడ్డి అండ్ కంపెనీ | రూ. 12,22,221.00 |

(డి) మరియు (ఇ) : ఆ టెండరుదార్ల ఆర్థిక స్థోమత తెలుసుకొని, ఎక్కువ మొత్తం రాబట్టడానికి గల అవకాశాలను పరిశీలించటానికై మేనేజింగు డైరెక్టరు వారితో వేరు వేరుగా సంభాషణలు జరిపారు.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఈ విషయమై నేను ముఖ్యమంత్రిగారికి ఒక ఉత్తరం కూడా వ్రాశాను. కాంగ్రెసు-ఐ ఎం.ఎల్.ఎ. గారు కూడా స్వయంగా ఉత్తరం వ్రాశారు. ఈ టెండర్ పిలిచేముందు శివకామి షుగర్స్ లిమిటెడ్‌లో ఏవే ఆర్టికల్స్ వున్నవో ఆ ఇన్‌వెంటరీ ఏమీ తెలియజేయలేదు. మోహన్ రెడ్డి హయ్యెస్టు బిడ్డర్. అతనికి ఆర్థిక స్థోమతులేదని టెండర్సు వచ్చిన తరువాత, టర్మ్సు మాట్లాడి, ఆర్థికస్థోమతు లేదని క్రింద వున్నవారికి అదే డబ్బుకు ఇవ్వడం చాలా అన్యాయము. ఇది 12 లక్షలకు యివ్వబడింది, దీని వర్త్ దాదాపు కోటి రూపాయలు. అక్కడి వుండే స్థలం వర్తు 12 లక్షలు వున్నది. కాబట్టి ప్రభుత్వము కార్పొరేషనులో వుండే ప్రాపర్టీస్ యీ విధంగా టెండర్సు ద్వారా అమ్మేస్తే చాలా నష్టము వస్తుంది. తిరిగి దీనిని రెవ్యూ చేస్తారా? దీనిపై ఎంక్వయిరీ చేస్తారా? మేము వ్రాసిన ఉత్తరాలు ఏమైనని?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— గౌ. సభ్యులు ఉత్తరం వ్రాసినమాట నిజమే. కాని యీ ప్రశ్న అసెంబ్లీలో రెండుసార్లు గౌ.సభ్యులకోరికపైనే వాయిదా వేయబడింది. గత సెషనులో అయితే సెక్షన్ 29 ఆఫ్ ది స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా, సంస్థ ఏ ట్రాన్సాక్షన్ అయినాసరే నెగోసియేషన్సు ద్వారా ఫైనలైజు చేసే అధికారము వున్నది, అంతేగాక దీనికి సంబంధించి ఇచ్చిన ఎడ్వర్‌టైజుమెంటులోనే- సర్టెన్ రైట్స్ ఆర్ రిజర్వుడు బైది కార్పొరేషను—అదికూడా ఎడ్వర్‌టైజుమెంటులో చెప్పడం జరిగింది. ఇటువంటి సందర్భంలో మోహన్ రెడ్డి అండ్ కంపెనీవారు వ్రాసిన ఉత్తరంలో— They are young, educated, enthusiastic people with limited financial resources అనేమాట కూడా అన్నారు. ఈ పరిస్థితులలో ఫైనాన్షియల్ కార్పొరేషను వారు సహజంగా తమను శాటిస్‌ఫై చేసుకొనడానికి వారిని పిలిపించిమాట్లాడారు. మాట్లాడిన పర్యవసానంగా ఇప్పుడు గౌ. సభ్యులు చెప్పిన మాట యదార్థంకాదు. దానిని తక్కువ ధరకు యిచ్చారనేది సరికాదు. మోహన్ రెడ్డి అండ్ కంపెనీ వారిది రూ. 12,22,22 .00 లు అయితే ఇప్పుడు సుబ్బరాజుగారికి యిచ్చింది రూ. 2 28,300 లకు ఇచ్చారు. హయ్యెస్టు టెండర్‌కంటే ఎక్కువకే ఇచ్చారు. నెగోషియేషన్ ద్వారా మోహన్ రెడ్డి అండ్ కంపెనీవారు 28-1-78 వరకు పొడిగించమని కోరితే అదికూడ ఇవ్వడము జరిగింది ఆ తరువాత సుబ్బరాజు టెండరు దీనికంటె ఎక్కువ వున్నది కాబట్టి వారికి ఇచ్చారు. మోహన్ రెడ్డి అండ్ కంపెనీవారు హైకోర్టుకు కూడా పోయారు. When the Writ Petition came up before the Bench, the Judge expressed his doubts as to the maintainability of the write petition Obviously, M/s Mohan Reddy & Company got the writ petition dismissed as withdrawn with a representation that the matter was taken up with the Board of Directors of the Corporation. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం వేరుగా ఎంక్వైరి పెట్టె సమస్య లేదు

శ్రీ యస్. జైపాల్ రడ్డి :— రెండుసార్లు విత్‌డ్రా చేయడానికి కారణం, పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ ఎగ్జామిన్ చేస్తే బాగుంటుందనే వుద్దేశంతో అప్పుడు ఆ

విధంగా జరిగింది. 'He is getting adverse answer.' టెండరు ఇష్యూ చేయడంలోనే పొరపాటు జరిగింది. టెండరు పిలిచేటప్పుడు లిస్ట్ ఆఫ్ ఇన్వెంటరీ ఇవ్వాలి. అది ఇవ్వలేదు. రెండవది, మోహన్ రెడ్డి హయెస్ట్ బిడ్డర్. దానిపై 200 రు.లు ఎక్కువ చేయించి ఇంకొకరికి ఇవ్వడం న్యాయంకాదు. మేము మా లెటర్‌లో అడిగింది —"You call for tenders again. That is our demand Original tenders were mis-conceived. They did not contain inventory. Worth of this Factory is Rs. 1 crore. Therefore, the S F C. would incur a huge loss. So, will the Government see that the tenders are called for afresh ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—టెండరు పిలవడంలో లోపాలు వుంటే, వివరాలు సరిగా యివ్వకపోతే, టెండరు యిచ్చేటప్పుడే ఆక్షేపణ తెలిపే ఆస్కారం వుంటుంది. ఇవన్నీ జరిగిన తరువాత, హైకోర్టుకు పోయిన తరువాత ప్రభుత్వం కలుగజేసుకోవడం సాధ్యం కాదు. డైరెక్షన్ యిచ్చి తిరిగి టెండర్సు పిలవమనడం సాధ్యంకాదు. వారు చెప్పిన ఇతర విషయాలు మాకు తెలియావు

శ్రీ ఎం. ఓంకార్ —కోటి రూపాయలకుపైగా మిస్‌ప్రాప్రియేట్ అయినట్లు కనబడుతున్నది కాబట్టి దీనిపై హౌస్ కమిటీ వేస్తారా ?

Sri S. Jaipal Reddy : —I am not pleading for Mohan Reddy. It it is for giving a tender to M r. Mohan Reddy also, I would have opposed. The basic thing is when the corpora ion called for tenders, those tenders were mis coneeived and they did not contain the Inventory. Therefore, this issue may be looked at the proper perspective. The profitability of the Corporation should be looked into.

డా. ఎం. చెన్నారెడ్డి :—ఒక కోటి రూపాయల ఆస్థి అనేది గౌరవ సభ్యులకు తెలుసునేమో, నా వద్ద సమాచారం లేదు. అదే నిజమయితే కోటి రూపాయల ఆస్థిని 12 లక్షలకు కొట్టుకుపోవడంకంటె మిస్ ఎప్రాప్రియేషన్ ఏమిటి? ఇన్వెంటరీ సరిగా లేదో, మరొకటో, అప్పీలుకు కోర్టుకు పోయారు అక్కడ తేలిస్తే బాగుండేది ఇప్పటికయినా మాకేమైనా చేస్తే ఏమి సాధ్యమవుతుందనేది లీగల్‌గా ఎగ్జామిన్ చేయిస్తాను

Sri S. Jaipal Reddy:—Loss is being incurred by the Corporation not by the individuals.

శ్రీ పి సుబ్బయ్య — ఎల్లయ్యకో పుల్లయ్యకో టెండరు అనే ప్రశ్నకాదు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషను నడపవలసినదానిని ఏ కారణంవల్ల టెండరు పెడుతున్నారు? ఇందులో ఏమైనా లోపాలుంటే వాటిని సవరించి నడపటానికి ప్రభుత్వం ఎందుకు విఫలమైంది ?

డా. ఎం. చెన్నారెడ్డి :—ఆయన అసలు కథ తెలుసుకోలేదు. ఒక బాకీదారు అప్పు తీసుకున్నందుకు అప్పు రికవర్ చేసే పనే కాని ఇదేమీ షుగర్ కార్పొరేషను కాదు. అందుకున్న చట్టాలు నియమాలు ప్రకారం ఎడ్వర్టయిజ్ చేసి డబ్బు రికవర్ చేసుకోడం వారి పని. ఫ్యాక్టరీ నడిపించడంతో వారికి సంబంధం లేదు.

Attack on villagers of Chikatimamidi, Nalgonda District

60-A.—

S.N.Q. No. 4872-D. Sri P. Govardhan Reddy ;—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that some un-social elements under the Leadership of Sri K. Ramulu suspended Hindi Pandit and his nephews Sri M.V. Manohar and Sri M.V Pullaiah, Z P. Teachers along with thirty others attacked the villagers at Chikatimamdi of Nalgonda Taluk on 25-5-1979 injuring two persons with multiple fractures ;

(b) whether it is a fact that Mr. P. Govardhan Reddy, M.L.A. has written a letter to the S.P. Nalgonda and D.I.G. Hyderabad and Crimes that proper investigation is not going on and proper evidence is not recorded in this case and also requested to hand over the case to the Crime Branch and

(c) the action taken on this representation ;

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—(ఎ) అవును.

(బి) అవునండి.

(సి) ఆ అర్జీలోని విషయాలను నల్గొండ జిల్లా డి. ఎస్. పి, తనిఖీ చేస్తున్నారు.

Sri P. Govardhana Reddy:— I have pesonally met the D. S. P., I have seen the D. S. P. signing for other parties. ఆరమ్స్ రికవర్ చేయడంలో బెత్తాలు రికవర్ చేశారు. వారిపై నాకు నమ్మకం లేదు. డి.ఎస్.పి. పై కూడా నమ్మకం లేదు ఇంతవరకు ఏమి గర్యశీసుర్ లేదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— డి.ఎస్ పి. గురించి గౌరవ సభ్యులకు ఉన్న అభిప్రాయం నాకు యిప్పుడే తెలిసి ది. ఎస్.పి. నుంచి రిపోర్టు తెప్పించుకుంటాము. వారు ఇచ్చిన అప్లికేషనుపై విచారణ చేస్తున్నారు రెండు గ్రూపులు తగాదాపడ్డాయి. అందులో ఒకటి వారి గ్రూపు. అది నిజం.

TRAFFIC JAM AT NAYAPOOL

60-B —

S.N.Q No. 4873-H.—Sarvasri M. Omkar and P. Janardhana Reddy :—Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that an enquiry was conducted in the matter of Traffic Jam at Nayapool (Hyderabad) when the President of India came and his car was involved in it ; and

(b) if so, the findings and the action taken thereon ?

The Minister for Home (Sri M. M. Hashim) :—(a) & (b) Sir, the enquiry is under progress.

Sri M. Omkar :—It was reported in the Press that due to traffic jam, the President had to get down from the car and go by walk. One responsible Police Officer has stated that the President has got down

from the car not due to traffic jam but in order to enquire the welfare of the public. Thereafter, the President stated that for the silly matters we should not institute Enquiries. I thing because we cu the big people who hold the sticks would not be booked, why should unnecessarily the small people be arrested. In view of all these things, what action is going to be taken What is the basic reason for the traffic jam? Previously also some allegations have been levelled with regard to contract pertaining to widening of the bridge. The extension was caneelled and that matter is still pending

మిస్టర్ స్పీకర్ :— మీరు చెప్పిన విషయాలన్నీ సమగ్ర విచారణ జరగుతున్నాయి.

Sri M. Omkar :— Let the Minister say,

Sri G. Latchanna :—Members are anxious to kuow the atage of the progress.

Mr. Speaker.—Progress is on its way.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ప్రశ్నలో వైడెనింగ్ ఆఫ్ ది బ్రిడ్జు అనేది లేదు.
9-40 a. m. There is nothing about the widening of the Bridge. The question was–"Whether it is a fact that an enquiry was conducted in the matter of traffic jam at Nayapool when the President of india came and his Carwas involved in it ." అని అడిగారు. ట్రాఫిక్ జామ్ మామూలుగాకూడా రావచ్చును. వారు చెప్పినట్లుగా గౌరవనీయులైన రాష్ట్రపతిగారు చెప్పిన తరువాత ఈ ప్రశ్న ఇక్కడ రాకుండా వుంటే బాగుండేది . రు లేవదీశారు కనుక చిన్నవారిపై చర్య తీసుకుంటారని వారు చెప్పిన మీదట ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఎక్వయిరీ అయిన తరువాత చిన్నవారెవరయినా ఉంటే వారి ఆదేశాలు దృష్టిలో పెట్టుకుని ఎవరయినా పెద్దవారు.లే చర్య తీసుకునే పద్ధతిలో ఎక్వయిరీ జరుగుతుంది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్— మొదటి రోజున రాష్ట్రపతి ఏమన్నారంటే దేర్ ఈజ్ నో గవర్నమెంటు హియర్ అన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం గురించి రాష్ట్రపతి అట్లా అనవచ్చునా? అన్న తరువాత అట్టి స్కాండింగ్ రిమార్కు చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఉండడానికి అవకాశం ఉందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అటువంటి రిమార్కు చేసినటు నేను వినలేదు.

## WRITTEN ANSWER TO QUESTION (Starred)

### Prohibition of Transportation of Vegetables and Milk products on Scooters and Motor cycles

57 –

*462 Q.—Sri K. Narsimha Reddy (Bhuvanagiri) —Will the Minister for Transport and Minor Irrigation be pleased to state.

(a) whether the transportation of the vegetables and milk products on scooters and motor cycles is prohibited;

(b) whether the Vehicles Inspectors and Police Authorities are authorised to impose prohibition on such sort of transportation;

(c) whether any representation has been received by the Government from the public; if so, the action taken thereon; and

(d) whether there is any proposal for lifting such prohibition for the convenience of the small producers?

A.—

(a) Motor Cycles and Scooters are non adapted to carry heavy items of goods and other articles under the Motor Vehicles Act. However, there is no objection for persons carrying small items of articles like vegetables and other goods on scooters and motor cycles.

(b) Yes, Sir.

(c) No, Sir.

(d) Does not arise in view of Answer in clause (a) above.

## MATTER UNDER RULE 329:

re : Relay Hunger strike by the public at Palasa for Bus Stand at Palasa, Srikakulam District.

శ్రీ గౌతు లచ్చన్న — అధ్యక్షా, ఈ సమస్య నాలుగు సంవత్సరాలుగా ఉంటున్నది. రెగ్యులర్ రోడ్డు పర్మిట్, లైసెన్సు పొందిన ప్రయివేటు బస్సులు ఆర్ టిసి బస్సులు పలాసాలో ఆగకుండా అక్కడకు మైలుదూరంలో ఉన్న కాశీబుగ్గలో ఆగి వెళ్ళిపోతున్నాయి. పలాసా తాలూకా హెడ్ క్వార్టర్సు. డిఎస్‌పి ఆఫీసు ఉంది. మేజిస్ట్రేటు కోర్టు ఉంది. అక్కడ బస్సు స్టాండుకు మైలు దూరములో కాశీబుగ్గలో మెయిన్ రోడ్డు మీద బస్సుస్టాండు ఉంది అక్కడనే బస్సుకు కావలసిన పాసింజెర్లు దొరుకుతున్నందున మైలులోపలకు పలాసా బస్సు స్టాండుకు రాకుండా, అక్కడకు రావలసిన డ్యూటీ ఉన్నప్పటికి, పలాసాకు వచ్చే పాసింజెర్లను కూడా కాశీబుగ్గలోనే దింపివేస్తున్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు పోలీసు స్టేషనులోను తాలూకా ఆఫీసులోను దరఖాస్తులు పెట్టుకున్నప్పటికి విచారణ జరుగలేదు. చర్య తీసుకోవలసిన వారు ఎందుకు చర్య తీసుకోవడము లేదో వారి అంతరాత్మలకు దేవుళ్ళకు తెలియాలి. మామూళ్ళు ఉన్నాయో. ఇచ్చుకాలున్నాయో తెలియదు. ఎందుకు చర్య తీసుకోలేదో రుజువు కాలేదు ఆత్మ పరమాత్మల మధ్య ప్రజల ఆత్మ మంట కలిసిపోతోంది, నాలుగు సంవత్సరాలు ఈ విధంగా బాధపడి మొన్న 9 వ తేదీనుంచి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు, టెలిగ్రాములు ఇస్తున్నారు అక్కడ కలెక్టరు కదలకము లేదు, ప్రభుత్వం నుంచి సమాధానము లేదు దీనిని గురించి నాకు మంత్రిగారికి నిన్న సంభాషణ జరిగింది ఆ ప్రవేయిటు సంభాషణ విషయం ఎందుకు కాని ఇక్కడ మంత్రిగారు చెప్పే సమాధానము బట్టి మా చర్య కూడా ఆధారపడిఉంటుంది. ఇది లాప్స్ ఆన్ ది పార్టు ఆఫ్ ది కన్‌సరన్డు అథార్టీ, క్రిమినల్ చర్యగా భావించవలసిఉంది. తాలూకా హెడ్ క్వార్టర్సు బస్ స్టాండుకు రెగ్యులర్ గా రావలసిన బస్సులు టచ్ చేయకుండా ఉండడంవల్ల ప్రజలు నాలుగు సంవత్సరాలు బాధపడ్డారు.

ఇప్పుడు రితే నిరాహార దీక్ష ప్రారంభించారు. టెలిగ్రాములు ఇచ్చారు. ఇప్పటికీ అతీ గతీ లేదు. రోజూ రాత్రి ఫోన్ చేసి ఏమి చేయమంటారు అని అడుగుతున్నారు. ఏమైనా యింకా జోరు చేస్తే దౌర్జన్యము అంటారు. అందువల్ల 329 క్రింద నోటీసు యివ్వడం జరిగింది. ఏమి చర్య తీసుకొంటున్నదీ చెప్పాలి అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అక్కడ ప్రైవేటుబస్సులు, ఆర్. టి. సి. బస్సులు ప్లయ్ అవుతున్నాయి. ఆర్.టి.సి బస్సులు లాంగ్ డిస్టెన్స్ పోతున్నాయి. నిన్న గలాటా జరిగిన తరువాత, రితే హంగర్ స్ట్రయిక్ జరిగిన తరువాత డి.యస్.పి., సబ్ కలెక్టర్ కలుగచేసుకుని చేయడంవల్ల అక్కడకు ప్రైవేటు బస్‌లు ఇపుడు పోతున్నాయి ఆర్.టి.సి. ని అడిగితే రూట్స్ నోటిఫై చేసినది. To-day I am going to discuss and I will see that they touch Palasa Bus Station.

శ్రీ గౌతు లచ్చన్న :—సబ్ కలెక్టర్ ప్రైవేటు బస్‌లు వెడుతున్నట్లు చెప్పారు అన్నారు. కానీ మొన్న........

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—ప్రైవేటు బస్సులు అన్నీ పలాసా బస్ స్టాండ్‌కి వెడుతున్నాయి. They are touching Palasa bus station now.

శ్రీ గౌతు లచ్చన్న :—లాంగ్ డిస్టెన్స్ పోయే ఆర్ టి. సి. బస్‌లు వైజాగ్-బరంపురం బస్‌లు పలాసాను టచ్ చేసి వెళ్ళాలి అది తాలూకా కేంద్రం ఎందుకు టచ్ చేసి వెళ్ళరు అని అడుగుతున్నాను

Sri A. Vengala Reddy :—Last night (at 2 a. m.) I got this report. వారు స్కీములకు పబ్లిష్ చేసేటప్పుడు అది అప్రూవ్డ్ స్టాప్ క్రింద చేసుకొన్నారేమో I will enquire. I will see that these buses also touch Palasa station.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: (1) Serious situation arising due to the Fire Accident at Kankanalapally Village, Yerragondapalem Taluk, Prakasam District.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ యన్. జనార్ధనరెడ్డి) :—ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం తాలూకా కంకనాలపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం ఒకటి సంభవించింది. అందులో 105 కుటుంబాలున్నవి. 95 ఇళ్లు, 12 పశువుల కొట్టాలు, ఒక చర్చి కాలిపోయాయి. జన నష్టం కలగలేదు. 4 బర్రె దూడలు, పెక్కు కోళ్లు అగ్నికి ఆహుతి అయిపోయాయి. మొత్తం ఏడు లక్షల రూపాయల దాకా నష్టం అయి వుంటుందని అంచనా.

ప్రమాదం జరిగిన తావును ఎర్రగొండపాలెం తాసిల్దారు 5-6-79 తేదీన సందర్శించారు. అగ్ని బాధితులలో ఒక్కొక్కరికి రూ. 150లు వంతున 92 మంది ఇళ్ళ యజమానులకు, రూ. 75లు వంతున ముగ్గురు అద్దెదార్లకు ఆర్థిక సహాయంగా రూ. 14,100లను పంచిపెట్టారు. అంతే కాకుండా దుస్తులు సరఫరా చేసే నిమిత్తం వెయ్యి రూపాయల మొత్తం కూడా మంజూరు చేశారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన వారికి, ఇరుగు పొరుగు గ్రామాల వారు త్రిపురాంతకం ఎన్.జి.ఓ. అసోసియేషన్ వారు భోజనం పెట్టారు. ఎర్రగొండపాలెం తాసిల్దారు వారికి టార్పాలినులు, వెదురు కొయ్యలతో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదానికి గురి అయిన వారంతా షెడ్యూలు కులాలకు, వెనుకబడిన తరగతులకు చెందిన వారేనని తెలియచేయబడింది. పనికి ఆహారం పథకం క్రింద సహాయం అందించవలసిందిగా ఎర్రగొండపాలెం బి.డి.ఓ.కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనికి ఆహారం పథకం క్రింద ఇళ్లు కట్టించవలెనదని ప్రభుత్వానికి సిఫార్సు అందినది. దానిని ఆమోదిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :— 4వ తేదీన ఇళ్లు కాలిపోతే వారికి తహశీల్దారు ఎప్పుడు వచ్చి సహాయం యిచ్చారు? మేము పోయిన తరువాత తహశీల్దారు వచ్చారు. 8 కొట్టాలు గ్రామమంతా కాలిపోయాయి. వర్షాలు పడే సూచనలు వున్నాయి. ఇంకొక ప్రక్క ఎండ 3, 4 మైళ్ళ వరకు ఊరు లేదు. వెంటనే షెల్టరు పెడ్స్ వేయాలి. తహశీల్దారు నిర్లక్ష్యము చేసి వారిని కష్టపెట్టారు. వారిపైన చర్య తీసుకోవాలి. వెంటనే ఇళ్ళు వేసుకొనే దానికి ఏమి సదుపాయాలు చేస్తున్నారు? టింబర్ పెర్మిట్స్ యివ్వడానికి సాధ్యము కాకపోతే తాత్కాలికంగా పెర్మిట్ యిచ్చి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము క్రింద కనీసము రూ. 500లు అయినా రిలీఫ్ వచ్చే విధంగా చేస్తే తప్ప లేకపోతే సాధ్యం కాదు. తుఫానువల్ల దెబ్బ తిని బాధ పడుతున్నారు. దానికి తోడు అగ్ని ప్రమాదము. ఈ రెంటిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృష్టితో పరిశీలన చేసి తక్షణమే సహాయాన్ని అందచేస్తారా? 9-50 a. m

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—4వ తేదీన అగ్ని ప్రమాదం జరిగింది. 5వ తేదీన తహశీల్దారు సహాయం యిచ్చారని నాకు అందిన రిపోర్టు. దీనిలో ఆలశ్యం వుందనుకొనడానికి అవకాశం లేదు. ఎక్స్‌గ్రేషియా పేమెంటు 5-6-79న యిచ్చారు.

శ్రీ పి. సుబ్బయ్య :—5న మేము పోయాం. కలెక్టరు నుంచి శాంక్షన్ అయి రావాలి. 10 రోజులు వరకు కూడ ఇవ్వలేదు.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—మాకు అందినది అది. నేను విచారిస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అసలే తుఫానువల్ల బాధ పడినారు. 10 రోజుల వరకు సహాయం అందించకుండా వుంటే వారు ఏమి చేయాలి. అందువల్ల తహశీ

ల్దారుపైన చర్య తీసుకోవాలి. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము క్రింద టెంపరరీగా టింబర్ పెర్మిట్స్ యిచ్చి సహాయం చేస్తారా?

శ్రీ యస్. జనార్ధనరెడ్డి:—ఫుడ్ ఫర్ వర్క్ క్రింద సహాయం అందించడానికి బి.డి.ఓ.కు ఆర్డర్సు ఇవ్వడం జరిగింది టింబర్ పెర్మిట్స్ అన్నారు. వెంటనే ఆర్డర్సు యిచ్చి ప్రక్కన వున్న టింబర్ కట్ చేసుకొనడానికి కొంత అవకాశం కల్పిస్తామని మనవి చేస్తున్నాను.

(2) re: Situation arising due to the fire accident in the three fishermen villages of Ekkavuru, Nandamuru, Battigaliuru, Sompeta taluk.

శ్రీ యస్, జనార్ధనరెడ్డి:—శ్రీకాకుళం జిల్లాలో సోంపేట తాలూకాలోని ఉప్పలం గ్రామ శివారు నందమూరు, బట్టిగల్లూరు, ఎగువూరులలో 6-6-79 తేదీన ఉదయం 9-45 గంటలకు ఒక అగ్నిప్రమాదం జరిగింది. సదరు అగ్ని ప్రమాదంలో 294 బెస్తల ఇండ్లు, ఒక ఎలమెంటరీ పాఠశాల భవనం అగ్నికి ఆహుతైనాయి. నాలుగు ఇండ్లు పీకివేయబడ్డాయి. జననష్టం గాని జంతు నష్టం గాని ఏమీ వాటిల్లలేదు. మొత్తం నష్టం రూ. 1.63 లక్షలు వుంటుందని అంచనా. అగ్ని ప్రమాదానికి గురైనవారందరికి నియమావళి ప్రకారంగా రూ. 44,220/- మొత్తం పంపిణీ చేయబడింది. పూర్తిగా కాలిపోయిన 294 ఇండ్లవారికి ఒక్కొక్కరికి రూ 15/ చొప్పున మరియు పీకి వేయబడిన ఇండ్లకుగాను ఒక్కొక్కరికి రూ. 30 చొప్పున పంపిణీ చేయబడ్డాయి ఈ ప్రమాదానికి గురైన వారికి ఆహార పదార్థాల కొనుగోలు కోసం రూ. 1000 ప్రత్యేక సహాయం కూడ మంజూరు చేయబడింది. సదరు ప్రమాదంలో వలలు కోల్పోయిన బెస్తలకు వలలు సరఫరా చేయవలసిందిగా మత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కోరారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 44.220 అదనపు సహాయం మంజూరు చేయవలసిందిగా శ్రీకాకుళం జిల్లా కలెక్టరు నుండి 19-6-79 తేదీన ప్రతిపాదనలు అందాయి. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

అచ్చన్నగారు చెప్పిన టెలిగ్రామ్స్ విషయం తెల్పుతూ కలెక్టరుతో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకొనడం జరిగింది. పనికి ఆహారం పథకం క్రింద 2000 లోను, 2000 సబ్సిడీ పథకం క్రింద మంచి ఇళ్ళు కట్టించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పడం, వారు అంగీకరించడం జరిగింది.

శ్రీ గౌతులచ్చన్న:—అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు 6వ తేదీన 300 ఇండ్లు అగ్నిప్రమాదానికి గురిఅయ్యాయి, అవి మత్స్య పారిశ్రామికులగ్రామాలు. సముద్రపు వడ్డునవున్నగ్రామాలు అవిప్రతిసంవత్సరం ఈప్రమాదానికిగురిఅవుతూనే

వున్నాయి. ప్రతి సంవత్సరం 150 రూపాయలు ఇస్తూనే వున్నారు. నేను కాకతాళీయంగా 7వ తేదీ రాత్రికి అక్కడకు వెళ్ళాను. నాకు తెలిసిన వెంటనే 8వ తేది ఉదయం వెళ్ళి చూశాను. జాయింట్ కలెక్టరు క్యాంపులో వున్నారు, సబ్ కలెక్టరు వచ్చారు. నేనిచ్చిన టెలిగ్రాములో ఒక పాయింటుకు సమాధానం చెప్పలేదు. తుఫానులో దెబ్బతిన్న వారికి 20 కేజీల బియ్యం ఇవ్వాలని జీ.ఓ. పాస్ చేశారు. బట్టలు ఇవ్వాలని జీఓ ఇచ్చారు. నేను టెలిగ్రాము యిచ్చినా అటువంటి సహాయం ఇక్కడ ఇవ్వలేదు. 11వ తేది నేను మళ్ళా వెళ్ళినప్పుడు అడిగితే అక్కడ తాసిల్దారు యింకా శాంక్షన్ రాలేదు. రేపో ఎల్లుండో ఇస్తామని చెప్పారు, 150 రూపాయల సమస్య కాదు, ఇలాంటి ప్రమాదం ప్రతిసంవత్సరం జరుగుతున్నదే. ఈ ఖర్చు రికరింగ్‌గా వుంటున్నదే. ప్రతి ఏటా జరుగుతున్న ఈ ప్రమాదం నుండి తప్పించడానికి సిమ్మెంటు రేకులు ఫైర్ ప్రూఫ్ మెటీరియల్ సప్లయి చేస్తే సరిపోతుంది:

ఈ విధమైన నష్టం ప్రతి సంవత్సరం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు ఇచ్చింది? వారికి ఎక్స్‌గ్రేషియా పేమెంట్ చేశారా? 20 కేజీల బియ్యం బట్టలు ఇచ్చారా? మనుష్యులు జంతువుల నష్టం లేక పోయినా ఇండ్లు కాలి సర్వస్వం కోల్పోయారు. వారికి బియ్యం బట్టలు ఇచ్చారా లేక ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— శాశ్వత పథకం క్రింద ఇళ్ళు కడితే బాగుంటుందనిచెప్పారు. దానికిసంబంధించిన అధికారులతో మాట్లాడటం జరిగింది. కలెక్టరు ఆదేశాలు ఇస్తున్నారు. పర్మెనెంటు స్ట్రక్చర్‌తో కట్టటానికి చర్యలు తీసుకోబోతున్నారు. ఈ లోగా ఎస్బెస్టాస్ షీట్సు ఇవ్వటం వీలుకాదు తుఫాను బాధితుల ఇచ్చినట్లుగా ఎక్స్‌గ్రేషియా పేమెంట్ ఇవ్వాలన్నారు అది భయంకరమైన తుఫాను కనుక ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యేక పరిధిలో ఇక్కడ వారికి ఇవ్వటం జరిగింది, అగ్ని ప్రమాదాలకు ఏవిధంగా ఇస్తారో అచ్చన్నగారికి తెలుసు ఆహార పదార్థాలు, వేయి రూపాయలు ఇచ్చాము. ఇంకా అవసరమైతే శాంక్షన్ చేయటానికి కలెక్టరుతో మాట్లాడతాము.

శ్రీ గౌతు లచ్చన్న:—500 కుటుంబాల వారు తమ సర్వస్వం పోగొట్టుకొన్నారు సర్వం పోగొట్టుకొన్న వారు ఎక్కడవున్నా వారికి న్యాయం కలుగచేయటం ప్రభుత్వం కనీస ధర్మం వారు తమ సర్వస్వాన్ని పోగొట్టుకొన్నారు. తినటానికి తిండిలేదు. నేను వెళ్ళేటప్పటికి 2 బస్తాలు వున్నాయి 300 కుటుంబాలకు 2 బస్తాలు పంచాలంటే మనిషికి సోలెడు బియ్యం రావు. నా జేబులో 100 రూపాయలుంటే జాయింట్ కలెక్టరుకు ఇచ్చి మనిషికి కనీసం ఒకకిలో అయినా వచ్చేట్లు చూడండి అని చెప్పాను. నేను 11 వ తేదీ వెళ్ళాను. అప్పటివరకూ ఆర్డర్లు జరగలేదు, తుఫానులో చస్తేనే ఇస్తాం, లేక పోతే చూడము అనే

ధోరణి మంచిది కాదు. బెస్తలు తమ సర్వస్వం పోగొట్టుకొన్నారు. వారికి బియ్యం, బట్టలు ఇవ్వటం ధర్మం అంతేకాని మనిషి కో ధర్మం మంచిది కాదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—మనిషికో ధర్మం మంచిది కాదనే నేనూ చెబుతున్నాను. లచ్చన్నగారు సముద్ర తీర ప్రాంతం వారని చెప్పారు.....

శ్రీ గౌతు లచ్చన్న:—సర్వం పోగొట్టుకొన్న వారు ఏ ప్రాంతంలో వున్నా వారికి ఒకే విధమైన సహాయం చేయాలి.

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:—కలెక్టరుతో తిరిగి మాట్లాడి సరయిన చర్యలు తీసుకొంటాము.

## PAPERS LAID ON THE TABLE

re : (1) Report of the A. P. Public Service Commission for 1975-76.

Dr. M. Channa Reddy :—Sir, I beg to lay on the Table a copy of the Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 1975 to 31st March, 1976 together with a copy of a Memorandum thereon.

re : (2) Notification issued under G.O.Ms. No. 460, Transport, Roads & Buildings (Transport-I) Department.

Sri A. Vengala Reddy :— Sir, I beg to lay on the Table a copy of the notification issued under G.O. Ms. No. 460 Transport, Roads & Buildings (Transport-I) Department, dated 6-12-1978 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 under Sub-section (3) of section 133 of Motor Vehicles Act, 1939.

re : (3) Notification issued under G.O. Ms. No. 124 Transport Roads and Buildings (Transport-I) Department dt. 27-1-1978.

Sri A. Vengala Reddy :—Sir, I beg to lay on the Table a copy of the notification issued under G.O Ms. No 124, Transport, Roads & Buildings (Transport-I) Department, dated 27-1-1979 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 under sub-section (3) of section 133 of Motor Vehicles Act, 1939.

Mr. Speaker :—Papers laid.

## GOVERNMENT BILLS

### The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979

Sri P.V. Chowdary : Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.

Mr. Speaker : Motion moved.

The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979.

Sri P.V. Chowdary :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979.

Mr. Speaker: — Motion moved. The question is :

That leave be granted to introduce The Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979.

The motion was adopted and the Bill was introduced.

## DISCUSSION ON CYCLONE

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ) సి.హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, మరొకసారి ఆంధ్ర దేశాన్ని ప్రకృతి పరీక్షకు గురి చేసింది. ఈ పరీక్ష యీసారి కొన్ని జిల్లాలకు సంబంధించి, నటువంటి లక్షలాది ప్రజలకు అత్యంత తీవ్రమైన సమస్యగా పరిణమించింది. ఒక ఘోర విపత్తు సంభవించినప్పుడు కనీ వినీ ఎరుగని పద్ధతిలో పరీక్షకు గురి చేసినప్పుడు యింత నాగరికత చరిత్ర కలిగిన ఏ సమాజము అయినా జాతీయ సమస్యగా పరిగణించి బాధితులను ఆదుకోకుండా వుండలేదు. ఆ విధంగానే ప్రాంతీయ విభేదాలు లేకుండా కేంద్ర రాష్ట్ర విభేదాలు లేకుండా, మనము యీ సందర్భముగా అనుసరించిన వైఖరి తీసుకున్న దృక్పథం మన విలువలకు, మన నాగరికతకు ప్రమాణం, నైతిక విలువలకు ప్రమాణం నిర్ణయం చేస్తుందని గుర్తించడం మంచిదని మనవి చేస్తున్నాను. ఈ అత్యంత తీవ్రమైన అవాంతరం నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో మహబూబ్ నగర్ లోని కొన్ని ప్రాంతాలలో వచ్చింది. అధ్యక్షా, అన్ని జిల్లాలకంటే ప్రకాశం జిల్లాలో ముఖ్యంగా తమరి నియోజక వర్గం అయిన కందుకూరు తాలూకాలో అత్యంత తీవ్రంగా వచ్చింది నాలుగు గంటలలో ఒకసంవత్సరములో కురియవలసిన వర్షం కురిసింది. రాష్ట్రంలోని అనేక తాలూకాలు భీభత్సానికి గురి అయిన సందర్భములో చాలా నైపుణ్యతతో, శాస్త్రీయ పరిజ్ఞానముతో దాదాపు రెండు రోజుల ముందే యిలాంటి ప్రమాదం సంభవిస్తుందని మీటియరాజికల్ డిపార్టుమెంటు చెప్పడం, ప్రభుత్వం వెంటనే కొన్ని చర్యలు తీసుకోవడం తీర ప్రాంతములో వున్న చాలా మందిని మెట్ట ప్రాంతాలకు తరలించడం తద్వారా ఎక్కువ జననష్టం జరగకుండా సౌకర్యం కలిగింది. నేను కొన్ని ప్రాంతాలు పర్యటన చేసినప్పుడు తెలిసింది. కొంత మంది ముస్లిం స్త్రీలు మేము ఘోషాలో వున్నాం. రాము అంటే తలుపులు పగులకొట్టి బలవంతంగా, సోషల్ వర్కర్సు, రాజకీయ కార్యకర్తలు, ప్రభుత్వ వుద్యోగులు సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణనష్టం కాకుండా చూశారు. ఈ సందర్భంగా అటువంటి కార్యకర్తలకు వుద్యోగులకు నేను అభినందనలు తెలుపుతున్నాను. పెద్ద ఎత్తున నష్టం జరిగింది, చెట్లు పడిపోయి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. విద్యుచ్ఛక్తి లైన్సు కూలిపోయి విద్యుచ్ఛక్తి ప్రసారం ఆగిపోయినందున వెంటనే వేల మంది విద్యు

చ్ఛక్తి డిపార్టుమెంటు కార్యకర్తలు, కార్మికులు రంగంలోకి దిగి 10, 15 రోజులలో విద్యుచ్ఛక్తిని పునరుద్ధరించినందుకు అభినందనలు చెప్పక తప్పదు. నిజంగా గర్వించదగిన పద్ధతిలో వారు పని చేశారు. కావలి నెల్లూరు మధ్య రైల్వే లైన్సు పూర్తిగా నష్టపడి రైళ్ల రాకపోకలు బందు అయితే రైల్వే డిపార్టుమెంటు వారు ప్రక్క రాష్ట్రాలైన ఒరిస్సా లాంటి రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి రిపేర్సు చేయించి రాకపోకలను రెస్టోర్ చేసినందుకు వారికి అభినందనలు తెలుపుతున్నాను. ఈ విధంగా అభినందనీయ కార్యక్రమాలు చేసినప్పటికి యింకా మనం చాలా పనులు చేయలేకపోయాము. నెల్లూరు జిల్లాలోని తీర ప్రాంతంలో వున్న 25 గ్రామాల ప్రజలను తరలించవలసిన అవసరమున్నప్పటికి తగిన సిబ్బంది లేక వాహనాలు లేక తరలించలేకపోయాము. అదృష్టాన అటువైపు టైడల్ వేవ్ రాలేదు గాబట్టి వారు బ్రతికిపోయారు. లేకపోతే 25 గ్రామాలు సర్వనాశనం అయ్యేవి. చీరాల బాపట్ల ప్రాంతాలలో 45 వేల మంది తీర ప్రాంతంలో వున్న వారిని తరలించవలసిన పరిస్థితి వున్నప్పటికి
10-10 a.m. ప్రభుత్వ యంత్రాంగం బలహీనతవల్ల అనేక కారణాలవల్ల తరలించకపోవడంవల్ల వారు అనేక కష్టనష్టాలకు గురి అయ్యారు. అదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోలేదు. మీటియరాజికల్ డిపార్టుమెంటు కొన్ని గంటలు మొదట కావలి-నెల్లూరు మధ్యన, కొవ్వూరు కావలి మధ్యన, నెల్లూరు కొవ్వూరు మధ్యన తుఫాను క్రాస్ అవుతుందని చెప్పడంవల్ల నెల్లూరు జిల్లా గురించి ప్రచారం సాగడంవల్ల ప్రకాశం జిల్లా ప్రశక్తి 36 గంటల తరువాతగాని రాలేదు. ప్రకాశం జిల్లాలో జరిగిన నష్టాన్ని ఎంత తీవ్రంగా ఆలోచన చేయవలసి వుంటుందో అంత తీవ్రంగా జరుగలేదనే అభిప్రాయము మేము పర్యటన చేస్తే తెలిసింది. నెల్లూరులో 8 లక్షల మంది యిండ్లు కూలి పోయి నిరాశ్రయులయినారు. ప్రకాశం జిల్లాలో 10, 11 లక్షల మంది యిండ్లు కూలిపోయి నిరాశ్రయులయినారు. రాష్ట్రం మొత్తం మీద 25 లక్షల మంది యిండ్లు కూలిపోయి—పూర్తిగా కూలిపోయి, సగం కూలిపోయి-నిరాశ్రయులైన దౌర్భాగ్య పరిస్థితి చూస్తున్నాం. 50, 60 వేల ఎకరాలలో మేట వేసి ఎరోజన్ అయి వ్యవసాయానికి యోగ్యం లేకుండా పోయింది. తోటలు పోయాయి ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో పాలేరు, మూసి, మున్నేరు. గుండ్లకమ్మ ఉప్పొంగి వరదలు వచ్చి ప్రవాహం బయటకు వెళ్ళలేని పరిస్థితిలో పెద్ద ఎత్తున జలమయం అయి అనేక కుటుంబాలు నాశనం అయ్యాయి. ప్రకాశం జిల్లాలో రింగురోడ్ అనే ప్రాంతములో ఒక హరిజన కుటుంబం- ఆయన, కూతురు, నలుగురు కొడుకులు, భార్య అందరు కొట్టుకుపోయారు. ఒక యువకుడు చంకన పాపను పెట్టుకొని బయట పడ్డాడు. ఆ ఘటన హృదయవిదారకంగా వుంది. వారు అనుభవించిన కష్టాలను నష్టాలను ఏ విధంగా అంచనా వేశారనేది జ్ఞాపకం ఉంచుకోవడం అవసరం. జరిగిన నష్టాన్ని నూటికి నూరు పాళ్ళు తీర్చడమనేది అసంభవం. ఏ దేశములోను ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని విషయం. కాని సాధ్యమైనంతవరకు కష్టాల్లో వున్న వారిని వారి కష్టాలు తొలగించడానికి ఆర్థిక కార్యక్రమాలను చేపట్టి తోడ్పడటం ప్రధాన కర్తవ్యం. ఈ రాష్ట్రములో విపరీతంగా పంటపనష్టం జరిగింది, కొన్ని వేల ఎకరాలలో రెండు మూడు అడుగుల యిసుక మేట

వేసింది. ఆ ప్రాంతములో బుల్ డోజర్సును పంపించి యుద్ధప్రాతిపదిక మీద చర్య తీసుకుంటే తప్ప ఆ భూములు తిరిగి బాగు పడడం సాధ్యం కాదు. వరదలు, వాగులు వచ్చి భూములు కొట్టుకొనిపోయి వున్న బలం అంతా పోయింది. భూములు పరెర్రిలుగా తయారు అయి వ్యవసాయానికి ఏ మాత్రం లాయకిగా లేవు. తోటల గురించి చెప్పాలంటే, నిమ్మ తోటలు, సపోట తోటలు, నారింజ తోటలు, జామ తోటలు, అరటి తోటలు మొత్తం పోయినవి. వేల ఎకరాల తోటలు 20, 30 సంవత్సరాల వరకు ఎంతో డబ్బు ఖర్చు పెడితేగాని పనికి రావు. వాటిని పునరుద్ధరించడానికి అంచనా వేస్తే వంద కోట్లు కాదు వేయి కోట్లు దాటి పోయే పరిస్థితి ఉంటుంది. ఇక ఇరిగేషను సోర్సెస్ చూస్తే ఏర్లు, నదులు వుప్పొంగి యిసుక వచ్చి బావులు అన్ని పూడిపోయినవి. ఎలక్ట్రిక్ మోటార్సు అయిలు ఇంజన్లు సర్వనాశనం అయిపోయినవి. వీటిఅన్నింటి గురించి ఎబ్సల్యూట్ గా అంచనా వేయడం సాధ్యం కాదు. ఈ పెను తుఫానులో వచ్చిన నష్టాలను రీజనబుల్ గా అంచనా వేసినా వేయి కోట్ల కంటే తక్కువ కాదని గమనిస్తే దానిని నివారించడానికి వారి కష్టాలను ఎదుర్కొనడానికి మనం ఏమి చెయ్యాలనేది ఆలోచిస్తే మన బాధ్యత గుర్తించినవారం అవుతాము. ప్రభుత్వం లెక్కల ప్రకారం 650, 670 కోట్ల నష్టం వచ్చింది, వేయి కోట్లకు 700 కోట్లకు పెద్ద తేడా లేదు, అయితే ఏమైనా ఆ నష్టాన్ని ఎదుర్కోడానికి మనం చేస్తున్న కార్యక్రమాలు ఏమిటి ? ఇక ఆర్టిజన్సు గురించి చెప్పాలి. చేనేత పారిశ్రామికులు చాలా దెబ్బ తిన్నారు. ఒక చేనేత కార్మికుడు గుడ్డ నేస్తుంటే యింత గుడ్డ 15 నిముషాలు (ఒక చిన్న గుడ్డ ముక్కను సభవారికి చూపించిరి) నేసిన తరువాత తుఫాను రావడం, రాళ్ళతో సహా వచ్చి మగ్గాన్ని విరగగొట్టి అతని వీపు విరిగి పోయిన ఘటనను నేను నెల్లూరు ప్రాంతములో చూశాను. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో చేనేత పారిశ్రామికులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. చేనేత పారిశ్రామికుల దయనీయ పరిస్థితి వ్యవసాయ కార్మికుల దయనీయ పరిస్థితితో పోల్చవచ్చు. మగ్గాలు విరిగిపోయి, ఇండ్లు కూలిపోయి నానా బాధలు పడుతున్నారు. మొన్న నాలుగయిదు రోజుల క్రింద నేను వెళ్ళినప్పుడు చేనేత పారిశ్రామికులకు పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టబడలేదు. 150, 250, 500 రూపాయలు ఆర్థిక సహాయం యిచ్చే దానికి సంబంధించి జి. ఓ. రాలేదు గాబట్టి మేము చర్య తీసుకోడానికి లేదు అని తహాసిల్దార్లు చెబుతున్నారు.

ఇక టాపర్సు పరిస్థితి. తాటిచెట్లు అన్ని విరిగిపోయినవి. గీత పారిశ్రామికులు కట్టవలసిన రెంటల్సుకు సంబంధించి యిచ్చే మినహాయింపులు, ఎగ్జంప్షన్స్, వాటికి సంబంధించిన జి. ఓ, ముఖ్యమంత్రిగారు యిచ్చిన దానిలో లేదు. మత్స్య పారిశ్రామికుల పరిస్థితి. బకింగ్ హాం కెనాల్ కు సముద్ర తీరానికి మధ్యన వున్న కొన్ని గ్రామాలను నేను చూశాను. వారి వలలు పోయాయి. 25 రోజుల తరువాత ఇసుక అంతా తోడుకుంటూ వలలు ఎక్కడైనా దొరుకుతాయేమోనని వెతుక్కుంటున్నారు.

ఇసుక తోడుతూ ఉంటే ఒక చోట వల దొరికింది. ఇంకొక మైలులో పడవలేక తెప్పయొక్క కర్రముక్కలు దొరికినవి. వారు ఆ విధంగా బాధ పడు

తున్నారు. 20, 25 రోజులవరకు ఈ ఫిషర్ మెన్ తిరిగి తమ వృత్తిని ప్రారంభించడానికి చాలా బాధ పడిన పరిస్థితి చూస్తూ ఉంటే వాళ్ళకు ఎంతో సహాయం చేయవలసి ఉంది. అటువంటప్పుడు బ్యాక్ వర్డ్ క్లాసెస్ కార్పొరేషను ద్వారా 45 లక్షలు ఇవ్వడమనేది ఏ మాత్రమూ సరిపోదు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మేదరి-అనేక రకాలైన చేతి వృత్తుల వారికి ముఖ్యంగా ఫిషర్ మెన్ కు, హ్యాండ్ లూమ్ వీవర్స్ కు, వీరందరి పునరుద్ధరణకు 45 లక్షలు ఇవ్వడమనేది కంటినీరు తుడవడానికి మనవి చేస్తున్నాను, ఈవేళ నేను చూసాను. నెల్లూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో-చాలా ప్రాంతాలలో చాలా వరకు చెప్పారు. కొన్ని మినహాయింపు ఉండవచ్చు. ప్రతి కుటుంబానికి 10, 20 కిలోల బియ్యం ఇచ్చిన సందర్భాలు చాలా చూసాము. 50 రూపాయలు విలువగల గుడ్డలు-ఒక జత పంచెలు, ఒక చీర, ఒక దుప్పటి కూడా ఇచ్చినటువంటి సందర్భాలు చాలా వరకు చూసాము. అయితే కొన్ని ప్రాంతాలలో కొంత మంది కంప్లయింటు చేసారు. అవి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివస్తే, వెంటనే చర్య తీసుకుంటామని అన్నారు. 150, 75 రూపాయలు ఇచ్చారు. తీసుకొన్నారు. ఒక బోట ఇద్దరికి, ముగ్గురికి, ఇచ్చారు. ఒక ఇల్లు కూలిపోతే నలుగురు సంపాదించుకున్నారు. స్థానికమైన రాజకీయాలకు. ఆ పార్టీ పట్టింపులకు నేను
10-20 a.m. పోదలచుకోలేదు. ఒక మోతాదులో జరిగాయి. ఇది సముద్రంలో రెట్ట వేసినట్లు ఉంది కాని ఏమీ సరిపోదు. ఇటువంటి పరిస్థితులలో వెంటనే చేతివృత్తుల నిలబెట్టడానికి. రైతులను తమ కాళ్ళమీద నిలబెట్టడానికి, చిన్న చేతి వృత్తుల వారిని తిరిగి నిలబెట్టడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి? అవి చూస్తే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన జి.ఓలో నిర్దుష్టమైన చర్యలు స్పష్టంగా కనిపించడంలేదు. సముద్ర తీరంలో చేపలు పట్టే వారు ఎక్కువగా నష్టపడ్డారు కనుక కనీసం ఈ ప్రాంతంలో అయినా వారికి ఇళ్ళు కట్టుకొనడానికి 500 రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం, 200 రూపాయలు విలువగల గుడ్డలు ఇవ్వడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. చాలా పశువులు చనిపోయినాయి. పాడిగేదెలు, గొర్రెలు, మేకలు చనిపోవడం జరిగింది అయితే నెల్లూరు జిల్లాలో ఎక్కువ మొత్తంలో చనిపోయి ఉండకపోవచ్చు. ప్రకాశం జిల్లాలో ఎక్కువగా చనిపోయాయి. మహబూబ్ నగర్ జిల్లాలో చలిగాలి వచ్చింది. వర్షం తరువాత పెద్ద ఎత్తున చలిగాలి వస్తే కుప్పలు కుప్పలుగా చనిపోయాయి, ఎన్ని గేదెలు చనిపోయాయి, ఎన్ని గొర్రెలు చనిపోయాయి అని లెక్కకట్టి డబ్బు ఇస్తే తప్ప వారి ఆర్థిక స్థితి నిలబెట్టడానికి అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను. మొన్న నేను వెళ్ళినప్పుడు ఎలక్ట్రిసిటీ బిల్సు చూసాను. అవి అక్కడే వదలి పెట్టాను తీసుకొని రావడం మరచితిని వారు 4,5 మాసాలనుంచి చెల్లించకపోవడం వల్ల బిల్సు పంపించారు. ఇప్పుడు వారికి బిల్సు పంపించడం ఏమీ న్యాయం కాదు. ఇప్పుడు వారు సర్వనాశనం అయిన తరువాత చెల్లించమంటే చెల్లించలేరు. వారు ఎలక్ట్రిసిటీ బిల్సు ఎంత బాకీ ఉన్నారో అది అంతా రైట్ ఆఫ్ చేయాలి. తిరిగి సంవత్సరంవరకు ఎలక్ట్రిసిటీ ఫ్రీగా సప్లయి చేయాలి. ప్రకాశం జిల్లాలో ఉలవపాడు అనే గ్రామంలో జరిగిన తోటల నష్టం మనవిచేస్తాను. పెద్ద పెద్ద భూస్వాములు, మిగతావారు అంతా నష్టపడి కర్రి, విరిగిపోయిన కర్ర, పడిపోయిన

చెట్లను తీసుకొనివచ్చి అమ్మితే—ఆ కర్రను గ్రామస్థులందరూ పోటీపడకుండా ఐక్యతగా పాట పాడితే 5 లక్షల 60 వేలు వచ్చింది. అంటే ఎన్నికోట్ల విలువ చేసే తోటలు పోయాయో మనం అంచనా వేయవచ్చు. మా అంచనా ప్రకారం ఒక గ్రామంలోనే 10 కోట్ల విలువ గల తోటలు నష్టపడ్డాయి. ఇక టుబాకో బేరన్సు గురించి చెప్పనక్కరలేదు. 20 వేల టుబాకో బేరన్సులో 15, 16 వేల బేరన్సు నష్టపడ్డాయని అంటున్నారు. పోనీ అందులో 50 శాతం నష్టపడినా 7న్నర 8 కోట్ల విలువగల టుబాకో బేరన్సు నష్టపడ్డాయి. ఏమి చేస్తున్నారు. దానిని టుబాకో బోర్డుకు అప్పగించి లాంఛనప్రాయంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానిలో రాష్ట్ర ప్రభుత్వం కొంత యిచ్చి టుబాకో బోర్డువారు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా, ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్సు ద్వారా ఋణాలు ఇప్పించాలని చెప్పారు. కాని అంతకన్నా ఎక్కువ ఏమీ లేదు. మేట వేసిన భూమిని బాగు చేసుకొనడానికి, రైతులు మళ్లీ తోటలు వేసుకొనడానికి, సముద్ర తీర ప్రాంతంలో ఇళ్ళు కట్టుకొనడానికి తగు సహాయం చేయాలి. మొదట లక్ష ఇళ్లు కడతామని, తరువాత 4 లక్షల ఇళ్లు కడతామని అన్నారు. 2న్నర వేల రూపాయలతో ఒక పక్కా ఇళ్లు కట్టడం సాధ్యం కాదు. 5 వేలు కావచ్చు లేకపోతే 4 వేలు కావచ్చు. కాబట్టి ఈ 4 వేల రూపాయలు అయినా పెట్టి ఈ సంవత్సరం లక్ష ఇళ్లు కట్టే కార్యక్రమానికి పూనుకోవాలి. సెంట్రల్ గవర్నమెంట్ వారు తుఫాను కార్యక్రమాలన్నింటిని చర్చించి దానికి ఒక సీలింగు పెట్టారు. 50 కోట్ల 71 లక్షలవరకు నిర్ణయం చేశారు ఇది సీలింగు అన్నారు. రైతులు అర్టిజాన్సు—ఇతర అన్ని కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుంటే 50 కోట్ల 71 లక్షలకు మించి రాదని అన్నారు. ఇప్పటివరకు వారు 26 కోట్లు ఇచ్చారు. 11 కోట్లు ఫుడ్ ఫర్ వర్కు అన్నారు. 10 కోట్లు షార్టు టెరం లోను క్రింద పెట్టారు. ఇది అంతా ఒక తంతుగా ఉంది. ఇంకొక టీము వస్తే 10, 15 కోట్లు తప్ప ఏ పరిస్థితులలోను 50, 60 కోట్లకు మించే పరిస్థితి కనిపించడం లేదు. ఆంధ్రులు ఆరంభశూరులు అనే వాస్తవాన్ని మళ్ళీ ఇంకొకసారి మనం రుజువు చేసినవారం అవుతాము. 1000 కోట్లు నష్టం అయితే 500 కోట్లు సంపాదించి చేసుకోవలసి ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి తమ వనరులను కేటాయించి పునర్నిర్మాణ కార్యక్రమాలకు పూనుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. కావలిలో జరిగిన ఫైరింగువల్ల తెలుస్తుంది. నెల్లూరు రాజకీయాలు చూస్తే అర్థం అవుతుంది. ఈ సమస్య ఎక్కువగా రాజకీయ సమస్యగా కనిపిస్తున్నది కాని ప్రధానమైనటువంటి ప్రజల సమస్యగా తీసుకొనడం లేదు. దీనికి ప్రారంభోత్సవం ఎవరు చేసారు ? ఇది ఒక జాతీయ సమస్యగా, ప్రజలందరి సమస్యగా తీసుకొని వెంటనే బాధలలో ఉన్న వారిని ఉద్ధరించవలసినటువంటి మానవతా సమస్యగా గుర్తించకుండా రాజకీయ సమస్యగా పరిణామం చెందడానికి కారకులెవరు ? వెంటనే ప్రభుత్వం అఖిలపక్ష కమిటీలు ఏర్పాటుచేస్తేనే కాని అది సాధ్యం కాదు. కనుక తుఫాను వచ్చిన రెండవరోజున లేక మూడవ రోజున కార్యక్రమాలు ప్రారంభించినప్పుడు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో అఖిలపక్ష కమిటీలు

వేస్తున్నాము. మిత్రులు అందరూ రండి. సహకారం తీసుకుంటాము అంటే ఏమాత్రమూ విభేధాలు రావడానికి అవకాశం ఉండేది కాదు. సమస్యలను అర్థం చేసుకోనడానికి, డబ్బు దుర్వినియోగం కాకుండా ఉండడానికి మంచి అవకాశం ఉండేది. అవి జరగలేదు. అందువల్ల వాతావరణం అంతా రాజకీయ అభిప్రాయభేధాలకు, ప్రాంతీయ అభిప్రాయ భేధాలకు, జిల్లా రాజకీయాలలో ఎవరిది పైచేయి అనేటటువంటి అభిప్రాయానికి వచ్చి మనం చాలా సంకుచితమైన అభిప్రాయాలకు లోను చేసారు, దేశవ్యాప్తమైన బాధ్యతగల సమస్యను, ప్రజల బాధలను గుర్తించడం ప్రక్కకు పెట్టి స్థానిక రాజకీయాలకు అవకాశం
10-30 a. m. కల్పించారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. దీనికి బాధ్యత ఎవరిది ? మిగతా పార్టీలు ఏమి చేశాయి అనేది అంతా తరువాత విషయం. సత్యాగ్రహం ఎవరు చేస్తున్నారు. ఊరేగింపులు ఎవరు చేస్తున్నారు. ఎందుకు ఊరేగింపు జరిగింది, లాఠీ చార్జి జరిగింది అనే విషయం తరువాత దీనికి వైతాళికులు ఎవరు? ప్రారంభకులు ఎవరు ? ఈ డైరెక్షనులో ఇంత ప్రధానమైన సమస్యను ప్రక్క దారులను పట్టించడానికి మొదలే కనుక సరి అయిన చర్య తీసుకుంటే, అన్ని పార్టీల వారిని కూర్చోబెట్టి, అందరిని కూర్చోబెట్టి వందల కోట్లు నష్టము వచ్చింది. మన శక్తి సామర్థ్యాలు పూల్ చేసి, కేంద్రీకరించి మనం ఆదుకోవలసిన అవసరం ఉంది. అందరిము, ఇందులో పార్టీ భేదాలు లేకుండా పూనుకుందాము అని చెప్పి బాధ్యత వహిస్తే, నేను అనుకుంటాను. ఈనాటికి మనం చాలా విజయ వంతముగా ముందుకు పోగలిగేవారము, అయితే ఎంత చేసినా ఈ రాష్ట్ర ప్రభుత్వము 8 కోట్లు, 8 1-2 కోట్లు. కేంద్రప్రభుత్వం ఇచ్చేది 30, 40 కోట్లు ఇది ఎంత మాత్రం కూడా సరిపోదు. ఎందుకు మనం ఇది కేంద్ర ప్రభుత్వాన్ని అడగ కూడదు? మొరార్జీ దేశాయ్‌గారు వచ్చి ఇది జాతీయ విపత్తుఅని చెప్పడంలో సంతృప్తి పడితే కాదు. బహుశః చెన్నారెడ్డిగారు మీరు మంచివారు అంటే మీరు అంతకంటె మంచివారు అంటే మీరు మంచి వారు అంటే హైదరాబాదు నైజాము దర్బారులో మాట్లాడినట్లు మీరు మంచి మీరు మంచి అని మాట్లాడితే ఒక దేశం యొక్క ఆర్థిక సమస్య పరిష్కారం కాదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం భారం వహించాలి అని, బాధ్యత వహించాలని 7 వ ఫైనాన్సు కమిషన్ రిపోర్టులో ఉన్నట్లు దీనిని గురించి 50 కోట్లు సీలింగు పెట్టి మన ముఖాన సర్క్యులర్ పారేస్తే అది ఏ మాత్రం కూడా మనం సహించ డానికి వీలు లేదు. కేంద్రప్రభుత్వం ఇంత బాధ్యతను మోయడానికి నిరాక రిస్తున్నది. తప్పించుకుంటున్నది అని చెప్పి ఈనాడు స్పష్టంగా ఆరోపణ చేయ దలచుకున్నాను. ఈ కేంద్రప్రభుత్వాన్ని ఇది అర్థం చేసుకునేటట్లు చేయడానికి బాగా బాధ్యతగా ఇవి అన్ని పరిశీలింపజేసి వారి దగ్గరనుంచి కనీసం మాకు మీరు అన్న 150 కోట్లు, 180 కోట్లు కాదు, 500 కోట్లు కాదు. 50 కోట్లు కాదు. ఇతర దిగజారిన పరిస్థితులు వచ్చి ఇంకో వారము పది రోజులు అయితే, మళ్లీ వర్షాలు వస్తే ఎవరికి వారు మరిచి పోతే, ఇట్లా జరిగితే అంటే ఏ 40 కోట్లు. 50 కోట్ల లోనో కార్యక్రమాలు ముగించి తిరిగి ఆ అభాగ్యులు శాశ్వతంగా నిర్భాగ్యులుగా మిగిలిపోతారు తప్ప వారి సమస్య పరిష్కారం కాదు. కాబట్టి నేను ప్రపోజు చేస్తున్నాను. ఈ వేళనే మంత్రిగారు ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలనాయకులను సమావేశపరిచి వారు తిరిగి ఈ సమస్యలను చర్చించి ఈ రాష్ట్ర సమస్యలను పరిశీలించడానికి తుఫాను బాధను తగ్గించడానికి వెంటనే

మౌలికమైన మార్పులను తీసుకువచ్చి చెరువు కుంట రిపేర్సు ముఖ్యమంత్రిగారు చెప్పారు, 5, 6 వారాలలో ఇవి అన్ని రిపేరు చేయాలి అని, నేను నాలుగు రోజుల క్రింద చూశాను. ప్రకాశం జిల్లాలో గాని, నెల్లూరు జిల్లాలోగాని ఇప్పుడు ఇంజనీర్లు వచ్చి కొందరు పిలుస్తున్నారు, అడగుతున్నారు, కంట్రాక్టర్లతో మాట్లాడుతున్నారే గాని ఎక్కడా కూడా పని ప్రారంభం కాలేదు. వందల మంది, వేల మంది రంగంలో నిలబడి మట్టిపని చేస్తున్నట్లు నేను ఎక్కడా చూడలేదు. ఎందుకంటే ప్రారంభమే కాలేదు. మరి ఆరు వారాలు అయిపోయింది. మాన్ సూన్ ఎక్కువగా రావచ్చు అప్పుడు తిరిగి ఈ కార్యక్రమాలు ప్రారంభించడం సాధ్యం కాకపోవచ్చు. వచ్చే సంవత్సరంలో చేద్దాము అని ఈ సమస్య వెనుకకు పడి మరుగున పడిపోయి పాత పడిపోయి గత తుఫానుల లాగానే ఈ తుపాను కూడా కాలగర్భంలో కలిసిపోయి మన వాగ్దానాలు అన్ని శుష్కప్రియాలుగా మిగిలిపోయి ఇందులు ఆరంభ శూరులు మాత్రమేగాని కార్యశూరులు కాదు అనేది అక్షరాల రుజువు అవుతుంది కాబట్టి వెంటనే మనం అంతా ఒక అఖిలపక్ష డెలిగేషను నిర్ణయం చేసుకొని ఢిల్లీకి వెళ్ళి మొరార్జి దేశాయ్ గారితో కూర్చుని వారిలో ఇంటర్వ్యూ తీసుకొని సమస్యలు చర్చించి మీరు ఎన్ని కోట్లు ఇవ్వబోతున్నారు, ఎందుకు ఆలస్యం చేస్తున్నారు ఎంత త్వరగా ఇస్తే అంత త్వరగా ఈ పునరావాస కార్యక్రమాలు చేస్తాము అని చెప్పి బాధ్యతగల ఒక అఖిలపక్ష డెలిగేషనును ఈ ముఖ్యమంత్రిగారు లీడు చేసి ఢిల్లీకి తీసుకొని వెళ్ళి ఈ డబ్బుకు సంబంధించి ప్రయత్నం చేయాలి గాని ఇట్లా కూర్చొని వచ్చిన డబ్బు, వారు ఇచ్చిన గైడ్ లైన్సు ఏమీ కాదు, ఈ వేళ మనం ఇచ్చిన సర్క్యులర్ ప్రకారము ఎక్కడా ఏమి కాదు పైగా మన ప్రణాళికలో భాగముగా చేసుకోమన్నారు, మరికొంత స్మాల్ ఫార్మర్స్ డెవలప్ మెంటు స్కీము ఉంది, లేకపోతే డ్రాట్ప్రోను ఏరియా ఏజన్సీ ఉంది, లేక ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంటు స్కీము కొరకు ఉన్న డబ్బును ఈ జిల్లాలలో ఉపయోగించుకోమన్నారు. ఎంత ఉంది ఈ డబ్బు? ఒక చోట 50 లక్షలు, ఒక చోట 60 లక్షలు, ఒక చోట 80 లక్షలు—ఈ లక్షలతో ఏమి అవుతుంది? ఏమీ కాదు, పైగా సామాన్య కార్యక్రమాలు కావు. అందుకొరకు ఈ ఏడ్చిన కండ్లు తుడిచే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని, ఆగత్యాన్ని ధైర్యంగా అడగలేకుండా బలహీనతతో బాధ పడుతున్న ఈ రాష్ట్రప్రభుత్వం, ఇలాంటి కేంద్ర ప్రభుత్వము ఈ తుపాను బాధితులకు వారి బాధను పరిష్కారం చేస్తుందని నాకు ఏమీ విశ్వాసం లేదు. ఏమైనా ప్రభుత్వం తమ బాధ్యతని విస్మరించకుండా కొంత అయినా ఈ ప్రజలను తమ కాళ్ళపై నిలవడానికి ఒక గణనీయమైన అవకాశాన్ని కలిగించడానికి పూనుకోదలచుకుంటే కేంద్రం నుంచి డబ్బు సంపాదించడానికి అఖిలపక్ష డెలిగేషను ఢిల్లీకి లీడ్ చేసి వెంటనే నిలబడి ఈ ప్రభుత్వం తీసుకునే చర్యలను బలపరచడానికి అన్ని తాలూకాలలో మనలో మనము ఫైరింగులు లాటీచార్జీలు కాకుండా వందలు వేలమందిగా అందరము ఒక మనిషిగా అన్ని తాలూకాలలో కేంద్రాలలో ముఖ్యంగా తుపానుకి గురి అయిన ప్రాంతాలలో ప్రకాశం జిల్లాలో నెల్లూరులో, మహబూబ్ నగరులో జనాన్ని కదిలించి లక్షలాది జనాన్ని బజారులో నిలబెట్టి రాష్ట్రప్రభుత్వం వచ్చి నిలబడి మా చెరువులు మా కుంటలు బాగుచేస్తారా

లేదా అన్ని పార్టీలుగా నిలబడితే అప్పుడు కేంద్రప్రభుత్వం కళ్లు తెరుస్తుంది. అప్పుడు ఈ సమస్యలు పరిష్కారం చేస్తుంది. అట్లా కాకుండా బాధ్యత లేకుండా ఉంటే అన్యాయం జరిగిపోతుంది. ప్రకృతి చేసిన అన్యాయం కాకుండా యిది మానవుడు చేసిన అన్యాయం అవుతుందని, క్షమించరాని తప్పు అవుతుంది కాబట్టి ఈ చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ANNOUNCEMENT

re: Receipt of Amendments to Bills.

Mr. Deputy Speaker— Amendments to the following Bills will be received up to 9 a.m. on Thursday, the 21st June, 1979.

1. The Visakhapatnam Municipal Corporation Bill, 1979.
2. The Andhra Pradesh (Andhra Area) Estates Abolition Bill
3. The Land Acquisition Revalidation Bill.

Sri Gowthu Latchanna—: Is there any harm if you put it as 1 p.m. instead of 9 a.m.

Mr. Deputy Speaker : — All right; as via media, let us put it as 11 a.m.

శ్రీ పి. సుందరయ్య :—ఆ రెండు బిల్లులు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో చేర్చుకుండాన గవర్నమెంటు డైరెక్టుగా తేవడం మంచిదా? అధికారం వారికి ఉందా?

శ్రీ గౌతు లచ్చన్న :—సుందరయ్యగారు చెప్పినమాట గమనించాలి. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో బిల్స్ ప్రియారిటీ మాట్లాడతాము అని అనుకున్నాము. తిరుపతి దేవస్థానం బిల్లు మినహా———

Mr. Deputy Speaker :—I have read out only the extract of the proceedings of the Business Advisory Committee.

శ్రీ గౌతు లచ్చన్న :—మీరు ఎక్స్‌ట్రాక్ట్సు పెట్టిస్తూ ఉంటారు. టేబిల్ మీద పెట్టేస్తు ఉంటారు. అచ్చుకాకముందు జరిగినది ఇది. అచ్చు అయిన వెంటనే మేము వెంటనే చూడకపోవడం మా పొరబాటు. ఒక తిరుపతిదేవస్థానం బిల్లు గురించి డిస్కస్ చేశాము.

Mr Deputy Speaker :—Anyway you discuss with the Speaker in the chambers. I have no objection.

## DISCUSSION ON CYCLONE

శ్రీ ఎం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూల్):—అధ్యక్షా, ఈ సైక్లోను వల్ల ఆంధ్రప్రదేశ్ కి అపరిమితం అయిన నష్టం రావడం ఇది అన్ని పార్టీలకు సంబంధించి మానవులకు అందరికీ సంబంధించిన విషయముగా పరిగణించడం చాల సంతోషకరమైన విషయం. ఇది సంకుచిత రాజకీయ ఉద్దేశాలకు గాని లేక ఎవరికో స్వార్థానికిగాని వినియోగించుకునే సమస్యకాక రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దీనిని అన్ని పార్టీల సమస్యగా పరిగణించి మళ్ళీ సైక్లోను నష్టాలను భర్తీచేయడానికి

మళ్ళీ వారిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుకావడానికి తగు చర్యలు తీసుకుంటే చాల బాగుంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. తుఫాను జరిగిన తరువాత కేబినెట్ కూర్చుని కొన్ని జి.వో లు ఇచ్చినారు. కాని మనకు 1977లో జరిగిన అనుభవాలు ఉన్నాయి. ఇంతకుముందు మనము ఇతర ప్రాంతాలలో జరిగిన అనుభవాలు ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని నష్టాలు జరిగినప్పుడే సమావేశము అయి వెంటనే ఆ తీర్మానాలు చేసి ఉంటే బాగుండేది. అవి ఆ తీర్మానాలు, ఇలు పోయిన వారికి కొత్త ఇండ్లు ఇవ్వాలని, బియ్యము ఇవ్వాలని చేసిన తీర్మానాలు 19వ తేదీనాడు చేసినట్లు ఉన్నాయి. అందువల్ల ఎంత నష్టము అయిందంటే 19, 20వ తేదీవరకు కూడా సహాయము ఒక్కరికీ అందలేదు. ఎవరికి బియ్యముగాని డబ్బుగాని అందక ఆ 7 రోజులు ప్రజలు అపరిమితమైన బాధలకు గురి కావలసి వచ్చింది. కాబినెట్ 12వ తేదినాడు సమావేశమై ముందుగానే నిర్ణయాలు తీసుకుని ఆ 10-40 a.m
తర్వాత సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌ను విజిట్ చేస్తుంటే బాగుండేది. కలెక్టర్సుకు ఆదేశాలు యిచ్చి, డబ్బు రిలీజ్ చేసి, రిలీఫ్ యివ్వాలని ప్రకటించి వుంటే క్రింది అధికారులు దానిని అమలుచేయడానికి అవకాశం వుండేది. ఈ అనుభవాన్ని యిక ముందైనా దృష్టిలో పెట్టుకొని చేస్తే చాలా బాగుంటుందని నా అభిప్రాయం. గౌతు లచ్చన్నగారు, జయపాల్‌రెడ్డిగారు కూడా మాజిల్లాను సందర్శించి అక్కడ జరిగిన నష్టాన్ని స్వయంగా చూచారు. ఉపాధ్యక్షులుగారూ మీరుకూడా స్వయంగా వచ్చి, మా ప్రాంతాలను సందర్శించి, తక్షణమే అధికారులకు మీరు ఆదేశాలు యిచ్చారు. మిగతా నాయకులు వచ్చారు గాని ప్రభుత్వం వైపునుంచి ముఖ్యమంత్రిగారు గాని, రెవెన్యూమంత్రిగారు గాని, డిస్ట్రిక్టు ఇన్‌ఛార్జ మినిస్టరు కాని—ఎవరూ రాక ప్రభుత్వ యంత్రాగం అంత తొందరగా కదలలేకపోవడం వల్ల తక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశం లభించలేదు. మహబూబ్‌నగర్ జిల్లా గురించి ఇచ్చే అంచనాలు లోపభూయిష్టమైనవి, సరిగా లేవని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వాళ్లు పదికోట్లదాకా నష్టం జరిగిందంటున్నారు. నష్టాన్ని అంచనా వేయడంలోకూడా కొలతబద్దలు సరిగాలేవు. కుంటలు తెగినంత వరకు మాత్రమే ఎస్టిమేట్ చేస్తున్నారు గాని, కట్టలు తెగిపోయిన వాటిని లెక్కలోకి తీసుకోవడంలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 30 కోట్లకు పైగానే నష్టం సంభవించిందని ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో గద్వాలకు వచ్చినప్పుడు ఆ జిల్లా శాసన సభ్యులు వివరించారు. ముఖ్యమంత్రిగారికి మెమోరండం కూడా యిచ్చాము. జరిగిన నష్టంయొక్క అంచనాలు యిప్పటి వరకు తెప్పించుకోలేదు. నష్టాన్ని తక్కువగా అంచనావేయడం వల్లా, నిధులు సరిగా రాకపోవడం వల్లా పనులు సరిగా జరగడం లేదు. ఈ విషయాన్ని జిల్లా రెవ్యూ మీటింగులో కూడా నేను చెప్పాను. నష్టాన్ని సరిగా ఎసెస్‌మెంట్ చేసి నిధులను యివ్వాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మినిష్టరుగారు చూసివచ్చిన తర్వాత ఈనాటివరకు కూడా మహబూబ్‌నగర్‌ను సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాగా డిక్లేర్ చేయలేదు. ఈరోజువరకు కూడా వ్యవసాయదారులు వ్యవసాయం చేసుకోలేక బాధపడుతున్నారు. అందుచేత సైక్లోన్

ఎఫెక్టెడ్ ఏరియాలో మహబూబ్‌నగర్‌ను ఇక్లూడ్ చేస్తూ వెంటనే ఒక జీ.ఓ ఇష్యూ చేయాలని కోరుతున్నాను. ఎల్.ఎం బి. వాళ్ళుగాని, అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బేంకు వాళ్లు కాని సైక్లోన్ వల్ల ఎఫెక్టు అయిన వాళ్ల నుండి బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. ఉదాహరణలు ఇమ్మన్నారు నిన్ననే నేను మీటింగ్‌కి వెళ్లి వచ్చాను. ఒకచోట ఎలక్ట్రిక్ మోటారు జప్తు చేస్తే పార్టీని అమ్మి అప్పు తీర్చ వలసివచ్చింది. నాకు రిప్రెజెంటేషన్ వచ్చింది. రసీట్ కూడా వుంది. నాగర్ కర్నూల్‌లో అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంకువాళ్లు, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకువాళ్లు యిలా బలవంతంగా వసూళ్లు చేస్తున్నారు, దానిని ఆపలేదు. ఆదేశాలు యిచ్చామంటున్నారు కాని క్రింది ఆఫీసర్స్‌ను అడిగితే మాకు అంద లేదని అంటున్నారు. వారికి త్వరగా ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను. కేంద్రంనుంచి సహాయంకోసం, రాష్ట్ర ప్రభుత్వ వనర్లు పెంచుకోవడానికి, అఖిల పక్ష కమిటీలను ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసప్ప : అధ్యక్షా, ఈ మధ్యనే మన రాష్ట్రంలో తుఫాను రావడం దురదృష్టకరం. అంతలోనూ ఎన్నడూ లేంది మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా సైక్లోన్ ఎఫెక్టు వచ్చింది బహుశా మా జిల్లా చరిత్రలోనే ఇది మొదటి సారి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మా జిల్లాకు ఇంత భారీ నష్టం జరిగి అనేక వేల ఇళ్లు కూలిపోయి ప్రజలు నిరాశ్రయులై నిలువ నీడ లేక జీవనోపాధి కరువై, వేలాది పశువులు, గొర్రెలు చనిపోయినా కూడా ప్రభుత్వం తరఫున మే 23 వ తేదీవరకు కూడా మా జిల్లాను ఎవరూ సందర్శించలేదని మనవి చేస్తున్నాను గౌతు లచ్చన్న గారు మా జిల్లాకు వచ్చి నా కానిస్టిట్యూయెన్సీలోను, నగర్ కర్నూల్, వనపర్తి, తదితర తాలూకాలలోనూ పర్యటించడం జరిగింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల తరువాత మహబూబ్‌నగర్‌కు కూడా అదే విధమైన నష్టం సంభవించిందని వారు స్వయంగా చెప్పారు మీరు కూడా కళ్లారా చూసారు. తరువాత మే 23 నాడు ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో గద్వాలకు రావడం జరిగింది వారి వెంట రెవెన్యూమంత్రిగారు కూడా వున్నారు. మా ఎసెస్‌మెంట్ ప్రకారం జిల్లాలో జరిగిన నష్టం 30 కోట్లకన్నా తక్కువగా లేదు. ఇంకా ఎక్కువగానే వుంటుంది. ఈ విషయాన్ని మా జిల్లా శాసన సభ్యులమంతా వ్రాసి వారికి యివ్వడం జరిగింది కాని దురదృష్టవశాత్తూ మా జిల్లాను సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాగా ఈనాటి వరకు కూడా ప్రకటించలేదని మనవి చేస్తున్నాను. ఆనాడు వచ్చిన తర్వాత తిరిగి ఈ నెల 7, వ తేదీలలో రెవిన్యూమంత్రిగారు వచ్చారు. కొన్ని ప్రాంతాలు చూసారు. మొన్న 12 వ తేది నాడు ముఖ్యమంత్రిగారు వచ్చారు. మే 12, 13 వ తేదీలలో తుఫాను వచ్చి నష్టం సంభవించినప్పటి జూన్ 12 వరకు కూడా ముఖ్యమంత్రి మా జిల్లాకు రాకుండా వుండడం చూస్తే వారు ఏ విధంగా నిర్లక్ష్యంచేసారో వేరే వివరించవల సిన అవసరం లేదు. 23 నాడు గద్వాలకు వచ్చారు కాని తక్కిన ప్రాంతాలను చూడలేదు. అది కూడా అక్కడ అరగంట సేపువున్నారు. ఏవిధంగానైతే

ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వెళ్ళారో అదే విధంగా మహబూబ్‌నగర్‌కు ఎందుకు రాలేదు? మహబూబ్‌నగర్‌కు జరిగిన నష్టం తక్కువేమి కాదని చెపుతున్నాను. వేలాది గుడిసెలు, ఇండ్లు పోయాయి వేల కొలది పశువులు పోయాయి రోడ్లపై వెదుతుంటే దుర్వాసన వేస్తూ ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం లేని పరిస్థితి వుంది. ఏ ప్రకారంగా జరిగిందో రెవెన్యూమంత్రిగారు కూడా స్వయంగా చూసేవుంటారు జరిగిన ఆంస్యానికి మేము విచారించడంలేదు. కాని కనీసం యిప్పుడైనా ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇక ఇండ్ల కొరతల విషయం మీకు తెలిసిందే. ఈ విషయంలో మొట ఇష్యూ చేసిన జి.ఓ. లో అనేక రిస్ట్రిక్షన్స్ పెట్టారు. 100 రూపాయలకంటే ఎక్కువ ఇన్‌కం వుంటే లేక 40 రూపాయలకంటే ఎక్కువ రెవెన్యూ కడుతూవుంటే వారికి యివ్వడానికి వీలు లేదు అన్నారు ఈ విధంగా మొదలు వాళ్ళకు 50 రూపాయలు, 20, 30 ప్రకారంగా యివ్వడం జరిగింది. అక్కడ కొంత వర్క్ జరిగింది. తరువాత యిచ్చిన జి.ఓ. లో 150 రూ.లు 75 రూ.లు కూడా యివ్వాలని చెప్పారు ఇంకా లెక్క తేలకుండా వున్నటువంటి అనేక గ్రామాలలో యివ్వవలసివుంది ఇప్పుడు కొన్ని చోట్ల యిస్తున్నాను అదే విధంగా యివ్వాలని కోరుతున్నాను. ఈ విధంగా నష్టం సంభవించడం మహబూబ్‌నగర్ జిల్లా చరిత్రలోనే బహుశా మొదటిదని నేను మనవిచేశాను. జిల్లాలో వేలాది చెరువులు తెగిపోయాయి. ఒక్క నా కానిస్టిట్యుయెన్సిలోనే 150 కంటె ఎక్కువగా చెరువులు తెగిపోయాయి. ఇంత పెద్ద నష్టం ఊహించడానికి తరం కాదని మనవి చేస్తున్నాను. చెరువులు తెగిన వెంటనే భూములలోకి ఇసుక రావడం జరిగింది. అక్కడ వున్నటువంటి బావులు నామ రూపాలు లేకుండా పోయాయి. అయిల్ ఇంజన్లు ఎలక్ట్రిక్ మోటార్లు ఎక్కడ వున్నాయో ఇంతవరకు అంతు దొరకడం లేదు. ఇంతవరకు కూడా భూములు వ్యవసాయానికి యోగ్యం కానటువంటి పరిస్థితివుంది. రెండు సంవత్సరాలు కష్టపడితే కాని పంటలు పండటువంటి పరిస్థితి వుంది వాటి కోసం బుల్డోజర్సు పంపించమని అడిగితే పంపించలేదు. మీరు ఏదైనా సబ్సిడి యిస్తున్నారా అని అడుగుతున్నాను? ఇంతవరకు ఏ విధమైన లోన్సుగాని, సబ్సిడి గాని వారికి యివ్వడం జరగలేదు. పశువులు కూడా పోగొట్టుకొని రైతుల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. సన్నకారు రైతులు కానివ్వండి, పెద్ద రైతులు కానివ్వండి, వేలాది ఎద్దులు పోయాయి ఒక్కొక్క రైతువి 5,10 ఈ విధంగా పోయాయి. ఒక్కొక్కదాని మార్కెట్ విలువ ఈనాడు 1000 రూపాయలకంటె తక్కువగా లేదు. ఇట్లా వేలాది పశు నష్టం సంభవిస్తే వాటి కొరకు మీరేమి యిస్తున్నారని అడుగుతున్నాను, మీరు ఇచ్చే లోన్సే కాదు, ఆ లోన్సుతోపాటుగా మరికొంత సబ్సిడి కూడా డిక్లేర్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి. 10-50 a.m
రెవెన్యూశాఖ మంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను సబ్సిడి యివ్వకుండా లోన్ యిచ్చినట్లు ఉంటే లోన్ వాపస్ చేయకుండా ఉంటే యింటరెస్టు తీసుకుంటారు. ఇంటరెస్టు తొందరగా యివ్వలేకుండా ఉంటే పీనల్ యింటరెస్టు తీసుకుంటారు. ఈ విధమైన పరిస్థితి వున్నది. కనుక సబ్సిడి డిక్లేరు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఆదే విధంగా గొర్రెలు ఉన్నాయి.

గొర్రెల కాపరులు కూడ నా కాన్‌స్టిట్యుయన్సి కాకుండా యితర తాలూకాలలో వెళ్ళి చూశాము. అక్కడ చూసినప్పుడు హృదయవిదారకమైన పరిస్థితి వున్నది. ఒక్కొక్క గ్రామంలో నాలుగు వేలు అయిదు వేల గొర్రెలు పోయినాయి. పడుకొన్నవి పడుకొన్నట్లే చచ్చి పోయినాయి. చెరువులు తెగినప్పుడు కొట్టుకు పోయినాయి అవి కూడ అనేక బ్యాంక్స్ ద్వారా అప్పులు యిచ్చి యిప్పించినటువంటి గొర్రెలు. ఐ ఆర్.డి.పి., డి.పి.ఎ.పి. యిలాంటి స్కీమ్స్ నుండి డబ్బు యిప్పించాము. వారు నీవ నీడ లేకుండా నిర్వాసితులు అయ్యారు. పశువులకు సబ్సిడి యివ్వమని మనవి చేశాను. అదే విధంగా గొర్రెలకు కూడ సబ్సిడి యిస్తే బాగా ఉంటుంది. రైతులది మరీ హృదయ విదారకంగా వున్నది. మాకు యింకా టైమ్ యిచ్చి ఉంటే మా దగ్గర ఉన్నపరిస్థితులను క్షుణ్ణంగా తెలియ చెప్పుకొనే అవకాశం ఉండేది. దురదృష్టకరం. రెండు రోజులు యిచ్చినప్పటికి రాలేదు, ఇప్పుడైనా సమయం కల్పించారు. రైతుల విషయం మనవి చేస్తాను. ఇసుక మేటలుపెట్టినవి. ప్రభుత్వం వారు సత్వరం చర్యలు తీసుకొని సబ్సిడి రూపంలోగాని, లోన్ రూపంలో గాని వెంటనే సహాయ పడాలి. మా జిల్లాలో చరిత్రలో ఎన్నడు జరిగినటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరిగినాయి. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూమంత్రిగారు సత్వర చర్యలు తీసుకొని మా జిల్లా వాసులకు తోడ్పవలసిందిగా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :— جناب اسپیکرصاحب - حالیہ عرصہ میں آندھرا پردیش میں طوفان آیا اس کے پہلے بھی یہاں پر طوفان آیا تھا۔ میں اس سلسلہ میں چند تجاویز آپ کے سامنے رکھنا چاہتا ہوں - چونکہ مسلسل طوفان آتے جا رہے ہیں اور یہ بھی معلوم ہوا ہے کہ آئندہ (۲۰) برس تک اسی طرح کے طوفان آتے رہیں گے - یہ صحیح ہے کہ اس طوفان کا مقابلہ کرنے کے لئے بہت سے اقدامات کئے جا رہے ہیں - لیکن ضرورت اس بات کی ہے کہ ایک ٹھوس پروگرام کے تحت کام کیا جانا چاہئے تا کہ خاطر خواہ فائدہ پہنچ سکے - سنٹرل گورنمنٹ یا ریاستی حکومت کو چاہئے کہ وہ کوئی اتھاریٹی یا کمیشن بنائے تا کہ مستقبل میں ایسے طوفانوں کا موثر مقابلہ کرنے کے لئے مناسب تجاویز اور تدابیر اختیار کی جاسکیں - اور ہر سال جو تباہی اور بربادی ہوتی ہے اس کی روک تھام کے لئے مستقل حل نکالا جا سکے - طوفانوں کی زد میں جو لوگ ہیں اونہیں ان مقامات سے ہٹایا جائے - دوسری طرف آپ دیکھ رہے ہیں کہ طوفان صرف آندھرا کے علاقہ میں ہی تباہی کا باعث نہیں ہوا بلکہ اس کے اثرات محبوب نگر وغیرہ میں بھی ہوئے ہیں - وہاں بھی کافی نقصان ہوا شہر حیدر آباد میں بھی اس کے اثرات پڑے اور کئی پرانے مکانات گر گئے اور نقصان پہنچا ان تمام باتوں کے پیش نظر طوفانوں کا مقابلہ کرنے اور ایک مستقل حل نکالنے کے لئے ایک کمیٹی بنائی جائے تا کہ جو تباہی و بربادی ان مخصوص مقامات پر ہی نہیں بلکہ دوسرے مقامات پر بھی ہوتی ہے اس کی روک تھام کی جا سکے - میں آپ کا مشکور ہوں کہ آپ نے مجھے وقت دیا -

శ్రీ జి రామచంద్రరాజు (ఉండి):— అధ్యక్షా, ఈ గాలి వాన వచ్చే ముందు మేము అంతా హైదరాబాదులో వున్నాము. అయితే మా ప్రాంతానికి రాకుండా ఉంటే బాగా ఉండును అని మేము ఆలోచించాము. రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన విజిలెన్స్ సెల్ వారు అడుగుతూ ఉంటే ఎప్పటికప్పుడు చెపుతూ వచ్చారు. ఒంగోలు వరకు వచ్చినది అని. చివరకు ఆంధ్రప్రాంతంలో ఒక ప్రధానమైన ప్రాంతం మీద విశృంఖించింది. నిన్నటి నుంచి సభ్యులయొక్క విమర్శలు ప్రశంసలు వింటున్నాను. ఒక్కటి మాత్రం ప్రపంచ సత్యం తెలుసుకోవాలని కోరుతున్నాను, ప్రకృతి వైపరీత్యాలను అదుపులో పెట్టగలిగే విజ్ఞానం యివ్వాళ మానవ సమాజంలో రాలేదు అనే సత్యాన్ని ఒప్పుకోవాలి. వచ్చినప్పుడు రాకుండా అరికట్టే శక్తి, విజ్ఞానం లేదు. అతీతమైన ప్రకృతి వైపరీత్యాలు నాశనం చేస్తున్నాయి. మానవునితో పోటీ చేస్తున్నాయి. దురదృష్ట వశాత్తు డెమొక్రసీ అనుకొనే మనం యింకా మెచూర్ కాకుండా విమర్శించుకునే పరిస్థితిలో ఉన్నాము. అయితే గాలి వాన ప్రాంతీయతత్వం ఏమి లేకుండా అది తుడిచి పెట్టినప్పుడు అన్ని పార్టీల వారు పోయారు. అన్ని పార్టీల వారి యిల్లు పోయినాయి. నేను అక్కడకు వెళ్లాను నేను వెళ్ళి ఓబుల రెడ్డిగారిని పట్టుకోవాలంటే నాకు మూడు రోజులు పట్టింది. ఓబులరెడ్డిగారు పూల సుబ్బయ్యగారు కలిసి ఈ ప్రాంతంలో పర్యటన చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తారు అనే సత్యాన్ని గ్రహించారు. దురదృష్టవశాత్తు దానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నది. మా జిల్లాలో తమలపాకు తోటలు పోయినాయి. 30 వేలు ఎకరాలు ఉప్పు కొఠారులు పోయినాయి. రమారమి కొన్ని కోట్ల రూపాయిలు పోయినాయి. అయితే ఎవరూ చావలేదు. చచ్చి పడి ఉండి చెయ్యి తెగిన మనుష్యులను చూడడం మానవుని యొక్క ధర్మం చెయ్యి పోయి కాళ్లు పోయిన చోట్ల పర్యటించాలి. కొద్ది కొద్దిగా పోయింది. శ్రీనివాసుల రెడ్డిగారు వెంకటగిరి రాలేదని భీమవరం రాలేదని అనుకోవడం దురదృష్టకరం. ఎక్కడైతే ఎక్కువ చచ్చిపోయారో ఆ ప్రాంతంలో ముందు పర్యటన చేశారు. నేను ప్రతి నిముషం కూడ గవర్నమెంట్ వారిని అడిగాను. వారు వాల్ స్ట్రాటజీ ప్రకారంగా చుట్టూ వల వేసినట్లుగా అధికారులు, అనధికారులు ప్రభుత్వంవారు అన్ని పార్టీల వారు తమ శక్తికి మించి ఈ గాలి వాన విషయంలో ఎప్పుడూ జరగనంత ఉపకారం, సహాయం చేశారు. ఇది ప్రపంచ సత్యం. మధ్యలో వచ్చి మాతో కలిసిన వారి యొక్క విమర్శ. ప్రతిపక్షాల నుంచి వచ్చిన విమర్శకు మనం గురి కాకూడదు. ఒకే ఒక విషయం చెబుతున్నాను. శ్రీనివాసుల రెడ్డిగారు చెప్పారు చాలసంతోషం. కాంట్రాక్టర్స్ విషయం. ఇక్కడున్నటువంటి ఎమ్. ఎల్. ఎ. లలో వారి బంధువులలో ఎంతమంది కాంట్రాక్టర్స్ ఉన్నారు. ఎన్నెన్ని కాంట్రాక్టులు చేశారు? దానిని నిర్ణయించి పేర్లు తయారు చేయడానికి ఏకపక్ష ప్రతినిధిగా నన్ను అసెంబ్లిలో స్పీకర్ గారిని పంపించమని కోరుతున్నాను. శ్రీనివాసులు రెడ్డిగారు యింకొకటి చెప్పారు.

శ్రీ గౌతు లచ్చన్న:— మాకు అభ్యంతరం లేదు.

శ్రీ జి. రామచంద్రరాజు:— సర్దార్జీ బైరియే. వారియొక్క వెంకటగిరి జనమంతా దుఃఖించి బాధపడి ఏమి జరగలేదని ప్రజా సందోహం ఏక పక్షంగా

విమర్శించడమే కాకుండా దుఃఖిస్తారు అన్నారు. శ్రీనివాసులు రెడ్డిగారు చరిత్ర పురుషుడు. కాబట్టి ఇక్కడ రాజీనామా యిచ్చి ఈ ప్రభుత్వం వారు చేసిన తప్పులను అక్కడ పరీక్షగా పెట్టి ఆ పరిస్థితులలో ఉండి ఆ విపరీతమైన విమర్శకు గురి ఆయిన ప్రభుత్వానికి పాఠం చెప్పాలంటే శ్రీనివాసులు రెడ్డిగారు రాజీనామా యిచ్చి మళ్ళీ ఎన్నుకోబడాలి అదే ప్రజల తీర్పు. అదే బహిరంగ విచారణ మనది కాదు. ప్రజల తీర్పు సుప్రీమ్. ఇండియాలో సుప్రీమ్ కోర్టు కంటే ప్రజల తీర్పు సుప్రీం. ఎక్కడైతే ఆ ప్రభుత్వం అన్యాయం చేశారో అక్కడ రాజీనామా చేసి ఆ సుప్రీం ప్రజల యొక్క తీర్పును హిరోయిజమ్‌గా స్వీకరించమని చెబుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— నేను రాజీనామా చేస్తాను. ఏ పార్టీ తరఫున కాకుండా యిండిపెండెంట్‌గా నేను రెవెన్యూ మంత్రిగారు వెంకటగిరిలో పోటీచేస్తాము. నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏ పార్టీ తరఫున కాకుండా సవాల్ చేస్తున్నాను. కేవలం సైక్లోన్ యిస్యూ మీద యిద్దరం పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము ఒప్పుకుంటారా రామచంద్రరాజుగారు?

Mr. Deputy Speaker:—Challenges and counter-challenges are not equired here. You suggest something to the Government so that they will be able to improve It does not help you.

(Interruptions)

Nothing will go on record please. No You cannot throw any chalange or counter-challenge Nothing will go on record.

(ఇంటరప్షన్స్)

11-00 a. m. శ్రీ గౌతు లచ్చన్న:—వీరిద్దరూ రాజీనామా ఇవ్వకపోతే, రామచంద్ర రాజుగారు యిస్తారేమోనని నా భయం.

శ్రీ ఆర్. చెంగారెడ్డి(నగరి):—అధ్యక్షా, కోస్తాజిల్లాలలో తుఫాను మళ్ళీ దెబ్బతీసిందనే విషయం అందరికి తెలుసు దీనికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నదో మనం పత్రికలలో చూశాము. 12, 13 తేదీలలో ముఖ్య మంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు యిక్కడ సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో తగు నిర్ణయాలు తీసుకుని, ఆయా ప్రాంతాలకు పెద్ద అధికారులను తరలించి, ఎవాక్యుయేట్ చేయించడంలోను, అవసరమయిన తక్షణచర్యలు తీసుకోవడంలోను ఎటువంటి ఆలస్యం లేకుండా ఎంతో అప్రమత్తంగా సహాయచర్యలన్నీ తీసుకోవడం జరిగిందని మనవిజేస్తున్నాను. దానికి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుండి, మద్రాసు నగర ప్రజల వరకు అంతా మన ప్రభుత్వాన్ని మెచ్చుకున్నారు. అయితే, ప్రతిపక్ష సభ్యులుగాని, యీ పార్టీ సభ్యులుగాని దీనిపై విమర్శచేయడం చాలా విచారకరమైన విషయం ఇటీవల మన ప్రాంతంలో యిటువంటి తుఫాను బీభత్సం రెండు మూడు సార్లు వచ్చింది. ముఖ్యమంత్రిగారు నేరుగా వరద ప్రాంతాలు పర్యటించడం విషయం కూడా విమర్శించడం జరిగింది. 1977 లో వెంగళరావుగారు, రాజమల్లుగారు అప్పుడు ఢిల్లీలో వుంటే వారు పర్యటించలేదని, సహాయ చర్యలు వెంటనే తీసుకోలేదని విమర్శించడం జరిగింది. ఈమారు ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు హెలికాప్టర్లో, ఎయిర్ ఫోర్స్

విమానంలో పర్యటించినప్పుడు, వారెందుకు పర్యటించారు? ఇంత డబ్బు ఎందుకు ఖర్చుపెట్టారు? అని ఇప్పుడు విమర్శిస్తున్నారు. దానికి వారే సమాధానం చెబితే బాగుంటుంది. నేను మద్రాసులో ముఖ్యమంత్రిగారిని కలుసుకొన్నప్పుడు వారు ఈ ప్రాంతానికి రావాలని ఎంతో ప్రయత్నించారు. హెలికాప్టర్ లేక ఎంతో సేపు ఆయన వుండిపోవలసి వచ్చింది. అప్పుడు మద్రాసు ప్రజలు వారిని ఎంతో అభినందించారు, నేను కూడా ఆశ్చర్యపోయాను, అటువంటి తుఫాను భీభత్సంలో ఎప్పుడూ, ఏ ముఖ్యమంత్రి తిరుగని పర్యటన మన ముఖ్యమంత్రిగారు చేస్తున్నా వారిని విమర్శించడం చాలా దురదృష్టకరం. అసలు విమర్శించడం కోసమే యీ అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారేమోననే అనుమానం నాకు వస్తున్నది. సరియైన సూచనలు యిచ్చి యింకా ఏమేమి సహాయ చర్యలు తీసుకోవాలో కోరితే బాగుంటుంది. 16 వ తేదీన ముఖ్యమంత్రిగారితో లచ్చన్నగారు కూడా వెళ్ళినప్పుడు నేను కూడ మాట్లాడాను, మీరు కూడా చూడవస్తున్నారు, మళ్ళీ అసెంబ్లీలో విమర్శించడం గాక, ఇప్పుడు అభినందిస్తున్నట్లే అప్పుడు కూడా చెప్పవలసి వుంటుందని, వారు అన్నారు. ఎప్పుడు హెలికాప్టర్లో పోతున్నారు అంటున్నారు మన లచ్చన్నగారు.

కేంద్రమంత్రి బర్నాలా గారు చిత్తూరుకు వచ్చారు. చిత్తూరులో తుఫాను లేదు. ఆ ప్రాంతంలో కూడా హెలికాప్టర్లో పోవలసి వచ్చింది. తుఫాను భీభత్సానికి గురైన ప్రజలు బాధపడుతుంటే, వారికి ఎట్లా సహాయచర్యలు తీసుకోవాలో ప్రయత్నిస్తుంటే దీనికి ఎందుకు డబ్బు ఖర్చు పెడుతున్నారని సభ్యులు విమర్శించడం చాలా విచారకరమైన విషయం. మొన్న, నిన్న మిత్రులు మాట్లాడిన మాటలు వింటుంటే చాలా విచారం కలుగుతున్నది. కేవలం వ్యక్తిగత ద్వేషంతో, వారికి వచ్చిన అభినందనలు చూడలేక, కన్నుకుట్టి, యీవిధంగా మాట్లాడి, వారి పరపతి తగ్గించడానికి ప్రయత్నించడం జరిగినట్లు అనిపిస్తున్నది. ఇటువంటి అపోహలు కల్పించడం, ఆరోపణలు చేయడం కాక నేరుగా మంచి సూచనలు, నిర్దుష్టమైన సూచనలు యిస్తే మంచిది. ప్రతిపక్షం వారు ఇకమీదట అటువంటి సూచనలు యిస్తారని ఆశిస్తున్నాను. చిత్తూరు తాలూకా, సత్యవేడు తాలూకా ఆయా తాలూకాలలో కూడ గాలి, తుఫాను వ్యాపించింది. మా కలెక్టరు రిపోర్టు పంపినారు. ముఖ్యమంత్రిగారు అక్కడికి రాలేదని నేను బాధపడటం లేదు. ఆ రిపోర్టు చూసి, అక్కడ కూడ సహాయం చెయ్యాలని కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, మే 11,12,13,14 తేదీలలో జరిగిన తుఫాను భీభత్సం — యిది 11వ తేది అర్ధరాత్రిపూట నెల్లూరు సమీపములో ప్రారంభించి, 14వ తేది ఉదయం 8 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా వరకు యీ తుఫాను పర్యటించిన విషయం ప్రభుత్వం వారు తయారుచేసిన మాప్ వల్ల కూడ రుజువవుతున్నది. చరిత్రలో, నాకు తెలిసినంతవరకు, ఇది వరకు, తుఫాను అనేది వస్తే కొన్ని గంటలలో, ఒక పూటో వుండేది. ఒక రోజు వుండడం కూడ, నాకు తెలియదు. ఇది మూడురోజులపాటు మన ఆంధ్రదేశంపై దండయాత్ర

చేసింది. ఈ దండయాత్ర వలన చాలా భీభత్సపరిస్థితి ఏర్పడింది. '77 నవంబరులో వచ్చిన తుఫాను భీభత్సం కొన్ని తాలూకాలకు పరిమితమైనది కాని, యిది సుమారుగా 11 జిల్లాలకు వ్యాపించినది. ఈ రిపోర్టులో మాత్రం విశాఖ జిల్లా ఎలమంచిలి కోస్తాలో జరిగిన నష్టం గురించి మాత్రం ఉదహరించబడ లేదు. అక్కడ కూడ డామేజ్ జరిగినది. మొత్తం 11 జిల్లాలను చూసినప్పుడు దెబ్బ తిన్న ప్రాంతాలలో పెద్దవి, చిన్నవి, అని చూసినప్పుడు పెద్ద వాటికి ప్రాముఖ్యత యివ్వడం, చిన్న ప్రమాదాలను దృష్టిలోకి తీసుకోకపోవడం మానవ సహజం. కాని పెద్ద ప్రమాదాలు జరిగిన చోట మాదిరిగానే, చిన్న ప్రమాదాలు జరిగినచోట కూడ సహాయ కార్యక్రమాలు చేయడం ప్రభుత్వం యొక్క విద్యుక్తధర్మం. ఈ ధర్మాన్ని నిర్వర్తించడంలో మాత్రం అది యీ ప్రభుత్వ విధానంలో లోపించింది. పెద్ద ప్రమాదాలు జరిగినచోట్ల చేసిన తరువాత చిన్న ప్రమాదాలు జరిగిన వాటి గురించి చేస్తామంటే యీ లోపల వారు బ్రతికివుండేట్లు కూడ చూడవలసి వుంది అందువలన, యీ విధమైన ధోరణిని సరిజేసుకోవలసి వుంది నష్టం ఎక్కువ ప్రాంతంలో జరగవచ్చు, తక్కువ ప్రాంతంలో జరగవచ్చు, ఎక్కడ జరిగినా నష్టం నష్టమే. అందుచేత, అటువంటి వ్యత్యాసం చూపించడం మాత్రం సరియైన పద్ధతి కాదు కడప జిల్లాలో మూడు తాలూకాలలో నష్టం జరిగింది అక్కడ ఆకు తోటలు,అరటి తోటలు బాగా దెబ్బ తిన్నాయి. నంద్యాల నుంచి మహానంది వరకు బుక్కాపురం ఓమ్నాపురం రోడ్డుపై నేను ప్రయాణం చేస్తూ ఆకుతోటలకు. అరటి తోటలకు జరిగిన నష్టాన్ని చూశాను. వీటికి సంబంధించి ప్రభుత్వం ఏమి సహాయం చేసింది? అందుచేత యీ తుఫాను సహాయక చర్యల గురించి జరిగిన ప్రచారం, ప్రకటనలు జరిగినంతగా ఆచరణలో సహాయ కార్యక్రమాలు జరగలేదని మనవిచేస్తున్నాను. 22 తేదీన మహబూబ్‌నగర్ జిల్లా, 26న కడప జిల్లా, 27న కర్నూలు జిల్లాలకు నేను వెళ్లాను, అక్కడ సోలెడు బియ్యం కూడా ఇవ్వలేదు. వి.ఐ.పి. వస్తున్నారని హడావుడిగా ఫొటోలు తియ్యడం ప్రచారంతప్ప మరేమి లేదు మారుమూలగ్రామాలను పట్టించుకోవడంలేదు. ఇళ్ల విషయంలో పూర్తి డామేజ్ అయితే రు. 150, పార్టలీ అయితే రు. 75 అన్నారు. దీనిలో 25 రు.లు కూడా అందని పరిస్థితి సందర్భాలు చాలా వున్నాయి; ఇప్పుడు ఎంతవరకు ఇచ్చారో తెలియదు. మీరు వేస్తున్న కమిటీలు వెళ్ళి పరిశీలన చేసి మీ దృష్టికి తీసుకురావాలంటే తీసుకువస్తారు. రాజకీయంగా
11-10 a.m ఆలోచన చేస్తున్నవారెవరైనా రాజకీయం చేస్తున్నారని చెప్పుకోవాలి కాని రాజకీయ దృక్పథం ఈ సందర్భంలో వర్తింపచేయడం అనేది అంతకంటె నీచమైనది, సంకుచితమైనది మరొకటి ఉండదని చెప్పవలసి ఉంది. రాజకీయాలు అనుసరించకూడదంటూ రాజకీయాలు తీసుకురావడం అంతకంటె నీచాతినీచమని చెప్పక తప్పదు. పార్టీ రాజకీయాలు చొప్పించకూడదంటూ తమ పార్టీ రాజకీయాలు చొప్పించడం అంతకంటె నీచమైనది. మూడున్నర రోజులు జరిగిన బ్రహ్మాండమైన తుఫాను. పశువాడు లతల పశువులు, గొర్రెలు వగైరా నష్టం. ఇక్కడ లెక్కలు ఇచ్చారు. వాటిలోనికి నేను పోను. ప్రభుత్వం తమ రిపోర్టులో ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా నచ్చచెప్పి నిపుణులను

ప్రత్యేకంగా రాబించి ఇటువంటి ప్రమాదాలు ఇకముందు రాకుండా చేయడానికి అవకాశాలు శాస్త్రీయంగా ఉన్నాయా లేదా, లేకపోతే వాటిని తగ్గించే అవకాశాలైనా ఉన్నాయా లేదా అనేది చూడాలి. బంగాళాఖాతం నుంచి ఇటువంటి తుఫానులు వస్తున్నాయి. ఇండియా గురి అవుతున్నంతగా తుఫాను ఛీ: త్యానికి ఏదేశం గురి అవుతున్నట్లు లేదు. బెంగాలు నుంచి రామేశ్వరం వరకు ప్రతి సంవత్సరం ఎక్కడనో ఒకచోట తుఫాను వచ్చి కోట్లాది రూపాయలు ఆస్థి నష్టం ప్రాణ నష్టం జరుగుతుంది. దీనిని గురించి ప్రత్యేకమైన పరిశోధన చేసే అవకాశం గురించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించి చర్య తీసుకోవలసి ఉంది. ఇటువంటి సందర్భంలో రిలీఫ్ కార్యక్రమాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారి వారి దృక్పథాన్ని బట్టి జరిపిస్తున్నారు తప్ప ఒక శాస్త్రీయమైన పద్ధతి లేదు. శాస్త్రీయమైన పద్ధతి ప్రకారమైతే మనిషి బ్రతకడానికే లేదు ఎప్పుడో బ్రిటిషు సామ్రాజ్యం కాలంనాటి ఫామిన్ కోడ్ ప్రకారం చేయాలి. అదే ఇప్పటికీ ఉంది. దానిని మారుస్తాం అంటూంటారు. ప్రమాదం బపోగానే మరచిపోతున్నారు. దానిని పునఃపరిశీలన చేసి ఈనాడు ఇస్తున్న సహాయకార్య క్రమాలకు అనుగుణంగా సవరించడానికి ఎందుకు పూనుకోరో తెలియదు. ఇంకా ప్రమాదం పోలేదు. అక్టోబరు, నవంబరు నెలలు ముందున్నాయి. ప్రమాదం ఎక్కడ కొడుతుందో తెలియదు. ఫామిన్‌కోడ్ పునఃపరిశీలన చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కాటిల్ ఇన్‌స్యూరెన్స్, క్రాప్ ఇన్‌స్యూరెన్స్ స్కీముల గురించి చాలా కాలంగా, స్వరాజ్యం రాకముందునుంచి, ఆందోళన ఉంది. అవి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరుగవలసిన సమస్యలు. జనతా ఉన్నా ఇందిరా కాంగ్రెసు ఉన్నా, ఏ పార్టీ అధికారంలో ఉన్నా, వారి బాధ్యతలను వారు నిర్వర్తించాలి ఇటువంటి ప్రమాదాలు ప్రతి సంవత్సరం వస్తున్నాయి. వాటివల్ల దెబ్బతింటున్న ప్రజలను ఏ విధంగా రక్షించుకోగలము. శాశ్వత రక్షణ ఇచ్చే కార్యక్రమాలు ఆలోచించాలి. ఆలోచిస్తామని చెబుతుంటారు. ఆ సమయం బపోతే ఆలోచించడం ఉండదు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఆలోచించి కాని, రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉన్నంతవరకు కాని, కాటిల్ క్రాప్ ఇన్‌స్యూరెన్స్ తప్పనిసరిగా వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు అందజేసిన నోటులో స్మాల్, మార్జినల్ పార్మర్సుకు సబ్సిడీ గురించి ఆలోచిస్తున్నాం అన్నారు. దీనికి జనరల్ ప్రిన్సిపల్స్ ఇవన్ని యేట్ చేయవలసి వుంది. లాండ్‌సీలింగు చట్టాన్నే దృష్టిలో పెట్టుకుంటే టెక్నికల్‌గా భూస్వామి అన్న వాడెవడూ బ్రతికి వుండడానికి లేదు. కాని భూమి అట్లాగే వుంది. భూస్వాములు అట్లాగే ఉన్నారు. వారు చచ్చిపోలేదు. లీగల్‌గా భూస్వామి కాదు, నాలుగుసార్లు భూసంస్కరణలు, సీలింగు చట్టాలు ప్రభుత్వం తీసుకువచ్చిన తరువాత ఎవరి సీలింగులు వారివద్దనే ఉన్నాయి. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ రాష్ట్రాన్ని పాలించి చట్టాలుచేసి ఈ రకంగా సీల్ చేసేసాయి. ఇది కాంగ్రెసు ప్రభుత్వం కాదు, కాంగ్రెసు–ఐ అనవచ్చు. రేపు కాంగ్రెసు–డి కాదనే నమ్మకంలేదు. సర్వం పోగొట్టుకున్న రైతుకు పునరావాస కార్యక్రమం చేయవలసిందే

కె. ఓట్రగుంట గ్రామం నాకు తెలియదు కాని లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ఆసామి ప్రభుత్వం పంచిన 10 కేజీల బియ్యం తీసుకు వెడితేనే కాని వంట చేసుకో లేని స్థితి వచ్చిందని మంత్రిగారు కాదంటారా? మంత్రిగారు స్వయంగా చెప్పారు. అటువంటి వారికి సహాయం చేయవలసిన ధర్మం మీకు లేదా? సామాన్యమైన హరిజన, గిరిజన పేదలకు గుడిసెలు పోగొట్టుకున్న వారికి శాశ్వత నివాసాలు కల్పిస్తాం అంటున్నారు మంచిది. లక్ష ఇండ్లు కట్టబోతున్నాం అన్నారు. ఒక్కొక్కటి రూ. 2500 లు అన్నారు. ఇది అమలులోనికి వస్తుందని నమ్ముతారా? జనార్ధనరెడ్డిగారు గుండెమీద చేయి వేసుకుని చెప్పగలరా? నాలుగు స్తంభాలు, స్లాబ్, దీనికి రూ. 2500 లు. చాలా సంతోషం. ఈ విధంగా మెస్మరిజం చేసి వారందరికి స్థావరం కల్పిస్తే అంతకంటె క్రెడిట్ ఏమి ఉంది? చంద్రలోకాన్ని పరిపాలించే అవకాశం కూడా వస్తుంది. ఎందుకు మిమ్మల్ని మీరు డిసీవ్ చేసుకుంటారు? సాధ్యం కాదని నా వినయ పూర్వకమైన మనవి. మీరు అనుకున్నది, శాశ్వత ప్రాతిపదికపై కట్టాలంటే రూ. 6000 లకు తక్కువ కాదు. ఒక ప్రక్క ఇంజనీర్లే కాదంటారు. మరొక ప్రక్క ఇంజనీర్ల చేత కట్టిస్తాం, దానికి ఎస్టిమేట్లు తయారు చేయమంటారు. రూ. 2500 లకు సరిపోయేట్లు ఎస్టిమేట్లు తయారు చేయమంటారు. వారు తయారు చేస్తారు. వారికేమి పోయింది? రూ. 1.500 లకు కావాలంటే దానికే తయారు చేస్తారు. అమలు కాని దానిని గురించి ఎక్కువగా ప్రచారం చేయడం, ప్రకటనలు చేయడం మంచిది కాదు. మీకే నష్టం వాగ్దానం చేసినప్పుడు ఎవరైనా సంతోషిస్తారు. అది అమలు కానప్పుడు మనుష్యులు ఎట్లా ఆలోచిస్తారో మీకూ తెలుసు. అసలు లాఠీ ఛార్జి జరుపవలసిన పరిస్థితి రిలీఫ్ కార్యక్రమంలో ఎందుకు రావాలి? ఆత్మ పరిశీలన చేసుకోండి. మీ మీద గిట్టక ఎవరైనా ప్రోత్సహించవచ్చును. మీరు చెప్పిన మాటను అమలు చేస్తున్నప్పుడు ఎవరో దౌర్భాగ్యుడు వచ్చి కడుపుమండి రెచ్చగొడితే దానిని విని మిమ్మల్ని అవమానపరుస్తాడు అనుకోనక్కరలేదు. ఫాల్స్ ప్రిస్టేజికై ప్రాకులాడడం తప్పు. ప్రభుత్వానికి ఉండే ఆదాయం బట్టి ఆలోచించండి. ఎవరికే సహాయం అంద చేసినప్పటికి జనార్దన రెడ్డి గారి తాత సొమ్ము కాదు, చెన్నారెడ్డి గారి అబ్బ సొమ్ము కాదు. నాలుగున్నర కోట్ల ప్రజల సొమ్ము. అప్పులు చేస్తే అది తీరకుండానే మన ప్రవధి పూర్తి అవుతుంది. ఎవరు అధికారంలోనికి వచ్చినప్పటికి చేసిన అప్పు అట్లాగే ఉంటుంది. అందువల్ల చేయగలిగింది చెప్పండి. చెప్పింది చేయండి. అప్పుడు మీకు క్రెడిట్. ప్రభుత్వంలో ఉన్న వారు కాని బైట ఉన్న వారు కాని ఈ పక్షో ఆ పక్షో చెబితే, కడుపు మండి మాట్లాడితే వినే వెర్రివాళ్ళెవరూ లేరు. వారే వెర్రివారవుతారు. మీకేమి నష్టం? ఎవరో రెచ్చగొట్టారు కడుపు మండి అనే పద్ధతిలో చూడవద్దు. వాస్తవమైన దృష్టిలో వ్యవహారం చేయాలి. ఎక్స్-గ్రేషియా విషయంలో పూర్తిగా డామేజ్‌డ్, పార్టిలీ డామేజ్‌డ్ అని పెట్టారు. ఈ లెక్కలన్ని ఏ చిరుగు పుడు వ్రాస్తాడు. నేను అధికారంలో ఉంటే, మంత్రిగానో, చేర్మెన్ గానో ఉంటే, తహసిల్దారును పిలిచి ఎవరో ఎల్లన్న మీతో వస్తాడు, వారు చెప్పినట్లు రిపోర్టు వ్రాయమంటే తహసిల్దారు ఏమి చేస్తాడు? వాడు చెప్పినట్లు వ్రాయకపోతే బ్రతికి ఉండగలడా? ఇందులో రాజకీయాలు లేవని అంటారా? కంటికి కనపడవు. చాలా చోట్ల మీరు ఇచ్చిన

హామీలు అమలు కాలేదు. మారు మూల గ్రామాలలో అమలు కాలేదు బస్తీలలో మీరు ఇచ్చినా ఇవ్వకపోయినా మీ ఇండ్ల మీద బడి చొరబడి తీసుకుపోయే ప్రజలున్నారు. తీసుకుంటున్నారు, మీరు చేతులెత్తి చూస్తున్నారు. జబర్దస్తీ అన్ని చోట్లా జరుగుతోంది.

11-20 am

రు. 250 లు సహాయం అందించడానికి ఎందుకు ఆలోచించరు ? ఒకచోట గుడిసె పోయినవారు వుంటారు, మిద్దె పోయినవారు వుంటారు. అద్దె కొంపలలో వున్నవారు వుండరా? వారి ఆస్తి ఎంత పోయి వుంటుంది ? టెనెంట్స్ గురించి ఏమి చెప్పారు ? ఒక మాట అయినా వుందా ? నూటికి నూరుమంది 10, 20, 50 సెంట్ల చొప్పున కౌలుకు తీసుకుని ఆకు తోటలు వేసుకొంటున్నారు. వారికిచ్చిన సహాయం ఏమిటి ? వారు నష్టపోలేదా ? సెంటుకు రు. 1000 లు పెట్టుబడి పెడతారు. దానిపైన 20,000 వరకు పంట వస్తుంది. అంతా పోగొట్టుకున్నారు. వారికేమైనా సహాయం అందచేస్తారా ? దీన్నిగురించి మంత్రిగారు సమాధానములో చెప్పాలి. అప్పులు తెచ్చి అరటి తోటలు. ఆకు తోటలు వేసి నష్టపోయిన వారికి ఏమైనా సహాయం చేస్తారా ? చేపలవారిగురించి దీనిలో ఒక జి.ఓ వుంది. వీవర్ సెక్షన్స్ గురించి జి.ఓ. వుంది. ఎటువంటివో ఆలోచించండి.

'As a measure of relief and rehabilitation to the Village Artisans affected during the Cyclone in May, 1979, the Government accord sanction initially for a sum of Rs. 10,00,000 as a grant to the Backward Class Corporation. towards subsidy to be granted to the affected artisans over and above the margin money and other subsidies if any, given by the Corporation or other institutions subject to a maximum of Rs. 200 in each case....'' అని వ్రాసి వున్నారు, దీనిలో 14 కేటగరీస్ యిచ్చారు. ఈ ఆర్టిజాన్స్‌కి వారిచ్చిన మొత్తము 10 లక్షలు. దానిని 200 చేత భాగిస్తే 500 కుటుంబాలవారేనా నష్టపోయింది ? చెబుతున్న దానికి చేస్తున్నదానికి కొంచమైన దగ్గరగా వుండాలి.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— అది ఫస్ట్ రిలీజ్.

శ్రీ గౌతు లచ్చన్న :— ఎంతమందికి యిస్తారు అది ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి : — నిన్న మరల వీవర్స్‌కి 50 లక్షలు యిచ్చాం

శ్రీ గౌతు లచ్చన్న :— టాపర్స్‌కి ఎంత యిచ్చారు ? ఎంతెంత పోయింది రిపోర్టు అడిగాం. ఏమీ కలెక్టు చేయకండి అని చెప్పాం అన్నారు. తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాల టాపర్స్ వచ్చి ఎక్సైజ్ డ్యూటీస్ వసూళ్లకు నోటీసులు యిచ్చి జప్తులు చేస్తామని అంటున్నారని అన్నారు. ఇక్కడ ఎక్సైజ్ మంత్రిగారు లేరు.

శ్రీ పి. గంగారెడ్డి :— నేను యిక్కడ వున్నాను సర్.

శ్రీ గౌతు లచ్చన్న : — ఏది నిజమని నమ్మమంటారు ? ప్రభుత్వం యిచ్చిన ఆదేశాలు కమ్యూనికేట్ కావాలి. కమ్యూనికేట్ కాకుండా స్టేటుమెంట్ యిస్తే పని జరగదు. తుఫానుతాకిడి తగిలిన చెట్లు విరగకపోయినా కల్లు గీసే అవకాశం

వుంటుందా ? వారు మాత్రం మనుష్యులు కాదా ? 14 కేటగరీస్ పెట్టారు. వీవర్స్‌కి 50 లక్షలు యిచ్చామన్నారు. ఒక్క చీరాల ఏరియాలోనే ఎన్ని వేల కుటుంబాలు వున్నాయి ? వారిలో కూడ అద్దెలకు వున్నవారు వున్నారు.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :— జై పాల్ రెడ్డిగారు చెబుతూ బ్లడ్ ప్రెషర్ వుందేమో డాక్టరుకు చూపించాలని అన్నారు. సరోజనీ దేవి హాస్పిటల్‌కి పంపించి లచ్చన్నగారికి కళ్లు టెస్ట్ చేయిస్తే బాగుంటుందేమో? ఎక్సైజ్‌మంత్రి గారు ఇక్కడ వుండగానే లేరు అంటున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :— ఇటువంటి సందర్భము వచ్చినపుడు మిత్రునికి కంటి వైద్యునికి చూపించుకోనే అలవాటు వుందా ?

Mr. Deputy Speaker :- Excise Minister or any other Member should occupy his seat, so that members will know of his presence.

శ్రీ గౌతు లచ్చన్న :— కంటికి కనపడకపోయినా డాక్టరుదగ్గరకు వెళ్లే అలవాటు వారు ఎపుడు చేసుకొన్నారో తెలియదు. డాక్టరు దగ్గరకు వెళ్లకుండానే నేను మందు యిస్తాను నా దగ్గరకు వారు వస్తే.

రిక్లమేషన్‌గురించి స్పష్టముగా చెప్పలేదు. అది పెద్ద సమస్య. కనిగిరి కందుకూరు, మార్కాపూరు తాలూకాలకు వెళ్లినపుడు చూశాం. 4 సెలపళ్లు ఏకమయినాయి. గోదావరినదివలె పొంగిపోయింది. ఎక్కువ విస్తీర్ణము యిసక మేటను చూడాలంటే ఆ తాలూకాలకు వెళ్లితే కనిపిస్తుంది. ఆ విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? అక్కడ సన్నకారు, మార్జినల్ ఫార్మర్స్‌కంటె మించినవారు వుంటారో లేదో తెలియదు. రిక్లమేషన్‌గురించి నాకు దీనిలో కన్పించలేదు. నేను చదువుకొనడములో లోపమో ఏమో తెలియదు. అటువంటి లోపము వుంటే మంత్రిగారు సరిదిద్దవచ్చు. జరిగిన నష్టానికి పూర్తి పరిహారము యివ్వాలని కోరడము లేదు. ప్రకృతి వైపరీత్యమువల్ల నష్టపోయినవారికి సహాయం యిచ్చేటపుడు ఎన్నిరకాల నష్టము కల్గినదో చూసి సహాయం చేయడం మామూలు. ఆ ధర్మాన్ని పాటించ వలసిన అవసరం వుంది. అఖిలపక్ష కమిటీలను గురించి చాలమంది చెప్పారు. 8 స్టేజిలలో కమిటీలను పెట్టారు. రిలీఫ్ కార్యక్రమాలను సరిగా అమలుచేయడానికి గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటుచేయాలి. స్టేటు లెవల్ కమిటీ వుంటుంది. పని అంతా అయిన 2 నెలల తరువాత అదంతా చేశామని చెప్పుకొనడానికి స్టేటు లెవెల్ కమిటీ పనికివస్తుంది తప్ప అంతకంటె ఏమీ చేయదు. అన్ని పక్షాలతో కూడిన సహాయ కమిటీలు గ్రామ స్థాయినుంచి వుండడం అవసరం. దానిలో ఏమి నష్టం వుంది? ఎంతో జాగుచేసి తాలూకా కమిటి వరకు వుండవచ్చు అన్నారు. జి.ఓ. ప్రకారము జరుగుతున్నదా లేదా అని పరిశీలన చేసే అధికారం సహాయ కమిటీలకు లేకపోతే దానివల్ల ఏమి పని జరుగుతుంది ? ఆ భాగం తప్పకుండా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. లచ్చన్నగారు హెలికాప్టర్‌లో వెళ్ళలేదా అంటే వెళ్ళడం అవసరం కాబట్టి వెళ్లాను. హెలికాప్టర్‌లో వెళ్ళారని విమర్శి స్తున్నారని అన్నారు. ఎవరు విమర్శిస్తున్నారో అర్థం కాలేదు. వెళ్ళి చూసి

నపుడు చేసే విషయాలు ఆలోచించి సరిగా అందేటట్లు చేయాలి. చెంగారెడ్డిగారు మాట్లాడుతూ లచ్చన్నగారు వెళ్ళారుకదా ఏమి చెబుతారుఅంటే చెప్పింది వినాలని మనవి చేస్తున్నాను. ఇక మనవిచేసేది నేను ఎవరితో వెళ్ళానో వారి మాట తప్ప మరో మాట చెప్పకూడదని ఎక్కడ వున్నది? సంగతులు తెలుసుకోవడానికి చెన్నారెడ్డితో వెళ్ళాను. 13వ తేదీ రాత్రి జిల్లాపరిషత్తు హాలులో జరిగిన మీటింగులో 150 రూపాయలు చాలదు, 500 రూపాయలు కావాలి. అంత వీలు లేకపోతే కనీసం 25 రూపాయలైనా ఇవ్వాలని అక్కడవారు కోరితే అలాగే ఇస్తామన్నచెప్పినమాట ఫ్యాక్టు. ఇవ్వటం ఏ విధంగా ఇవ్వాలనే తగువు ప్రొసీజర్ ఎడాప్టులో చేసే విషయంలో వచ్చింది. ఇది జనార్ధనరెడ్డిగారు కాదంటారా? ఇది ఒక ఇస్యుగా ఎందుకు తయారైనదో రెవెన్యూ మంత్రిగారికి తెలుసు. సహాయ కార్యక్రమ విషయంలో ఒక చోట ఒక ధర్మం, మరొక చోట మరొక ధర్మం వుండటం న్యాయం కాదు ఇక, రిపోర్టులో నాకు అర్థంకాని అంకెలు వున్నాయి. వర్షపాతం గురించి తెల్పుతూ 14వ తేది 171 మిలిమీటర్స్ పడిందని వ్రాశారు. మెహబూబ్‌నగర్ చరిత్రలో కనీ వినీ ఎరుగను. కందుకూరులో ఎంత వర్షం పడినదో లెక్క లేదు. మార్కాపురంలో ఎంత వర్షం పడినదో లెక్క లేదు. ప్రాణ నష్టం గురించి టేబుల్ ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో 2.91 కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య కూడా 2.91 అని ఇచ్చారు. ఇండ్లు లేని కుటుంబాలు లేవా? ఈ లెక్కలు ఎలా తయారు చేశారో తెలియదు. నెల్లూరు జిల్లాలో 2.66 అని ఇచ్చారు. అయితే వీటి క్రింద అయిన ఖర్చు మాత్రం ప్రకాశం జిల్లాలో 395 లక్షలైతే నెలూరు జిల్లాలో 403 లక్షలని ఇచ్చారు. తక్కువ నష్టం కల్గిన చోట ఎక్కువ డబ్బు, ఎక్కువ నష్టం కలిగిన చోట తక్కువ డబ్బు చెల్లించినట్లు లెక్కలో చూపారు.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—స్టేట్ మెంటు తయారు చేసిన రోజుకు అయిన ఖర్చు చూపాము. నెల్లూరులో 13వ తేదీన ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో 14వ తేదీన ఇచ్చారు.

శ్రీ గౌతు లచ్చన్న :—విమర్శించేవారు ఈ లెక్కలు చూసే విమర్శిస్తారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—నేను సమాధానం చెప్పేనాటికి లేటెస్టు ఫిగర్స్ తెప్పించి ఇస్తాను.

శ్రీ గౌతు లచ్చన్న :—రిపేర్సు, రెస్టొరేషన్ గురించి ఒక జి. ఓ. ఉంది, In G.O.Ms. No. 357, dated 31-5-1979, in regard to dispensing with tenders, it is mentioned like this—

"Such of these repair and rtstoration works of cyclone damages that are to be completed on war footing before mansoon and which are to be tackled on first priority, the Chief Engineers are delegated with powers to dispense with tenders and allot works on nomination at 10% excess over current S.S.R. 1978-79; The delegation shall be

in force up to 15-7-1979. The financial limit is Rs. 5 lakhs per work let out.

In the second para. in regard to acceptance of tenders of works, it is mentioned like this :—

"Where tenders are floated with a short notice of 7 days, the Chief Engineers are empowered to accept the tenders upto 25 % excess over current S.S.R. 1978-79 without reference to Tender Committee. షార్టు టెరమ్ టెండర్లు 25 పర్సెంటు ఎక్సెస్ అన్నారు. కంట్రాక్టర్లకు ఇవ్వటంలో జరిగిన వ్యవహారాల గురించి చాలా వదంతులు వినిపిస్తున్నాయి. నేను రుజువు చేయలేను కాబట్టి వదంతులు అని అంటున్నారు. వాటిని మీరు తుడిచి పెట్టవచ్చు కాని చాలా మంది వాటి ఫలితాలు అనుభవిస్తున్నారు. వాటిని క్లియర్ చేయాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—యదార్థాలు అయితే క్లియర్ చేయవచ్చు కాని వదంతులను ఎట్లా చేస్తాము?

శ్రీ గౌతు లచ్చన్న :—నా పి.ఎ. దగ్గర ఆ నోటు వుంది. కనుక ఇప్పుడు ఆ గ్రామం పేరు చెప్పలేను కాని ఒక గ్రామంలో లక్షా పది వేలకు ఒక చెరువు రిపేరుకు ఎస్టిమేషన్ వేయటం జరిగింది. దానిని ఏ.ఇ. చూసి ఎవరయ్యా ఆ సూపరింటెండెంట్ ఇంజనీర్, లక్షా 10 వేలకు ఎస్టిమేషన్ వేశారు. అని గట్టిగా అడిగితే పొరబాటైనది అని 16 వేలకు రివైజ్ చేయటం జరిగింది. అది నిజమో, కాదో తెలిసికోవాలి. ఈ విషయంలో బహిరంగంగా చెప్పుకొంటున్నది ఏమిటంటే 5, 10, 15 పర్సెంటు అని పొలిటికల్ కోటా, స్టాఫ్ కోటా, పర్సనల్ కోటాలు నిర్ణయించుకొన్నారని. అటువంటి వాటిని విచారించండి. చాలా తీవ్రమైన ప్రచారం ప్రభుత్వం మీద జరుగుతున్నది. అటువంటి ప్రచారాలను త్రోసిపారేసే దృష్టితో వెళ్ళవద్దు. వాటిని విచారించి క్లియర్ చేయవలసివుందని మనవిచేస్తున్నాను. మొత్తంమీద ఏమైనాసరే యిప్పటికి చాలాచోట్ల వారికి రిలీఫ్ అందలేదు. మారుమూల ప్రాంతాలకు నాయుడుగారు చెప్పారు. నేను ఆయన కావలినుండి వస్తూవుంటే కారు ఆపవలసిన అవసరం వచ్చి ఆపితే కొంతమంది వచ్చి పది కిలోల బియ్యమే యిచ్చారని చెప్పారు. 20 కిలోలు అందలేదు. ఇచ్చింది అందరికి యిచ్చేట్లు చూడండి. లేకపోతే చాలా అసంతృప్తికి ఆందోళనకు దారితీస్తుంది. అఖిలపక్షాలు అంటే ప్రతిపక్షాలు అని అర్థంకాదు. నెల్లూరు జిల్లాలో అన్ని పక్షాల వారు వున్నారు. నెల్లూరు ఎం.ఎల్.ఎ గారు చెప్పినట్లు బందు శాంతియుతంగా జరుపాలనే దృష్టితో చర్యలు తీసుకున్నాం. నెల్లూరు కాంగ్రెస్ ఎంఎల్ఎగారు ఒకటి చెప్పారు, అందుతో తప్పు లేదు. ఈ కాల్పుల విషయములో చాలా అసంతృప్తి వుంది. నేను కూడ వెళ్ళడానికి అంగీకరించాను. దానికి పర్మిషను యిస్తారో లేదో తెలియదు. కాని పర్మిషను యివ్వకపోతే మరికొంత అపసవ్య పరిస్థితి ప్రభుత్వం కల్పించినట్లు అవుతుందని నా మనవి, ప్రజలలో ఆందోళన వచ్చినప్పుడు, మీ ఆందోళన ఆధారం లేనిది, అర్థంలేనిది, అపోహలతో కూడినదని ప్రజలు అర్థం చేసుకునేటట్టు ప్రభుత్వం ప్రయత్నించాలిగాని దానిని అణచిపెట్టి

విఫలపరచడానికి ప్రయత్నాలు చేసినందువల్ల మరికొన్ని విద్వేషాలు పెరగడానికి దారితీస్తుంది. అది ఎప్పుడూ కూడ ప్రజలలో సానుభూతిని పెంచడానికి దారి తీయదు. తుఫాను ప్రమాదం దృష్టిలో పెట్టుకొని వార్నింగు వచ్చిన వెంటనే అధికారులు మెట్ట ప్రాంతాలలో వున్న తహసిల్దార్లను, బి.డి.ఓలను వాహనాలతో రప్పించి జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రభుత్వం అమోఘమైన పని చేసింది. కొన్ని చోట్లకు వెళ్ళలేకుండా పోవచ్చు. దానిని ఎవరూ కాదనలేరు. వారు చేసిన ప్రయత్నాలవల్ల 9, 10 తేదీలలో ప్రమాదం వున్న ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చకపోయినట్లయితే తక్కువలో తక్కువ 50 60 వేల మంది ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వుండినది. దానిని ఎవరు అంగీకరించరు? అధికార్లు రాత్రింబగళ్ళు కష్టపడ్డారు. ప్రకాశంజిల్లా సూపరింటెండెంటు తన బంగ్లా ఖాళీచేసి ఎవాక్యూస్‌ను బంగ్లాలో వుంచడానికి అవకాశము యిచ్చారు. తమ వియ్యుక్తధర్మాన్ని మానవతా ధర్మాన్ని రెండింటిని దృష్టిలో పెట్టుకొని పనిచేసిన అధికారిని అభినందించకుండా ఎవరు వుండలేరు. ... దొంగతనాలు జరిగాయి. 40, 50 యిచ్చిన చోట 70, 110 రూపాయలు యిచ్చినట్లు వ్రాసుకున్నారు. అది ఎంక్వయిరీ చేసి తెలుసుకోవలసిన విషయం, అది అపచారం కాదు. అటువంటి అరాచకలు కూడ చేసేవారు వున్నారు. మంచి చేస్తే దానికి ప్రభుత్వానికి వస్తుంది, చెడ్డ చేసినదానికి కూడ ప్రభుత్వానికే వస్తుంది. మంచి పుచ్చుకోడానికి సిద్ధం అయినప్పుడు చెడ్డకు కూడా బాధ్యత వహించి దానిని సరిదిద్దగలమనే పట్టుదల దూరదృష్టి వుండాలి. అప్పుడే ప్రభుత్వానికి మన్నన దక్కుతుంది. ఈలోపల సరిచేయాలి. కావలిలో సుబ్బక్క చెరువు సైక్లోనులో బ్రీచ్ అయితే మొదట దానికి లక్షా 60 వేలు ఎస్టిమేటు వేశారు. కొత్తగా వచ్చిన అసిస్టెంటు యింజనీరు దానిని సవరిస్తే 18 వేలకు పడిపోయింది. ఇటువంటి ఘటనలు వున్నవి. రంధ్రాన్వేషణ చేయాలినే దృష్టి కాదు. రంధ్రాలు లేకుండా చేయమని మా మనవి. అటువంటి పరిస్థితులు రాకుండా చూడండి. ఇది ప్రజల సొమ్ము. ఇవ్వండి యివ్వండి కుటుంబాలకు అంటే అడుక్కుతినేవాడికి కూడా వాటా వుంటుంది. అడుక్కుని తినేవాడినుండి కూడ సేల్స్‌టాక్సువాడు తాగే టీ, చుట్ట, బీడి నుండి వసూలు చేస్తున్నారు. అది మా తాతగారి సొమ్మా, మీ తాతగారి సొమ్మా? ఎవడబ్బ సొమ్ము? ఈ దేశములో పుట్టిన ప్రతివాడి తాలూకు డబ్బును యిష్టంవచ్చినట్లు పంచడి అని మేము బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నామనేది బాధ్యత లేనివారు అనుకునే మాట. దాని గురించి తీవ్రముగా ఆలోచన చేయాలి. చేసే సహాయం సక్రమంగా చేసి శాశ్వతమైన కీర్తిని పొందండి. అది మా సలహా. మేము ప్రతిపక్షములో వున్నాము. మీరు ఏ పక్షమైనా, విపక్షమైనా, వికల్పం అయినా మాకేమి వస్తుంది? ప్రతిపక్షము విమర్శ చేస్తున్నదని కొంత మంది అన్నారు, వారికి కొంత అనుభవం తక్కువ. చేసిన తప్పును ఎత్తిచూపడానికి ప్రతిపక్షము కాకపోతే మరి దేనికి? తానెతందాన అని పాట పాడడానికా? అది అర్థం లేని మాట. మేము చేసే విమర్శ తప్పు అయితే ఖండించండి. ఆధారం లేని విమర్శ చేస్తే ఖండించండి విమర్శించకపోతే పూల దండలు వేస్తామా? డిన్నర్లు

యిస్తామా? మీరు ఎక్కడెక్కడ డిన్నర్లు బ్రాందీ పార్టీలు చేసుకున్నది తెలిస్తే చెప్పడానికే వుంది ప్రతిపక్షం. అది అర్థం చేసుకోవాలి. ఇప్పుడు జరిగినటువంటి ప్రమాదం చరిత్రలో ఎప్పుడు జరిగి వుండదేమో. మీ సహాయ కార్యక్రమాల ద్వారా హరిజనులకు, గిరిజనులకు తలదాచుకోడానికి ఏ విధంగా అయితే పునరావాస ఏర్పాట్లు చేస్తున్నారో అదే విధంగా సర్వం పోగొట్టుకున్న రైతాంగానికి సహాయం అందించడానికి ప్రయత్నం చేయకపోతే పాక్షిక ధోరణితో వ్యవహరించినట్లు అవుతుంది. అవసరమైతే దాని కొరకు ఫామిన్ కోడ్‌ను సవరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:— అధ్యక్షా, మరొకసారి యీ సభలో మన జాతికి సంభవించిన ప్రమాదాన్ని గురించి చర్చించుకోవలసిన అవసరం ఏర్పడినందుకు నిజంగా బాధపడుతున్నాను. 1977లో ఆంధ్ర దేశము ఘోర విపత్తుకు గురైన సందర్భములో పునరావాస కార్యక్రమాలలో నిమగ్నులై జూలై నెలాఖరు వరకు పునరావాస కార్యక్రమాలు పూర్తి చేసి కొంత జీవన పరిస్థితులు కల్పించి ప్రభుత్వం వెనక్కు తీసే సందర్భములో మరొక విపత్తు వచ్చి పడింది. ఇప్పుడు అచ్చన్నగారు చెప్పినట్లు యిది జాతి విపత్తు. ప్రధానిగారు కూడ దీనిని జాతి విపత్తు అన్నారు. మునుపెన్నడు జరుగలేదు అన్నారాయన. విషయం తెలిసిన ప్రజలు ప్రతి ఒక్కరు అనుకునే మాటే. కాదు అనడానికి లేదు. ఇలాంటి తుపాను రాకుండా ఏమిచేయాలో ఆలోచించాలన్నారు రాజుగారు. అది శాస్త్రజ్ఞులకు వదిలిపెడతాము. రాకుండా నివారించలేమేమో గాని వచ్చే దాని మార్గాన్ని మళ్లించడానికి ఏమైనా ప్రయత్నాలు వున్నవేమో. 1977 సైక్లోను తరువాత నేను కొన్ని కాగితాలు తిరిగేస్తూ వుంటే ఏదో రాకెటులాంటిదానిని పంపించి ఆ తుఫానును దెబ్బ కొట్టే దానికి పరిశీలన వున్నదన్నట్లుగా చూశాను. అది ఏమైనా ఆలోచించవలసిన విషయం.

పెద్దలు అచ్చన్నగారు చెప్పినట్లు కోస్తా ప్రాంతం ప్రతి సంవత్సరం సైక్లోనుకు గురి అవుతున్నది. దానిని ఎలా ఎదుర్కోవాలనేది ఆలోచించాలి ఇప్పుడు చేసింది గాదు యింకా చేయవలసింది చాలా వుంది. ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎవరి పొగడ్తలకో విమర్శలకో భయపడి మాత్రం యిటీవల తీసుకున్నటువంటి చర్యలు కావని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం మీద బాధ్యత వుంది. ప్రకృతి వైపరీత్యంవల్ల ఏర్పడే పరిస్థితులకు ముందు ఏమి చర్యలు తీసుకోవాలి, తరువాత ఏమి చర్యలు తీసుకోవాలని యీ ప్రభుత్వ నిర్దుష్టమైన ఆలోచన చేసిందని మనవి చేస్తున్నాను. దానిని ఎవరైనా కాదంటే జరిగిన పని, చరిత్ర రుజువు చేస్తుంది. పదవ తేదీ మధ్యాహ్నం సైక్లోను వార్నింగు అందింది ఆ మధ్యాహ్నంనుండే 13వ తేదీవరకు ముఖ్యమంత్రిగారు అన్ని కార్యక్రమాలు మానుకొని రాత్రింబవళ్ళు తన యింటిలో ఒక కాంటాక్టు సిస్టం ఏర్పాటు చేసుకొని ఏమి జరుగుతుందోనని ఆలోచిస్తున్నారు. 13 నాడు కొంత తగ్గిన తరువాత ఒకవైపు ఇండియన్ ఏర్ ఫోర్సువారు మహబూబ్‌నగర్‌లో సైక్లోను కొడుతుంది, విమానం పోవడానికి లేదు అంటే ప్రజలు ఏమి అయినారో తెలియదు ఏ మార్గాన అయినా పోయి ప్రజలను కలుసుకోవాలన్నారు. యథార్థానికి

నెల్లూరు జిల్లా నుండి కాస్త యిన్ఫర్మేషను వచ్చిందేమో, ప్రకాశం జిల్లా నుండి అసలు రాలేదు. ఏమైనదీ తెలియదు. ఈ పర్యాయం దివి ప్రాంతములో కొంతమంది శాసన సభ్యులు వచ్చి చెప్పితేనే గాని యింత ఘోర కలి జరిగిందనేది తెలియదు కమ్యూనికేషను సిస్టం పూర్తిగా ఫెయిలు అయింది. ఆ ప్రాంతాలలో ఏమి జరిగిందో తెలుసుకోటానికి హుటాహుటిన వెడుతామంటే హెలికాప్టరులో వీలు పడదు అంటే విమానంలో అచ్చన్నగారు నేను ముఖ్యమంత్రి గారితో పాటు వెళ్ళాము. అక్కడి రోడ్ల లక్షణం యిప్పుడు కార్లో ఎట్లా వెళ్లింది అచ్చన్న గారికి తెలుసు ప్రజలందరికీ తెలుసు.

గౌరవనీయులైన సభ్యులు అందరికి కూడా తెలుసు. దీనిని ఎవ్వడు ఏ విధంగా విమర్శించినా, అధికారులైనా అనధికారులు ఎవరు చేసినా పెద్దగా ఒరిగిపోతుందని చేసి లేదని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు విధి నిర్వహించిందని మనవి చేస్తున్నాను, నాతో బాటు అచ్చన్నగారు వస్తే పోటీ దానిని నేను ఎప్పుడూ అనలేదు పోటీ పడడానికి కాదు. ఇటువంటి అవకాశం దీనిని శాసన సభలో చర్చించాలని వ్యక్తిగతముగా శ్రీ ... రు ప్రవేశ పెట్టారు పెద్దలు శ్రీ సుబ్బరయ్యగారు చాలా గ్రామాలు తిరిగారు అచ్చన్నగారు మొటిస్తుంటే వున్నారు. ఇదే విధంగా శాసన సభ్యులు ఉన్నారు అందులో పని చేసిన శాసన సభ్యులు ఉన్నారు. 11వ తేదీ నుంచి ఎవాక్యుయేషనులో పాల్గొన్న శాసన సభ్యులు కూడా చాలామంది ఉన్నారు, నాకు తెలుసు. వారు అధికారులతో బాటు ఉన్నారు. నెల్లూరులో గ్రామాలనుంచి ప్రజలు రాకపోతే మీరు చంపి, ప్రమాదానికి గురి అవుతారని చెప్పి అక్కడున్నటువంటి ప్రజలను ఒప్పించి తీసుకువచ్చిన సంఘటన నాకు తెలుసు ఇది ఒక కిరీటం పెట్టుకోవడానికి కాదు. మీరుచేసిన సూచనలను ఎంతవరకు చేయగలుగుతాము మనం ఎంతవరకు రైతాంగానికి, బలహీన వర్గాలకు ఉపయోగపడతామని ఈ సమావేశం ఏర్పాటు చేశాము. ఇది అన్ని పక్షాలు ఉన్న కమిటీ కాదా? శ్రీ రాజేశ్వర రావుగారో—ఎవరో మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రాజకీయ దురుద్దేశం మాకు లేదు మేము అచ్చన్నగారిని మాతో తీసుకు వెళ్ళాము, బర్నాలాగారిని ఎవరో వచ్చి నివేదిక ఇవ్వాలి అని అంటే నాముందు చెప్పండి, నేను ఏమైనా ఉంటే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నాను. అప్పుడు బర్నాలా గారు మాట్లాడుతూ వారిముందే చెప్పండి, ప్రభుత్వం వారిది అయినా నేనుచెబుతానని అన్నారు. ఇది దురుద్దేశమా అని అడుగుతున్నాను దీనిని ఎందుకు రాజకీయతుఫానులాగ చెలరేగిస్తారు? ఇది తుఫాను, మేమంతా కలిసి బాటిల్ చేయవలసిన సమస్యలు ఉండగా రాజకీయంగా పైట ఇక్కడ ఎందుకు బాటిల్ చేస్తున్నారు? అది కాదు మేము ప్రతిపక్షాలనుంచి ఆశించినది అని మనవి చేస్తున్నాను. మేము ఆశించినది మీ అందరి సహకారం: రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో అఖిలపక్ష కమిటీలు చేశాము. సూపర్ వైజరీ పవర్స్ కావాలని అన్నారు. సూపర్ వైజరి పవర్సు ఏమిటి? సూపర్ వైజరీ పవర్సు ఇచ్చి పేరలల్ ఎడ్మినిస్ట్రేషను ఒకటి క్రియేట్ చేయమని అంటారా? అక్కడున్నటువంటి అధికారుల ముక్కులు పగలగొట్టించమంటారా?

శ్రీ గౌతు లచ్చన్న:— ఒక క్లారిఫికేషను కావాలి. సూపర్ వైజరి పవర్సు అడుగుతున్నాము అంటే ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లు ప్రకారంగా ఆ రిలీఫ్ ఆయా గ్రామాలలో అమలు అయిందా, లేదా అని తెలుసుకొనడానికి. ఆది పేరలల్ గవర్నమెంటు ఎలాగౌతుంది. మంత్రిగారు దానిని ఆలోచించాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:— గ్రామాలలో ఏ పార్టీకి చెందినవారయినా మేము కాదన లేదే జనతాపార్టీ వెనకాలఉన్న సర్పంచులను మేము కాదన లేదే? వారితో కమిటీలు వేశాము. ఎక్కడో పొరపాట్లు జరిగాయని లచ్చన్న గారు అన్నారు. మా దృష్టికి రాలేదు, వారు ఇప్పుడు ఇచ్చినా వెరిఫై చేయిస్తాను. నేను సంతోషంగా చెబుతున్నాను. గర్వంగా చెబుతున్నాను. గత పర్యాయం నాకు వచ్చాయి, 50 రూపాయలు తీసుకొని ఓటు వేసుకున్నారనే సాదృశ్యాలు ఎన్నో చెప్పారు. కాని ఈసారి ఒక్క కంప్లయింటు కూడా రాలేదు. ఒకచోట గ్రామ మునసబు 5 రూపాయలు తీసుకుంటే గ్రామస్థుల దరూ పట్టుకొని కొడితే అతను అది తిరిగి ఇచ్చివేసాడు అది తప్ప ఎక్కడా నా దృష్టికి రాలేదు. మీ దృష్టికి వస్తే చెప్పండి. గ్రామాలలో మునసబు, కరణం, సర్పంచి సాయంకాలం లోపల ఇచ్చిన డబ్బుకు వెరిఫై చేసి సంతకాలు పెట్టాలనే ఆదేశాలు ఇవ్వడంవల్ల అది జరిగింది అని మనవి చేస్తున్నాను, అఖిలపక్ష కమిటీల పేరుతో ఇప్పుడున్నటువంటి ఒక సామరస్యాన్ని పోగొట్టడానికి ప్రయత్నం చేయవద్దు. రాజేశ్వరరావుగారి పార్టీ ఒక రాష్ట్రములో పరిపాలన చేస్తున్నది. ఎన్ని అఖిలపక్ష కమిటీలు వేశారు చెప్పండి పశ్చిమ బెంగాలులో ఘోరవిపత్తు గురిఅయింది. అక్కడ ఎన్ని అఖిలపక్షాలు వేశారు? మేము ఇక్కడ జిల్లా స్థాయిలో వేశాము. రాష్ట్ర స్థాయిలో వేశాము తాలూకా స్థాయిలో వేసాము. అందిరినీ కలుపుకొని పోవాలనే అనుకొంటున్నాము. మేము చేసిన పని ఎంత కష్టమైనదో చెప్పండి. సుందరయ్యగారు ఒక మంచిమాట అన్నారు. ఆపదలో ఉన్నప్పుడు మనుషులను రెచ్చగొట్టడం చాలా సులభమని అన్నారు. దానిని ఆసరాగా తీసుకొని మీరు రెచ్చగొడితే ఏమవుతుందో ఆలోచించండి రైతులకు అన్నీ పోయాయి. నిజమే నేను కాదని అనను. బలహీనవర్గాలు సర్వనాశనమైపోయాయి. కట్టుగుడ్డ కూడా లేదు, నిజమే. కాని ఏ ప్రభుత్వము అయినా పోయిందంతా ఇవ్వగలదా? కొన్ని కొన్ని ఉపన్యాసాలు వింటూ ఉంటే ఒక ధోరణిని తీసుకొనివస్తున్నది. శ్రీ నివాసులురెడ్డిగారు అన్నారు. పశువులు పోయాయి మీరు రిప్లేస్ చేశారా అని అన్నారు. ఇళ్ళు పోయాయి. మీరు రిప్లేస్ చేశారా అని అన్నారు Can any Government on the face of the earth replace what he has lost in the tragedy? అందువల్ల నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రిప్లేస్ చేయలేదు. అయితే ఏమి చేయాలి. బలహీన వర్గాలకు ఏదో కొంత చేశాము. వారికి శాశ్వతమైన పథకంలో ఇళ్ళు కట్టించి ప్రతి సంవత్సరం ఈ 150 రూపాయలు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పకపోతే అది ప్రమాదమే. అందుకోసం ఒక బృహత్తరమైన పథకం వేసుకున్నాను. 11 లక్షల ఇళ్ళు కోస్తా ప్రాంతంలో 20 కిలోమీటర్ల బెల్టులో తీసుకోవాలని పథకం తీసుకున్నాము. అందులో ఇప్పుడు నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా ఎక్కువ దెబ్బ తిన్నాయి కనుక ఆ ప్రాంతంలో వెంటనే చేపట్టాలి, అన్ని ఇళ్లు వరకు అయినా

ఇప్పుడు చేపట్టాలి అంటే ఇది ప్రకటనలో జరగదని అన్నారు. మా ప్రకటనలు ఏమి జరుగలేదో చెప్పండి, 25 వేల ఇళ్ళు కడతామని అన్నాము. అచ్చన్నగారిని కాని వెంకయ్యనాయుడుగారిని రమ్మనమనండి, చూపిస్తాము. అయినా యో. లేదో, కట్టి చూపించిన ప్రభుత్వం ఎందుకు కట్టలేదని నేను అడుగుతున్నాను ? 2,500 రూపాయలకు కట్టిన ఇల్లు నిలుస్తుందా అని అన్నారు. ఇది మా పథకము కాదు, కేంద్రప్రభుత్వం రూర్కీ రిసెర్చి ఇనిస్టిట్యూటులో పెద్దపెద్ద మేధావులు అందరూ చేసినటువంటి మోడల్‌ను ఎవాల్యుయేట్ చేసి ఇక్కడ ఇళ్ళు నిర్మించాలని అనుకుంటున్నాము. అప్రతుంది నేను ఎందుకు ఆర్గ్యూ చేయాలి. కాదని మీరు ఎందుకు ఆర్గ్యూ చేయాలి. అక్కడ ఇంజనీరింగు సిబ్బంది ఉంది, కనస్ట్రక్టు చేస్తామని అంటున్నారు. నా అధ్యక్షతన 2 వ తేదీన ఇంజనీరింగు సిబ్బందితో ముఖ్యమంత్రిగారు ఒక సబ్ కమిటీని వేశారు. దానిని గురించి ఆలోచించాలని వేశారు. ఇంజనీర్లను పదే పదే అడిగిన తరువాత- ఇప్పుడున్న స్టీలు, సిమెంటు ధరలు పెరిగిన దృష్ట్యా ఆలోచించి చెప్పమంటే చెప్పారు. మమ్ములను చూసి భయపడి వెళితే రేపు చేయవలసి దివారే. 5 వేల రూపాయలతో 193 చ. అ. ఇల్లు గత పర్యాయం కట్టించాము. ఇప్పుడు మేము అంత పెద్ద ఇల్లు కట్టించలేము. భవిష్యత్తులో పెంచుకొనడానికి ఉపయోగపడేటటువంటి ఒక మూలవిరాటులాగ చిన్న ఇల్లు కట్టిస్తాము అతనికి శక్తి ఉంటే తరువాత పెంచుకుంటాడు. తరువాత ప్రభుత్వం ఏమైనా సహాయము చేస్తే పెంచుకుంటాడు. ఒక ప్రమాదం జరిగినప్పుడు తలదాచుకొనడానికి మాత్రం అవకాశం ఇచ్చేవిధంగా ఇళ్ళు కట్టించాలని 100 చ. అ. ఉండాలని అన్నాము 6 వేల రూపాయలలో 193 అడుగులు కట్టినప్పుడు దీనికి ఎందుకు కట్టలేమనే ధైర్యము ఉంది. మా ఇంజనీరింగు సిబ్బంది అండ ఉంది అందువల్ల మేము చేయగలుగుతున్నాము. ఈ విషయంలో మీరు ఎందుకు అనుమానపడుతున్నారు ? చెడ్డ వచ్చినా మంచి వచ్చినా రెండింటినీ స్వీకరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నప్పుడు, ప్రభుత్వం సిద్ధంగా వున్నప్పుడు దానిని యోచించి చేస్తున్నాము అన్నప్పుడు దానిని మీరు వదలండి, మీరు దీనికి సహకరించాలని మనవి చేస్తున్నాను ప్రతి కార్యక్రమానికి ఒక ప్రచారము చేస్తున్నారు. అచ్చన్నగారు 13 వ తేదీన ముఖ్యమంత్రిగారు 250 రూపాయలు ఇస్తామని చెప్పిన మాట వాస్తవం కాదా అని చెప్పారు. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు అన్ని పార్టీలవారు వచ్చి కలిశారు. రాజేశ్వరరావుగారి పార్టీతరఫున రామకోటయ్యగారు వచ్చి చెప్పారు. 12-00 noon
సుందరయ్యగారి తరఫున జక్కా వెంకయ్యగారు వచ్చి చెప్పారు. కందుకూరు వెళితే కొండయ్యచౌదరిగారు చెప్పారు. కొంచెము ఎక్కువ ఇస్తే బాగుంటుందని చెప్పారు 250 రూపాయల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. దానివల్ల ప్రయోజనం ఉండదు, ఇప్పుడు 50 రూపాయలు ఇస్తాము. 200 రూపాయలకు రశీదు ఇస్తాము, దానిని పెర్మనెంటుగా కట్టే ఇంటికి అతని కాపిటల్ గా వాడతామని చెప్పారు. ఆయనకు కట్టబోయే ఇంటికి దానిని కాపిటల్ గా—ఆయన కాపిటల్ గా కడతామని అంటే ఒంగోలులో కొంతమంది శాసన సభ్యులు, నెల్లూరులో కొంతమంది శాసన సభ్యులు వచ్చి గతసారి 150 రూపాయలు ఉచితంగా ఇస్తే ఇల్లు కట్టుకొనడానికి, గుడ్డ కొను

కొనడానికి ఆహారానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు వెంటనే ఆ సహాయం చేయకుండా 50 రూపాయలు ఇస్తే ఏమీ చాలదు. ప్రతి ఒకరికి 150 రూపాయలు ఇచ్చివేయవలసిందని అన్నారు. ఇప్పుడు 50 రూపాయలు ఇచ్చినాము 20 కె. జి. ల బియ్యము ఇచ్చినాము. సుమారు 0,50 రూపాయల విలువ చేసే [illegible] ఇచ్చినాము ఆ రోజు వారు చెప్పిన 250 రూపాయలలో ఇవి అన్ని అనలేదే గుడ్డలు బియ్యము అన్నీ ఇచ్చినాము వెంకయ్యనాయుడుగారు ఉపన్యాసంలో ఆయన ఆరోజులు ఆయన [illegible] వెంకయ్యనాయుడు అయిపోయినాడు వారు అన్నారు 17వ తేదీ ఇందిరా గాంధీగారు వస్తే పది కె.జి.లు ఇవ్వమని చెప్పారు అని వారి ఉపన్యాసం ఇంత బాధ్యత లేకుండా తెలుసుకోకుండా చెబితే ఎట్లా? వెంకయ్య నాయుడు మా జిల్లా వాడు. 17వ తేదీ ఇందిరాగాంధీగారు వస్తే 16వ తేదీన స్పెషల్గా ఏదట, ఇంకో 10 కె.జి.లు చిన్నకారు రైతులు దగ్గర ఎఫెక్టు అయిన వారికే కాకుండా అందరికీ ఇచ్చినాము అని పన్నగారు చెప్పినారు. ఒక శాసనసభ్యుడు, పేరు చెప్పడం మంచిది కాదు ఆయన నాకు సర్వస్వము పోయింది. ఈ రోజు నాకు ఉన్న బియ్యము దంచుకోడానికి ఎం[illegible]టి కూడా లేదు నేను కూడా పోయి నిలబడి ఆ పది కేజీలు తీసుకుంటే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది అని ఆయన అన్నాడుట. ఒక రైతు లక్షల రూపాయలు విరాళం ఇచ్చి రైతు సర్వస్వము పోగొట్టుకున్నాడు అన్న తరువాత రైతు, బలహీన వర్గాలు అని డిఫరెన్షియేట్ చేయడం బాగుండదు అని అందరికి ఇవ్వండి అని అవసరమైన వారికి అందరికి ఇవ్వండి అని చెప్పడం జరిగింది. ఇది 10వ తేదీ జరిగింది ఇందిరాగాంధీగారు వచ్చారు దానికి ఇందిరాగాంధీ గారే ఎక్కడ చెక్కు ఇచ్చినారు అన్నారు. ఒంగోలు, ఉదయగిరిలలో ఎవరు చెక్కు ఇచ్చినారో నాకు తెలుసు. ఉద్భూత కల్పనలతో మాట్లాడటానికి ఈ సబ్జెక్టుయేనా మనకు కావలసింది. ఇదేనా మనం ఆశించేది అక్కడ కూడా సుందరయ్యగారు చెప్పినారు. మొదటిలో కొన్ని లోపాలు అక్కడక్కడ జరిగినాయి అని. నిజమే నేను ఒప్పుకుంటాను. అంత పెద్ద మొత్తంలో అంత మందిని తీసుకువచ్చినప్పుడు అక్కడ ఉన్నటువంటి అధికారులు అనండి స్తోమత చాలక అనండి ఆహార పదార్థాలు తక్కువ అయినాయి. 1977 అనుభవం ఆధారంగా తీసుకొని మిలటరీని పిలిపించే పద్ధతికి స్వస్తి చెప్పాము. మనమే ఒక ఫోర్సును తయారు చేసుకోవాలి. అందరికి కావలసిన ఆహార పదార్థాలు బోట్లు ఏదైనా సరే సిద్ధముగా ఉంచాలి. వీటిని కొన్ని కేంద్రాలలో విశాఖపట్టణంలోగాని నెల్లూరులోగాని ఒంగోలులోగాని అటువంటి తీర ప్రాంతాలలో గాని కొంత భాగము తీసుకొని అక్కడకు ఫోర్సును తరలించి అందరికి ఇటువంటి ప్రమాదం జరిగినప్పుడు ఆహార పదార్థాలు అందించాలనే మాటగా చేశాము. దీనిని గురించి ఒక చట్టాన్ని తీసుకురావాలని కూడా ప్రయత్నం చేసి ఇటువంటి ప్రమాదం జరిగినప్పుడు ఏ అధికారికి ఎటువంటి అధికారాలు వస్తాయి అని తెలుపుతూ ఒక చట్టాన్ని తీసుకురావాలని చూస్తున్నాము. కేంద్రానికి ఆ చట్టము పోయింది.

ఇవి అన్నీ చేస్తూ ఉన్నాము. కాని ఇంతలోనే ఈ విపత్తు వస్తుందని అనుకోలేదు నేను పోయి చూశాను కొన్ని గ్రామాలకు. ఒంగోలులో నేను కూర్చుని మిలటరీ కావాలని అధికారులకు చెబితే ఆయన మాకు గైడు కావాలి అన్నారు. గైడు నిచ్చి అక్కడికి పంపించాడు. తరువాత నేను తిరుగుతూ ఉంటే ఒక నదిలో మిలటరీ వారు బోటు ఫిక్సు చేస్తూ కనబడినారు. అది చెడిపోయింది పోనీ వానిలో మందులు వగైరాలు ఏమైనా ఉన్నాయా అంటే ఏమీ లేవు. ఆయన ఆ గ్రామాలకు పోయి ఏమి కావాలో తెలుసుకొని వచ్చి మళ్ళీ తీసుకుపోవాలి. ఈలోగా ప్రాంతం తెలియని వారికి ప్రాంతం అవసరాలను తెలియని వాళ్ళను పంపి లాభం ఏమిటి? అందుచేత మన అధికారులతో మా లోకల్ ప్రాంతాలను తెలిసిన వాళ్ళతో మనమే ఒక డిశాస్టర్ ఫోర్సుని తయారు చేయాలి, దానికి కావలసిన సాధనాలు అమర్చాలి అనేటువంటి దృక్పథంతో ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది దానికి త్వరలోనే రూపకల్పన కాబోతున్నది. 77 సైక్లోను అనుభవం దృష్టిలో పెట్టుకొని అంతా బిల్డ్ చేద్దాము అనుకుంటున్న తరుణంలో ఈలోపల ఈ ప్రమాదం జరిగింది. దీనికి ఒక శాశ్వత పథకం వేసి ఏ విధంగా తీసుకో వాలి అనేదే మా అభిప్రాయం. దీనిని గురించి చాలా మంది పెద్దలు వ్రాసినారు యదార్థానికి మా ముఖ్యమంత్రిగారు కొన్ని రోజులు నిద్రకూడా లేకుండా దీని విషయంలో ఏమి చేస్తున్నది కూడా ప్రతి ఒకరికీ తెలుసు ముఖ్యమంత్రిగారు రాకపోతే ఒక వ్యాఖ్య. వస్తే ఒక వ్యాఖ్య. ఒకాయన పెద్ద జాబు వ్రాసి నాడు సభూతో న భవిష్యతి అని ఈ విధంగా నేను ఎప్పుడూ చూడలేదు అని అంత బాగా జరుగుతున్నదని. మళ్ళ ఆయనే మరొక చోట ఇంకో స్టేటుమెంటు అది బాగాలేదు అని. ఎట్లా అర్థము చేసుకోవాలి దేని కోసము చెప్పినట్లు? రాజేశ్వరరావుగారు అన్నారు ముందుగా అనవసరంగా రాజకీయాలకు దీనిలో నాంది పలికింది వారు. ఇక్కడ మేము అఖిల పక్షాలను వేసినాము; అందరితో మాట్లాడినాము, విమర్శించేవారితో మాట్లాడినాము. అన్ని చేసుకుంటున్నాము ఇది రెచ్చగొట్టి ఏ కార్యక్రమం చేయకపోతే అఖరికి తుఫాను చిక్కిందా తపాకికి గురి చేయడానికి ?

అయ్యితా, నేను మనవి చేసినట్లు ప్రధాన మంత్రిగారిని ఆహ్వానించడం జరిగింది, వారు అంతరాయం జరుగుతుందేమో అందుకని నేను ఆలస్యముగా వస్తాను అన్నారు. ప్రెసిడెంటుగారు వచ్చినారు, వారు అందరూ కూడా తిరిగి కార్యక్రమాలకు సానుభూతి చెప్పడమే కాకుండా నేను ఇప్పుడే చెప్పినట్లుగా 30 సంవత్సరాల క్రితం ఎప్పుడు జరగలేదు. 30 సంవత్సరాల క్రితం వరకు ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఇవ్వడం జరగలేదు అన్నారు. అలాగే మాజీ ప్రధానిగారు వచ్చినారు. ప్రజలను కలుసుకున్నారు. వెంకయ్య నాయుడు గారు దానిని గురించి ఏదో అన్నారు. మనుషులే లేరు అన్నారు మనుష్యులు ఎక్కువ ఉంటారో తక్కువ ఉంటారో అనే సమస్యకు పోవలసిన దుర్గతి ఈ పార్టీకి రాలేదు. ఆ రోజు 13వ తేదీ అందరు శాసన సభ్యులు ఉంటే వెంకయ్యనాయుడు గారు ఎక్కడ ఉన్నాడో తెలియదు. వచ్చినప్పుడు, తిరిగి, ఈ కార్యక్రమాలలో జొరబడి అందరూ పని చేసినట్లుగా కాకుండా, వేచి వేచి వేచి ఒక సభ రేడియో ఏమి చెప్పింది ? 200

రూపాయలు ఇస్తానని. ఎంత ఇచ్చింది? మిగతాది ఎంత?" ఇవా ఏనా రాలు? 250 రూపాయలు ఇవ్వకుండా 500 రూపాయలు అయినా ఇవ్వకుండా ఈ ప్రభుత్వానికి ఏమైనా ఉంటుందా? మనకు ఉన్నటువంటి ఆర్థిక వనరులలో కాకుండా తిరిగి మనం ఒక పథకం వేసుకోవాలి. దీనికి ఏమి చేయాలి అని, ఏ విధంగా ఈ రోజు లక్ష ఇళ్లు కట్టాలి అని. 25 కోట్ల రూపాయలు అవుతుంది. కేంద్రప్రభుత్వం సహాయం అడిగాము. ఈ 25 కోట్ల రూపాయలలో 75 పర్సెంటు మేము బ్యాంకుల ద్వారా సహాయము అడుగుతున్నాము. మిగతా 6 కోట్ల చిల్లర రూపాయలు కేంద్ర ప్రభుత్వాన్ని ఇవ్వమని అడుగుతున్నాము. ఇవ్వకపోయినా సరే మేము కట్టాలి అనే నిర్ణయం తీసుకున్నాము. ఎందుకంటే ఈ తీర ప్రాంతాలలో ఇది ఒక విధమైన శాశ్వత నివారణగా ఉండాలని తీసుకున్నాం. అలాగే రైతులు నిజంగా ఒక్కొక్క చరిత్ర వింటూ ఉంటే ఘోరముగా ఉంది. నేను విన్నాను. నేను స్వయంగా వెళ్ళాను కూడా, కనిగిరి తాలూకాలో ఒక ఫిర్కాలో వారు చెప్పినట్లుగా ఇసుక మేట పట్టి వేస్తే ఒక చిన్న రైతు ప్రయోజనం లేదు, బాధలు ఇంకా ఎందుకు అని చెప్పి భద్రాచలము వెళ్ళి ఆ ప్రాంతాలలో బిక్షాటన చేసిన సాదృశ్యాలు కూడా ఉన్నాయి. అందువల్ల వాళ్ళకు ఏ విధంగా సహాయం చేయాలి అని చూస్తున్నాము. సుందరయ్యగారు చెప్పారు, చాల సలహాలు చెప్పారు. ఇది చేయండి అని ఖచ్చితంగా కూడా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహాయాన్ని అందించింది వారితో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. వారు కూడా తెలుసుకుంటూనే ఉన్నారు ప్రజలు ఇక్కడ ఎట్లా ఉన్నారు అని వారు అడుగుతూనే ఉన్నారు. మేము వెంట వెంటనే తెలుపుతూనే ఉన్నాము. ప్రధాన మంత్రిగారు వస్తే వారిని అవమానం పాలు చేయడానికి కార్యక్రమాలు చేసినారు అన్నారు వెంకయ్య నాయుడుగారు. నేను మనవి చేస్తున్నాను. అందరికి తెలుసు. పెద్దలు లచ్చన్నగారికి కూడా తెలుసు. మూడు గంటల కార్యక్రమంలో రెండు జిల్లాలు తిరగాలి అని మాకు ఆదేశం వచ్చింది అయినను ముందర రోజు తీసుకు వచ్చాము. విజయవాడలో ఒక పెద్ద సమావేశము ఏర్పాటు చేసినాము. అధికారులు అనధికారులే కాకుండా లచ్చన్నగారు కూడా పాల్గొన్నారు. ఫోటోల ద్వారా కొంత చూపించాము. వారిని ప్రతి పార్టీ వారు కలుసుకున్నారు. జనతా పార్టీ వారు సుబ్బరాజుగారి అధ్యక్షతన పెద్ద డెలిగేషను వచ్చి విజయవాడలో కలుసుకున్నారు. ఆయన ఎక్కడ దిగినా జనతా పార్టీ ఎక్కడ కలుసుకోలేదో ఈ వెంకయ్య నాయుడుగారు ఎక్కడ కలుసుకోలేదో నాకు చెప్పమనండి. మాకు ప్రధాన మంత్రిమీద అత్యంత గౌరవం ఉంది. ఆయన మీ ఒకరికే కాదు ప్రధాన మంత్రి. ఆయన మా అందరికి కూడా ప్రధాని అని మనవి చేస్తున్నాను. వారిని 23 మైళ్ళు రోడ్డుమీద తీసుకు వెళ్ళాము. ఒంగోలు నుండి. ప్లేనులో సుబ్బరాజుగారు ఆయనను నిద్ర పోనీయకుండా కూడా చెప్పడం జరిగింది. అక్కడ ఎక్కడ లోటు జరిగింది. బర్నాలా గారు వస్తే—ఒంగోలులో పెద్దలు సుందరయ్యగారు ఉన్నది నిజంగా యదార్థంగా నాకు తెలియదు. నేను వారికి కూడా చెప్పుకోవడం జరిగింది. మా కలెక్టరుగారు వారికి చెప్పినారు. నేను కలెక్టరుగారిని అడిగితే లేదు అన్నారు. వారు ఎందువలన చెబుతున్నారో

అది కూడా నేను విచారిస్తాను. కాని నేను టి.బి.లో వారు ఉంటే వారిని కలుసుకో సియుకు గా తీసుకు వెళ్ళ అవసరం నాకు కలగ లేదు. వారు అన్నార.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— సుందరయ్యగారు ఉన్నారా లేదా అనేది కాదు. ప్రతిపక్షాలతో అపాయింట్‌మెంటు ముందుగా కలెక్టరుతో ఫిక్సప్ చేశారు. వారు 8-15 కి అంతా తయారుగా ఉండండి 8-30 కు తీసుకు వెడతాము అని చెప్పారు. ప్రతి పక్షాలు అంటే కాంగ్రెస్ (ఐ) కాక మిగతా పార్టీలు అక్కడ ఉన్నాయి. నేను ఆ సమయానికి ఉండకపోయినా కూడా నేను ఉంటే మాటు అంటే నాకు గౌరవం ఇవ్వవలసిన అవసరం లేదు. ప్రతి పక్షాలు...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి — అది కాదు. ఎవరైనా గాని. సుందరయ్య గారు అని పేపరులో చూశాను కాబట్టి నేను జవాబు చెబుతున్నాను అంతే. 12 10 p.m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు — మేము క్లారిఫికేషన్ అడిగితే ఇప్పుడు క్రైము జరిగిపోయిన తరువాత క్లారిఫికేషన్ ఇచ్చితే ఉపయోగం ఏముంటుంది? సిట్టింగ్ ఎం. ఎల్. ఏ శ్రీ కోన నాగేశ్వర రావుగారిని ప్రధానమంత్రి పర్యటనలో బయటకు పంపించారు. even I am not allowed to go

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి — అందువేత నేను మనవి చేస్తున్నాను. ప్రధాన మంత్రి పర్యటనను కూడా రాజకీయం చేయాలనుకునే పెద్దలను నేను ఏమని అభివర్ణించాలో నాకు అర్థం కావడం లేదు. వారు ఎంతో శ్రమకోర్చి వచ్చినారు. మూడు గంటలు గడిపినారు. చాలా మందిని కలుసుకున్నారు. అన్ని విజ్ఞాపనలు విన్నారు. ఎంత మందిని కలుసుకొని ఎంత చెవితే మాకు అంత మంచిది అన్నా సరే, మా ప్రభుత్వానికి అంత మంచిది. మన రాష్ట్రానికి అంత మంచిది అని తెలియనటువంటి అభిజ్ఞం కాదు మేము అని మనవి చేస్తున్నాను. ప్రధాన మంత్రిగారిని ఇంప్రెస్ చేయడానికి ఏమేమి చేయాలో అన్ని చేశాము. ఒక్క ఈ పార్టీ వాళ్ళు, మీ పార్టీ వాళ్ళు అని కాదు అందరు కూడా చెప్పారు ఏమేమి చేయాలో. పార్టీ రహితంగా చేయాలనే దృక్పథంతో మేము లేకుంటే, మీ పార్టీ వాళ్ళను కలుసుకో నివ్వకుండా చేసినంత మాత్రాన మాకు వచ్చింది ఏమిటి, దాని వల్ల మాకు నష్టమే వస్తుంది. ఇక నేను మనవి చేస్తున్నాను, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషనను అందరూ అభినందించారు. చాలా సంతోషం. యదార్థానికి పల్లె ప్రాంతాలలో వుండేవారికి సైక్లోన్ వార్నింగ్ యిస్తే ఏ విధంగా తరలించాలి అనే దాని మీద రిహార్సల్ కూడా వుంది. అలాంటి వార్నింగ్ 10 వ తేదీ తరువాత ప్రకాశం జిల్లాలో వస్తుందని కలెక్టరు చెప్పినా వాళ్ళు రిహార్సల్ అనుకుంటారేమోనని చెప్పి ఆదేశాలు యివ్వడం జరిగింది, రిహార్సల్స్ కాదు యథార్థంగా సైక్లోన్ వస్తుందని చెప్పే పరిస్థితి వుండింది. అంత అలర్టుగా వున్నారు. మెట్ట ప్రాంతాలలో వుండే రెవెన్యూ సిబ్బందిని పల్లె ప్రాంతాలకు తరలించి వారి ద్వారా ఈ కార్యక్రమాలు జరిగాయి. ప్రకాశం జిల్లాలోని బాగా దెబ్బతిన్న మార్కాపురం నుండి కూడా తరలించడం జరిగింది. పల్లపు ప్రాంతాలలో వున్నటువంటి మనుషులకు సహాయకారిగా మెట్ట

ప్రాంతాలలో వుండే అధికారులు వెంటనే వాహనాలను పంపించాలని ఆదేశాలు వున్నాయి. అది వెంకటగిరి కానివ్వండి. ఆత్మకూరు కానివ్వండి. ఆ విధంగా జరిగాయే కాని దానికి పాలిటిక్సు. ఆ విధంగా ఆదేశాలు వున్నాయి. ఫేమిన్ కోడ్ ఎప్పటిదో పాతది అని అచ్చన్నగారు అన్నారు. ఈ సైక్లోన్‌కు మాత్రం డిస్ట్రిక్ట్ ప్లాన్ ఒకటి తయారు చేసామని నేను వారికి మనవి చేస్తున్నాను. ఈ ప్లాన్ ప్రకారమే ఇప్పుడు ఈ మూవ్‌మెంట్స్ అన్నీ జరుగుతాయి. ఈ డిస్ట్రిక్టు ప్లాన్ ప్రకారమే రిహార్సల్స్ జరుగుతాయి. ఏదైనా రెమిషన్ యివ్వాలంటే సైక్లోన్ కోడ్. వస్తే పాతది కదా అని మీరు అనుకోవచ్చు. మీకంటే ముందరగానే మేము ఆలోచించి కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూను ఒక నోట్ కావాలని అడిగాను. ఇప్పుడు ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది, ల్యాండ్ రెవెన్యూ రెమిషన్ గాని ఇంకేదైనా చేయాలంటే పంట పొలం మీద వుండగా పోలేదు. పంట కోత కోసి కుప్పలు వేసినప్పుడు చాలా నష్టం జరిగింది బాగా పండిన పంట కూడా నాశనం ఐపోయింది. దీని గురించి ఏమి చేయాలో యోచన చేసి చెప్పండి అని చెబితే ఈ లోపల ఎక్కడైతే ఎఫెక్టెడ్ ఏరియాస్ వున్నాయో అక్కడ డిస్ట్రిక్టు కలెక్టర్సుకు సంపూర్ణమైన అధికారాలు యిస్తూ అక్కడ ల్యాండ్ రెవిన్యూ స్టాఫ్ వేయమని చెప్పడం జరిగింది ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో అలా చేయడం జరిగింది. ల్యాండ్ రెవెన్యూతో పాటు రెమిషన్ పేట్రన్ మార్చాలని కొందరన్నారు. ప్రపోజల్సు కూడా వచ్చాయి. ఇప్పుడు కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ పంపిస్తున్నాడు. ఇప్పటివరకు 150 కె. జీలు వస్తే ఫుల్ రెమిషన్‌గా వున్నటువంటి దగ్గరికి స్వస్తి చెప్పి, ఇప్పుడు ప్రొడక్షన్ ఎక్కువ అయింది కాబట్టి దానికి ఏమి చేయాలనే విషయంపై వారేదో ప్రపోజల్సు పంపిస్తున్నారు దానిని ప్రభుత్వం పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. యావరేజ్ క్రాప్ ఇన్‌కం తీసుకొని దానిలో 1/8 వస్తే ఫుల్ రెమిషన్, లేకపోతే 1/4 వస్తే హాఫ్ రెమిషన్, అలాంటిది ఒక ప్రపోజల్ పంపిస్తున్నామని వారు చెప్పారు. దానిని వెంటనే పరిశీలించి ఫేమిన్‌కు సంబంధించిన విషయంలో కూడా మేము పునరాలోచించాలనే ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

రిలీఫ్ ఆపరేషన్స్‌లో ఎక్కడా లోపం జరగలేదని, అంతా సరిగ్గా జరిగిందని చెప్పే మనిషిని కాదు ఇంత పెద్ద ఎత్తున జరిగేప్పుడు ఎక్కడో ఒక చోట లోపం జరుగుతుంది, నీ సోదరుడు, నా సోదరుడు అధికారులుగా పని చేసేప్పుడు అందరూ సత్యహరిశ్చంద్రులని చెప్పలేను. ఎక్కడో లోపాలు జరుగుతాయి, ఆ లోపాలు సరిదిద్దడానికి అచ్చన్నగారు చెప్పినట్లు రంధ్రాన్వేషన కాదు రంధ్రం పడకుండా చూసే ప్రయత్నానికి మా ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా వుంటుందని మనవి చేస్తున్నాను తగిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నాం. వెంకయ్యనాయుడుగారు చెప్పారు—ఆవులపాకలో మేము పోతే ఈనాడూ యివ్వలేదని అన్నారు. ఎందుకు ఈ అనూత కల్పనలు? 19వ తేదీ నాడు. - 16వ తేదీ నాడు నేనూ, సి. ఎం. గారు వెళ్లాము. 19వ తేది నాటికి, అప్పటికే చేయడం జరిగింది ఈ మాదిరిగా చెప్పుకుంటూ పోతే ప్రజలు అసెంబ్లీ మీద విశ్వాసం కలిగిన పెద్దలను మనం ఎందుకు తప్పుదారి పట్టించాలి?

యథార్థం తెలియకుంటే నాకు వ్రాయమనండి, లేకపోతే అధికారులకు చెప్ప మనండి. వెంకయ్యనాయుడుగారికి అధికారులు జవాబు చెప్తారు. ఎవరికైనా ఏ పరిస్థితులల్లోనూ ఎక్స్‌గ్రేషియా అతి త్వరలోనే అందజేయడం జరిగింది. పొరపాట్లు జరిగివుండవచ్చును. నేను కాదనను. అటువంటి వాటిని సవరించుకోవడానికి, వాటిని కరెక్టు చేసుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే. శ్రీనివాసులు రెడ్డిగారు కోటా, వాకాడు—ఆ రెండు గ్రామాలను విడిచి పైకి రారా వారు చెప్పారు మా గ్రామాలలో ఎక్కువ యిచ్చారు అని. వారే వ్రాసారు రామన్ గారికి పెద్ద ఉత్తరం. An I.A.S. Officer should enqnire into this and take action ఐ. ఏ. ఎస్. ఆఫీసరు ఎంక్వయిరీ చేశారు, The whole allegation is not proper అని వారు చెప్పినట్లు నాకు యిప్పుడే కలెక్టరు గారి రిపోర్టు అందింది ఆ ఎలిగేషన్ ఒకటి వుందని కూడా నాకు తెలియదు.

Sri Nallapareddi Sreenivasul Reddi:—After two weeks that is done.

శ్రీ ఎస్. జనార్ధన్ రెడ్డి:—రిపోర్టు చేసిన దాని మీద కోరిన ఎంక్వయిరీ అని కాదు. దానిలో వున్న ఫ్యాక్ట్స్ మీద ఎంక్వయిరీ వేశారు. అలాగే వెంకటగిరి తాలూకాలో యివ్వలేదని ఒక అభియోగం. సుందర రామిరెడ్డి గారు ఆయన తాలూకాలో యిచ్చారని చెబుతున్నారు 12 వ తేదీ రాత్రి వెంకటగిరి తాలూకాలో, ఆత్మకూరు, రాపూరు తాలూకాల్లో అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. వారు తిరిగి వెళ్లే లోపల డిప్యూటీ తహసిల్దారు, ఆర్. ఐ. అక్కడ వున్న వాళ్ళను ఎన్యూమరేట్ చేయడం జరిగింది. శ్రీనివాసులు రెడ్డిగారు అక్కడవున్న సబ్ కలెక్టరుతో ఒక మీటింగు పెట్టారు. దానిలో వాళ్లిద్దరు సంతకం పెట్టినటువంటి కాగితం వుంది. ఏండెంటిపై చేసినటువంటివి 32 విలేజెస్ వున్నాయి 32 విలేజెస్‌కు యిచ్చారు. ఆ తర్వాత లిబరలయిజుగా యివ్వమన్నప్పుడు ఆ తాలూకా అంతా పంచడం జరిగింది. నా దగ్గర పంచినటువంటి మొత్తాలతో సహా వున్నాయి. ఎంతెంత వారికి పంచడం జరిగింది ఏమేమి చేయడం జరిగింది నా దగ్గర వున్నాయి. ఇందులో రాజకీయాలు ఏమీ లేవు. వెంకటగిరి తాలూకాలో వున్నది ఆయన ప్రజలో? నేను ఆంధ్ర ప్రదేశ్‌కు రెవెన్యూ మినిస్టరును కాదా? దీనికి అభూత కల్పన చేసి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు తీసుకువచ్చి గత పర్యాయం మండలి వెంకటకృష్ణారావుగారికి దివి, దివి అని ఏ విధంగా అన్నారో ఆ విధంగా తయారు చేయడానికా? నా సంతృప్తి మేరకు నేను ప్రయత్నం చేసాను, నాశనాన్ని ఎక్కువగా దెబ్బతిన్న ప్రకాశం జిల్లాకే ఎక్కువ ఖర్చు పెట్టానని నేను మనవి చేస్తున్నాను. టంగుటూరులో రెండు రోజులవరకు ప్రయాణం చేయడానికి వీలు లేకపోతే, రాత్రి ఒంటిగంట వరకు నేను, కలెక్టరు గారు అందరూ కూర్చుని ఇంజన్సు పెట్టి క్లియరెన్సు చేయడం జరిగింది. ఇది కాదంటారా? ఉపన్యాసాలు చేయడం చాలా సులభం. నిందలు వేయడం చాలా సులభం. యథార్థ విషయాలు దృష్టికి తీసుకువచ్చి, విమర్శనాత్మక

దృష్టికి మాట్లాడి, దానిని నవరించడానికి ప్రభుత్వానికి సహకరించమని నేను మనవి చేస్తున్నాను. ప్రతి పక్షాలనుండి ఈ సారి మంచి సూచనలు ఎక్స్‌పెక్ట్ చేశాను. కాని ఈ ఆరోపణలు ఏమిటి? ఒంగోలు లో 10 పెర్సెంట్, 20 పెర్సెంట్ ఇంజినీర్స్‌కు అని అన్నారు. ఒక సాదృశ్యం ఆయన చెప్పారు. నోట్ చేసుకున్నాను. కావలిలో ఒక సూపర్ వైజర్ లక్షా చిల్లర అని అన్నారు. నేను ఎంక్వయిరీ చేయిస్తాను. దానికి బాధ్యులెవరో వారిపై తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. అలాంటివి ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకురండి. తప్పకుండా చర్య తీసుకుంటాము. పూల సుబ్బయ్యగారు చెప్పినాసరే దీనిలో నిర్మొహమాటంగా, తుఫాను కార్యక్రమాలలో ఎక్కడ తప్పు జరిగినా తప్పకుండా చర్య తీసుకుంటాము. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు ప్రత్యేకంగా చర్య తీసుకుంటున్నాను అని. దీనికి ఒక విజిలెన్సీ కూడా వేశారు. అక్కడ వారి చోట్లో ఇస్తున్నారు, వీరి చోట్లో యిస్తున్నారు అని చెప్పడం కాదు. ఎప్పుడు చెబుతున్నారు. అదృష్టవశాత్తు మహాత్మాగాంధీ గారు కూడా బ్రతికి వుంటే వారిమీదకూడ చెప్పగలిగిన ప్రతిపక్షాలవారు వుండేవారు.

శ్రీ పి. సుందరయ్య:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ మహాత్మాగాంధీని రంగలోకి తీసుకురావడం మంచిది కాదు. చనిపోయిన మహాత్మాగాంధీగారు వుండి వుంటే వారిమీద కూడా అభాండాలు వేసే ప్రతిపక్షాలు వున్నాయి అంటే ఇది ప్రతి పక్షాలను గాలకర చేయడం మహాత్మాగాంధి మీద ఆ రకంగా వేసే వాళ్ళు ఎవరైనాసరంటే మహాత్మాగాంధి అంటే తెలిసీ తెలియకుండా ఏ కాలం లోనో పుట్టిన వాళ్ళు చేస్తే చేయాలి తప్ప అటువంటిది బాధ్యతాయుతమైన మంత్రిగారు శాసన సభలో అనడం భావ్యంకాదు. ఇప్పుడు మహాత్మాగాంధీగారు వున్నాకూడా ప్రతిపక్షాల పని అలాంటి వాళ్ళ మీద అభాండాలు వేయడం అనా? ఆయన మహాత్మాగాంధీ అనుకుంటున్నారేమో నాకు తెలియదు. ఇది చాలా ఆబ్జెక్షనబుల్ మేటర్ అని ప్రొటెస్టు చేస్తున్నాను.

12-20 p.m. శ్రీ ఎస్. జనార్థన్ రెడ్డి:—ఇక వాలంటరీ ఆర్గనైజేషన్స్ మాకు కోఆపరేట్ చేయడం లేదనీ, నిధులు రావడం లేదని అంటున్నారు. నిజంగా ప్రపంచంనుంచి నిధులు సేకరించి వుండాలంటే-నిజంగా ఆరాత్రికి మనుషులను తీసుకురాకుండా వదలి వేసి వుంటే-వాళ్ళు చెప్పినట్లు 50 వేలు 60 వేల మంది చనిపోయివుంటే ఇక వాలంటరీ ఆర్గనైజేషన్స్ యితర దేశాలనుండి వచ్చే వారేమోకాని, ఇప్పుడు కూడా చాలా మంది వస్తున్నారు. గత పర్యాయం గుణపాఠం కూడా ఈ విషయంలో నేర్చుకున్నాం. అయితే ఒక అసోసియేషన్ వారు ఆ డబ్బు 60 రోజుల్లోనే ఖర్చు పెట్టాలి, ఒక ఆర్గనైజేషన్ 90 రోజుల లోపలే ఆ డబ్బు ఖర్చు పెట్టాలి అంతే కాని ఊరూరా తడికెలు కట్టి, నాలుగు పుల్లలు నాటి, 800 రూపాయలు, 200 రూపాయలకు టెంపరెరీ షెల్టర్స్ అని కట్టారు. ఆ 800 రూపాయల యిల్లు ఏమైందో తెలియదు, దివిసీమలో కొన్నిచోట్ల ఒక లారి సామాను తీసుకొని ఒక చోటికిపోతే, ప్రతి దఫా ఆ లారి అక్కడివరకే పోయేది. ప్రతిసారి ఆ గ్రామాలకే అందేది. అయితే ఈ దఫా అలా కాకుండా రిలీఫ్ ఆపరేషన్స్‌లో ఏ ఆర్గనైజేషన్ అయినా యిన్వాల్వ్ అయితే, వారు గుడ్డలు ఇవ్వనీయండి, బియ్యం

ఇవ్వనీయండి, అది కలెక్టరు ద్వారానే జరగాలి, కలెక్టర్లును కాంటాక్టు చేసి జరగాలి. ఏ గ్రామానికి వెళ్ళాలో కలెక్టర్లను కాంటాక్టు చేసి చేయమని చెప్పడం జరిగింది. కలెక్టర్స్‌ను కంటాక్టు చేయమని మిమ్ములనందుకు రిస్ట్రిక్టు చేస్తారు అనే ధోరణి ఏమైనా వుందేమో నాకు తెలియదు. కొన్ని ఆర్గనైజేషన్స్ చేసాయి. ఇప్పుడు హౌసింగ్ ప్రోగ్రాంలో ఇన్వాల్వ్ కావాలని చాలా ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చాయి. అటువంటి వాలంటరి ఆర్గనైజేషన్స్‌తో నేను గత 17వ తేదిన మీటింగు పెట్టడం జరిగింది. తిరిగి 21 తేదిన వారిని కలుసుకొని ఒక మాట చెప్పాను. గత పర్యాయం దివిలో ఇళ్ళు కట్టినప్పుడు ప్రభుత్వం ఏ విధంగా 50 పర్సెంట్ మ్యాచింగు గ్రాంట్ ఇచ్చిందో, ఈ దఫా కూడా అలాగే ప్రభుత్వం మ్యాచింగు గ్రాంట్ ఇస్తుంది, మీరు ముందుకు రండి, తప్పకుండా చేస్తుంది అని. ఒకాయనకు 2 00 రూ.లతో 100 చదరపు అడుగుల స్థలలో యిల్లు కడితే, మరో ఆయనకు 1000 రూ.లతో యిల్లు కడతామంటే, ఈ బేధాలు వస్తాయి. ఎవరు కట్టినా ప్రభుత్వ బాధ్యతే కాబట్టి దానికి ఆస్కారం యివ్వకుండా... కొన్ని ఆర్గనైజేషన్స్ చేశాయి అంతేకాదు. ఇప్పుడు పర్మనెంట్‌గా హౌసింగ్ ప్రోగ్రామ్‌లోవచ్చి యిన్‌వాల్వ్ కావాలని చాల మంది వచ్చారు అలాంటి వలంటరీ ఆర్గనైజేషన్స్ 17 వ తేదీ మీటింగ్ పెట్టడం జరిగింది. గత పర్యాయం దివిసీమలో ఇల్లు కడితే ఏ విధంగా 15 పర్సంట్ మాచింగ్ గ్రాంట్ ప్రభుత్వం యిచ్చినదో అదేవిధంగా ఇప్పుడు ప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ యిస్తుంది. మీరు డిజైన్ చేసిన ఇళ్లు వేరుగా వుంటే తప్పకుండా చూస్తాము. ఒక ఆయనకు 3,500 రూపాయలతో 100 చ.అ. ఇళ్ళు కడితే మరొక ఆయనకు 10 వేల రూపాయలతో యింకో దగ్గర కడతాము అంటే ఈ భేదాలు తీసుకురాకండి ఎవరు కట్టినా ప్రభుత్వమే బాధ్యత కాబట్టి దానికి అస్కారం యివ్వకుండా ఈ లిమిటెడ్ స్పెసిఫికేషన్స్‌లో ఏదైనా చేయాలన్నా ఎక్కువ ఖర్చు పెట్టాలన్నా చేయండి గాని ఈ స్పెసిఫికేషన్స్‌లో చేయండి అని చెప్పడం జరిగింది. వలంటరీ ఆర్గనైజేషన్స్ అంగీకరించాయి. ఈ మేరకు చాల వరకు కృషి జరుగుతున్నది. వలంటరీ ఆర్గనైజేషన్స్ సహాయం లేదని కాదు. చీఫ్ మినిస్టర్ గారి నిధికి ఇప్పటికి ఒక కోటి 12 లక్షల రూపాయలు రావడం జరిగింది. ప్రధాన మంత్రి గారు కొంత ఇవ్వబోతున్నారు. వాటిని శాశ్వతమైన పథకాలకు వినియోగ పెట్టాలని మన ముఖ్యమంత్రిగారి యోచన అని మనవిచేస్తున్నాను. హెలికాప్టర్స విషయం లచ్చన్నగారు చెప్పారు. హెలికాప్టర్స్‌లో పోయినా దేనిలో పోయినా వినోదం ఏమి కాదు. ఎప్పుడు ఏ ఇంజన్ ఏమి అవుతుందో ఎవరికి తెలియదు. వినోదాల కోసం ఎవ్వరూ వెళ్ళలేదు. శ్రీనివాసుల్ రెడ్డిగారు చెపుతున్నారు. మద్రాసులో ఎక్కితే అది నేరుగా నెల్లూరు పోవాలి అన్నప్పుడు ఆర్డర్స లేవు అన్నారు. అని. ఇవన్ని కరెక్టు కాదు అని మనవిచేస్తున్నాను. మేము ఎక్కిన హెలికాప్టర్ వారికి యిచ్చిన కమాండ్ ప్రకారం ఒంగోలుకు పోతాము అంటే మా ప్రోగ్రామ్ సూళ్ళూరు పేటలో వేసుకొన్నాము. సూళ్ళూరు పేటలో ప్రజలు ఏమి అవుతారంటే మాకు తెలియదు అంటే అలా వున్నది కోఆపరేషన్‌ని మేము వెనక్కు వెళ్ళడం జరిగింది. వెనకకు త్రిప్పండి, సరాసరి ఒంగోలుకు

కాదు. సాయంకాలానికి ఒంగోలు చేరాలి. సూళ్ళూరుపేట, గూడూరు, కావలి, ఒంగోలు చూసుకుంటూ వెళ్ళాలి. అని వెనకకు వెళ్ళి సి.ఎమ్. గారు ప్రొటెస్టుచేస్తే ఏయిర్ ఫోర్స్ ఏరియా కమాండర్ జాన్‌గారు తప్పు జరిగిందని చెప్పి పర్సనల్‌గా విమానం ఇచ్చి మనిషిని పంపించి వెళ్ళడం జరిగింది, ఈ లోపల కారులో పోకూడదా అన్నారు. కారులో పోయినా, హెలికాప్టర్‌లో పోయినా ప్రజలను కలుసుకోవాలనేదే ఉద్దేశ్యం. దెబ్బతిన్న ప్రజలందరిని ఏ ముఖ్యమంత్రిగారు కలుసుకోలేరు. ఏ ప్రధానమంత్రి కలుసుకోలేరు. పోయి అక్కడ కొంతమందిని కలుసుకొని నాయకులతో చర్చించి ఏదైనా చేయడానికి సహకారం వున్నదా, ఏమి చేయగలము అనే దృక్పథంతో చూశాము. ఎప్పుడైనా ముఖ్యమంత్రిగారు యిన్ని దఫాలు వెళ్ళారా? పెద్దలు సుందరయ్యగారు అన్నారు. ముఖ్యమంత్రిగారు వెళ్ళినప్పుడు ఈ హంగామా తగ్గిస్తే బాగా ఉంటుంది అన్నారు. డిసెంబరు 22వ తేదీ వారు చీఫ్ సెక్రటరీ ద్వారా ఇచ్చిన తాఖీదు చదివి వినిపిస్తాను.

"The Chief Minister has observed that a large number of officers are following the Chief Minister during his tours in the districts. While the officers connected with the programme of the Chief Minister should be available for giving the required information, too many officers accompanying the Chief Minister in their vehicles is neither necessary nor desirable and hence take steps."

ఇది ఎప్పుడో యిచ్చారు. చాల మంది వెహికల్స్ వేసుకొని వెనక వచ్చి పోలీసు బందోబస్తు పూరాగా కావాలనే మనస్తత్వం ఈ ప్రభుత్వానికి లేదు. ప్రజలలో నుంచి ఎన్నుకోబడి ప్రజలకు పోలీసుల ద్వారా చేయించాలని లేదు. నెల్లూరులో లాఠి చార్జికి తీసుకురావలసిన అవసరం ఏమి వున్నది? కావలిలో ఫైరింగు దాకా తీసుకురావలసిన అవసరం ఏమి వున్నదని అన్నారు దీనికి కారకులు ఎవరు? నేను చెప్పడం మంచిది కాదు. కాని గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. వెంకయ్యనాయుడుగారితో అడిగాను. ఎందుకు తీసుకువచ్చావయ్యా వీరిని అని. నేను తీసుకొరాలేదు, ఎవరో పో అన్నారు. జనతాపార్టీ అధ్యక్షుడిని వారు యిద్దరు సి ఎమ్. గారి కొరకు వచ్చి ఉంటే ఈ మాదిరి ముఖ్యమంత్రిగారి కోసం వచ్చినారని వారిని మాట్లాడమని ఎందుకు చెప్పలేదు అని నేను అడిగాను. అరగంట సేపు ముఖ్యమంత్రిగారితో కూర్చున్నారు. అందువల్ల మనవి చేస్తున్నాను. ఇవన్నీ అభూత కల్పనలు అని. వీటికి జవాబు చెప్పడానికి నాకు అవసరం లేదు. ఇటువంటి అబద్ధాలతో నిమిత్తం లేదు. నేను ఉన్నాను అక్కడ.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—బైటకు వస్తారు. మాట్లాడుతాము అని మైక్ తీసుకు రమ్మని బైటకురాలేదు. ఎన్ని చెప్పినా ప్రజలను నమ్మించలేరు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఎవరయ్యా నీ ప్రజలు. నీ దగ్గర వుండే ప్రజలు. నీ ప్రజలు అంటే పోయి కావలిలో యానాది రెడ్డిగారి చాలెంజిని ఎదుర్కోరాదా? ఎందుకు ఈ గుర్తు చూసి భయపెడుతున్నారా? నాతో కూడ రా. కావలిలో నిలబడదాము రా, మీరు చేసే సవాల్‌లు చాల చూశాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆయన పొరపాటున అసెంబ్లీకి వచ్చారు.

శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి) :—ఆయన చాలెంజ్ చేసేటప్పుడు మీరు గమ్మున కూర్చున్నారు. మీరు పోటీ చేయండి.

Sri N. Janardhana Reddy :-I challenge.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—బైట వారు వెయిట్ చేస్తున్నారు. కలవమని చెపితే రాలేదు. ఈ విధంగా చెప్పడం సరికాదు.

Sri N. Janardhana Reddy :-I take this Housc into confidence. I asked him. I asked Mr. Bhaktavatsala Reddy, President of the Janata Party. Why should I bluff.

శ్రీ పి సుందరయ్య :—మైక్ తెమ్మని చెప్పి, ముఖ్యమంత్రిగారు నేను మాట్లాడుతాను అని చెప్పిన తరువాత అది కూడ డినై చేస్తున్నారా?

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి :—సుందరయ్యగారు నా మీద కాన్ఫిడెన్స్ ఉంచితే మైక్ యివన్నీ అబద్ధం జరుగుతున్నది ఏమి సి.ఎమ్. గారికి తెలియదు. ఆయన నడిచి పోయారు మనుష్యులు కూర్చుని ఉన్నారు. కొంతమంది వచ్చి వారిని గబుక్కున పోనీయకుండా చేశారు. దానికి లారీ చార్జి ఇక్కడ నాంది ఎవరు పలికినారని రాజేశ్వరరావుగారిని అడుగుతున్నాను. రాజకీయాలకు నాంది పలికినది ఎవరు? ముఖ్యమంత్రిగారా? మా ప్రభుత్వమా? మా పార్టీయా? నెల్లూరు టౌన్‌లో ప్రతి పార్టీవారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు స్వస్తి చెప్పి అందరము కలిసి పని చేద్దామని మనవి చేస్తున్నాను రాజకీయంగా వాడుకోవాలనే దురుదేశం మాకు లేదు నాలుగు బస్తాలు పంచితే రెవెన్యూ మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి కీర్తి ప్రతిష్టలు వస్తాయా? ఇది మా సొత్తా, చెన్నారెడ్డిగారి సొత్తా? తెలియదా ప్రజలకు. ప్రజలు అంత గ్రుడ్డి వారు కారే? దీనికి ఎందుకు అంత అభూత కల్పన చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

నిరంజనరావుగారు చెప్పారు. అ ప్రాంతంలో శిస్తులు వారి విషయంలో 12-30 p.m చెప్పారు. ఆదేశాలు యివ్వడం జరిగింది. నెటైవ్ వాటర్ ఏమి చేస్తారు అని అడిగారు. గత పర్యాయం మాదిరి 250 రూపాయలు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను, వీవర్స్ విషయంలో యింకా జి. ఒ. యివ్వలేదు అన్నారు. జి. ఒ యివ్వడం జరిగింది? అయితే కేంద్ర ప్రభుత్వంతో యింకా సంప్రదింపులు జరుపుతున్నాము. 250 రూపాయలు కాకుండా పూర్తిగా దెబ్బతిన్న మగ్గానికి 400 రూపాయలు, కాస్త దెబ్బతిన్న మగ్గానికి 300 రూపాయలు అని కేంద్రంతో యింకా మాట్లాడుతున్నారు. అనుకూల వాతావరణంలో వున్నదని మనం వింటున్నాము. ఇచ్చినప్పుడు దానితో పాటు యిది కూడ యిస్తారు. అయినా కూడ ఆదేశాలు యివ్వడం జరిగింది. ఈ రోజు నుండి నెల్లూరు ప్రకాశం జిల్లాలలో ఈ డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని మనవి చేస్తున్నాను. సుందరయ్యగారు చెప్పిన మాటలు. లచ్చన్నగారు చెప్పిన మాటలలో ఎక్స్‌గ్రేషియా పేమెంట్ 75

లని, 30 అని కాకుండా 150 రూపాయలు యివ్వమని సలహాలు యిచ్చారు. ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను. 150 రూపాయలు యివ్వాలని గత పర్యాయం నిర్ణయించినప్పుడు 7 వ ఫైనాన్స్ కమీషన్ క్వశ్చన్ చేసినది. 150 రూపాయలు కూడ ఎక్కువ, ఎందుకు యిస్తున్నారని, అయినా చాలా దెబ్బ తిన్న దానివల్ల, అనూహితంగా, అన్ ప్రిసిడెంట్ గా జరిగింది కాబట్టి గతపర్యాయం యివ్వడం జరిగింది. అదే అన్ ప్రిసిడెంట్ కాబట్టి ఈ దఫా కూడ యివ్వటం జరిగింది. వారు చెప్పినట్లు కొన్ని లోపాలు జరిగి ఉండవచ్చు. 75 లేకపోతే 30 ఎక్కడైనా యిచ్చారని, మహబూబ్ నగర్ జిల్లాలలో వారు చెప్పినట్లుగా ఉండవచ్చు, వాటిని తిరగతోడడం కంటె యిటువంటివి జరగకుండా చూసుకోడానికి అస్కారం ఉంటుందని మనవిచేస్తున్నాను. సుందరయ్యగారు చెప్పినట్లుగా లోన్ సిస్టమ్‌లో యివ్వడం సాధిస్తే బాగా ఉంటుందేమో అంటె వరుసగా మూడు సంవత్సరాలు దెబ్బతిని లోన్స్ పోస్ట్‌పోన్ అయ్యేటటువంటి వారికి రాయితీలు యివ్వాలని రిజర్వ్ బ్యాంక్ స్పెషల్ ఆఫీ రు ధోలేగారు కొన్ని రికమెండేషన్స్ చేశారు. ఆ రికమెండేషన్స్ యిన్‌కార్పొరేట్ చేయడానికి యిది సమయం. మాకు సహాయం చేయండి అని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. దీనివల్ల కొన్ని కోట్ల రూపాయలు అచ్చుకోవలసి వున్నది. ఇది అవసరం. గత పర్యాయం షార్ట్ టరమ్ లోన్స్ తీసుకొని ఆ సంవత్సరం దెబ్బ తిని. దానిని మిడ్ టరమ్‌గా కన్‌వర్ట్ చేసి తిరిగి దెబ్బతిని అప్పుడు కట్టలేక లాంగ్ టరమ్ క్రింద కన్‌వర్ట్ చేసి మరల యిప్పుడు తయారు అయితే బాగా లేదు కాబట్టి ఆ ఋణాన్ని మాఫీ చేయాలని ప్రభుత్వానికి యోచన. ఇటువంటి వాటిలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారం, అందరితో కలిసి కోఆపరేట్ చేయాల్సిన అవసరం వున్నదని దాని విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ యింటరెస్ట్ 4 పర్సంట్ యిస్తే బాగా వుంటుందని ప్రభుత్వానికి ఉన్నట్లుగా ఆ డాక్యుమెంట్‌లో వున్నది. ఈ విషయంలో మాట్లాడడం జరిగింది. డిఫరెన్షియల్ రేట్ కాకుండా స్పెషల్ యింటరెస్ట్ మామూలు కమర్షియల్ బ్యాంక్, యితర బ్యాంక్స్ తీసుకొనే రేట్ కాకుండా యింకా తగ్గించి 6 పర్సంట్, 7 పర్సంట్ యిచ్చే విషయం యోచన వున్నదని మనవి చేస్తున్నాము. బారెన్స్ విషయం చెప్పారు. 20 పర్సంట్ 30 పర్సంట్ యిర్‌స్పెక్టివ్ ఆఫ్ ఫార్మర్స్ యివ్వాలనే ధోరణి వున్నది. శాండ్ కాస్ట్, పెద్ద రైతు అయినా చిన్న రైతు అయినా పర్సంట్ బేర్ చేయడానికి ప్రభుత్వం ఆదేశం యిచ్చినది. దీనిని అమలు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ టీమ్‌ను వెంటనే పంపించినది. వెంట వెంటనే మాకు ఉన్నటువంటి కష్టాలను నష్టాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు దానిపై కొంత యోచించి కొంత మొన్న ఇవ్వడం జరిగింది. దానితో అది క్లోజ్ చెయ్యకుండా, మా సాధకబాధకాలు తెలుపమని, ఇర్రిగేషన్ పంచాయతీరాజ్ డిపార్టుమెంట్స్‌ను తిరగమని, జరిగిన నష్టాలను అంచనా వేసి, రైతులకు జరిగిన నష్టాలను తెలుసుకుని ఒక నివేదిక తయారు చేసి త్వరలోనే సెంట్రల్ టీమ్‌ను తిరిగి రప్పించి, వారి ముందు పెట్టి, వారు సానుభూతితో యీ విషయాలను కన్సిడర్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. రిజర్వ్

బ్యాంకు యీ విషయాన్ని చాలా సానుభూతితో ఆలోచిస్తున్నది. 'షెడ్యూల్ చెయ్యాలంటే రెవిన్యూ వారు ఇంత క్రాప్ పోయిందని వారి సర్టిఫికేట్ యివ్వాలి. అటావారి సర్టిఫికేట్ లేదు అని అంటే ఆ కండిషన్ కూడ వారు వెయివ్ చేశారు ఈ రిషెడ్యూలు విషయంలో వారు చాలా సానుభూతితో వున్నారు. అందువలన, ఆ విషయాలలో ఇబ్బంది వుండదని మనవిచేస్తున్నాను. ఎల్.ఎం.పిస్ 25 పర్సెంట్ వరకు బకాయి వుంటే, ఇంత పర్సెంటేజ్ వరకు అని రిజర్వు బ్యాంకు లోన్ యివ్వడానికి అవకాశం వున్నది. వీటి విషయంలో కూడ రిజర్వు బ్యాంకు ఒప్పుకుంటుంది. అందువలన, తుఫాను బాధితులకు సంబంధించి, రైతులను తప్పకుండా ప్రభుత్వం త్వరలోనే ఆయా పద్ధతుల ద్వారా ఆదుకుంటుందని నేను సభవారికి మనవిచేస్తున్నాను.

ఇంక, మహబూబ్‌నగర్ జిల్లా గురించి మిత్రులు శ్రీనివాసరావుగారు, నరసప్పగారు, జైపాల్‌రెడ్డిగారు చెప్పారు. నేను రెండు దఫాలు వెళ్ళాను. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్లో వెళ్లి శాసనసభ్యులందరిని కలుసుకున్నారు వారు 12వ తేదీన పర్యటించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో—అక్కడ నెల్లూరు, ప్రకాశంలలో కూడ—మాన్సూన్ త్వరగా వస్తుంది. అక్కడ వున్న ఇరిగేషన్ వనరులు త్వరగా బాగు చేయకపోతే లాభం లేదు. నేను కూడ చూశాను. అక్కడక్కడ పనులు చేస్తున్నారు. రిలాక్సేషన్ యిచ్చి యీ పనులు త్వరగా పూర్తి చేయమని యస్.సి.కి చెప్పడం జరిగింది. ఏ ఒకటో రెండో టాంక్సుతప్ప తక్కినవన్నీ పూర్తి చేసి, నీళ్లు స్టోర్ చేయడం జరుగుతుందని హామీ యిచ్చారు.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— రెవిన్యూ మంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లాకు ఎప్పుడు వచ్చారు ? 12-40 p.m

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : —6వ తేదీన. మొదట 23వ తేదీన వెళ్ళాను· తరువాత 6వ తేదీన వెళ్లాను. పోతే ఎందుకు పోయావు ? అంటారు. పోని దగ్గర ఎందుకు పోలేదు ? అంటారు. ఎట్లా ? ఇన్ని నాలుకలతో మాట్లాడితే ఎట్లా ?

18 వ తేదీ మీ కలెక్టరుగారికి స్వయంగా టెలిఫోన్ చేసి పరిస్థితిని గురించి కనుక్కోవడం జరిగింది. . . .

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—అచ్చన్న గారు, నేను స్వయంగా 27న వెడితే అంతవరకు ఒక కె.జి. గ్రెయిన్ కూడా డిస్ట్రిబ్యూట్ చెయ్యలేదు, ప్రభుత్వం ఒప్పుకున్నది. నేను అథారిటేటివ్‌గా చెబుతున్నాను. కలెక్టరు కూడ ఒప్పుకున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—శోభనాద్రీశ్వరరావుగారు మాట్లాడుతూ గరిక పాడు విషయం చెప్పారు. నేను రిపోర్టు కాల్‌ఫర్ చేస్తున్నాను. చర్య తీసుకుంటాము. ఇంక, కొన్ని ప్రాంతాలలో చాలామంది పార్టీరహితంగా పనిచేశారు. మార్కాపురంలో పూల సుబ్బయ్యగారు చాలా చేశారు. ఒక ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి తారతమ్యాలు లేకుండా చర్యలు తీసుకోవడానికే ప్రభుత్వం

ప్రయత్నిస్తుంది. అయితే యిటువంటి పెద్దయెత్తున జరిగే కార్యక్రమాలలో తప్పకుండా ఎక్కడయినా కొన్ని లోపాలు వుంటాయి. దీనివలన ప్రభుత్వానికి కీర్తిప్రతిష్ఠలు రావు.

రాజేశ్వరరావుగారు వీవర్స్ గురించి చెప్పారు. వీవర్స్‌కు సంబంధించి నిన్ననే 50 లక్షలు కేటాయించడం జరిగింది. ఫిషర్‌మన్‌కు వలలు పోయినమాట నిజమే. వారికి సంబంధించి కూడా వెంటనే చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. అలాగే వారికి వెంటనే వృత్తిలోకి పోయే పరిస్థితి లేదు కాబట్టి మరో 20 కె.జిస్ రైస్ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించింది. కాటిల్ విషయంలో యానిమల్ హజ్బెండ్రీవారు శ్రద్ధ తీసుకుని చేస్తున్నారు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ విషయంలో సెంట్రల్ గవర్నమెంటు ముందుకు వచ్చినా, రాకపోయినా మీరు ఎందుకు చెయ్యగూడదని సుందరయ్యగారన్నారు. ఆ విషయం కూడా ఆలోచిస్తున్నాం. ఇంక, రైతు-కౌలు యీ విషయంలో, చిన్న రైతులు, కౌలుదారితో అండర్‌స్టాండింగ్‌తో వ్యవహారాలు జరుగుతూ వుంటాయి, ఈ విషయం కోఆపరేటివ్ డిపార్టుమెంటువారు ఆలోచించాలి. ఇటువంటి వారికి కూడా లోన్‌కు ఎలిజిబిలిటీ క్రిందకు తీసుకోవాలని ప్రయత్నం జరుగుతున్నది. వెయ్యి రూపాయలు కాకపోయినా, కొంతవరకయినా లోన్ ఫెసిలిటీ కలగ జెయ్యాలని ఆలోచిస్తున్నాం.

శ్రీ గౌతు లచ్చన్న :—ఆకు తోటలు, అరటి తోటల విషయం వుంది.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఏది ఏమైనప్పటికి, యీ కార్యక్రమానికి సంబంధించి మూడు రోజులు చర్చ జరిగింది. ఈ చర్చలద్వారా అనేక విషయాలు ప్రస్తావనకు వచ్చాయి, దీనివలన ప్రభుత్వం మరింత జాగరూకతతో పనిచేయడానికి యిది అవకాశం కల్పించిందని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—తుఫాను సహాయ కార్యక్రమాల వంటి అత్యవసర విషయాలలో సంకుచిత రాజకీయాలకు ఎవరు నాంది ప్రస్తావన చేసారనే దానిపై వారు సమాధానం చెప్పారు. నేను ఒకటి చెప్పదలచుకున్నాను. ఈ సహాయ కార్యక్రమాలలో అ నుండి క్ష-వరకు ప్రతిధ్వనిస్తున్నది రాజకియాలు తప్ప మరేమీ లేదు. దీనికి నాంది ప్రస్తావన చేసినది ప్రభుత్వం. కాదని వారంటే రాష్ట్ర స్థాయి కమిటీలను ఎప్పుడు వేసారు? తాలూకా స్థాయి కమిటీలను ఎప్పుడు వేసారు? తేదీలు చెప్పండి. అఖిల పక్ష గ్రామ స్థాయి కమిటీలను వేయడానికి ఇప్పుడు కూడా అంగీకరించలేదు కదా, నెల్లూరులో గలాభా జరిగిన తరువాత అఖిల పక్ష ఆందోళన ప్రారంభమైన తరువాత రాష్ట్ర స్థాయి కమిటీ వేసారు. తుఫాను వచ్చిన వెన్వెంటనే ఆ అత్యవసర పరిస్థితులలో అన్ని పక్షాల సహాయం తీసుకుంటే తప్ప ఈ సముద్రాన్ని ఈదమనే అభిప్రాయం ఉంటే ఈ తుఫాను వచ్చి వుండేది కాదు కదా. ఈ రాజకీయాలు వచ్చేవి కాదు కదా. పైనుంచి క్రిందివరకు ఎందుకు అఖిలపక్ష కమిటీలు వేయలేదో చెప్పగలుగతారా? రాజకీయాలు కారణం కాదని చెప్పగలుగతారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి.—సైక్లోన్ మాన్యువల్ లో నే ఉంది. దివిలో జరిగినప్పుడు వేసిన దానికంటె ఎక్కువగానే చేయడం జరిగింది. ఇందులో రాజకీయాలు ఏమిటి? జి. ఓలు అన్నీ ఇచ్చాము.

శ్రీ పి. సుందరయ్య:--మేము రైజ్ చేసిన ప్రధానమైన పాయింట్ల పై మంత్రిగారు ఏమీ చెప్పనందుకు విచారంగా ఉంది. చెప్పదలచుకోక పోతే బలవంతంలేదు. ఐదు సంవత్సరాల లోపల వయస్సు ఉన్నవారు చచ్చిపోతేవారికి ఎక్స్ గ్రేషియ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? రెండు-అఖిల పక్ష కమిటీలను గ్రామ స్థాయినుంచి వేస్తారా వేయరా? దీనిని బట్టి ఇందులో ఎంతవరకూ రాజకీయాలున్నాయో తెలుస్తుంది దానిని బట్టి సహకారంకూడా. అక్కడ ఒక పార్టీకి చెందిన శాసన సభ్యుడు లేక పోతే ఇటువంటి కొంత తీసుగుడు మాకు అక్కరలేదు. మూడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నోట్ లో అదనంగా సహాయం గురించి ఉంది. వాగ్దానం చేసినప్పుడు అమలు జరిపే బాధ్యత ముఖ్యమంత్రి పైన ప్రభుత్వం పైనా ఉంది. కేంద్రాన్నో దేవుణ్ణో దెయ్యాన్నో అడ్డం పెట్టుకుని మానడానికి లేదు. 13-14 పేజీలలో "One of the methods which should be considered in this con ext, is that, the existing overdues may have to be blocked for a period of 5 years, so that every year commencing from 1980-81, one fifth of the blocked overdues may be added to the demand and recovered every year." అన్నారు. కేంద్రం, రిజర్వు బాంక సహకారం చేస్తే మంచిదే లేనప్పటికి ముఖ్యమంత్రిగారి ప్రకటనను అమలు చేస్తారా? అదే పేజిలో "though it is not the normal practice to write off such arrears, in view of the repeated natural calamities we have to think in terms of writing off the overdues of 3 years and more or meeting the same from the bad-debt reserve and if such bad-debt reserve is exhausted or is not adequate we may have to meet the same as as part of cyclone relief operations." అన్నారు. మార్జినల్ మనీ మాకు అక్కరలేదు. ఆ రకంగా కొన్ని కోట్లు అవుతుంది. మా వల్ల కాదని మంత్రి గారు అంటున్నారు. కేంద్రం ఇవ్వక పోయినా రాష్ట్ర బడ్జెటు నుంచి ఇస్తారా? నాలుగు—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వాటిని చెప్పనివ్వండి.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి :—14 పేజీలో ఉన్న దానిని గురించి సుందరయ్య గారు ప్రత్యేకం చెప్పారు కనుక మనవిచేస్తాను. మాకు కొంచెం టైం ఇవ్వండి. రిజర్వుబ్యాంకు స్పెషల్ ఆఫీసరు రామకృష్ణగారితో మాట్లాడుతున్నాం. పసిబిడ్డలు చనిపోయిన వారి గురించి చెప్పారు. ఈ రోజు సాయంత్రం కేబినెటు సమావేశంలో అది ప్రస్తావ కు వస్తుంది. తాలూకా స్థాయి వరకు కమిటీలు ఇప్పుడే ఉన్నాయి చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తున్నాయి. గ్రామ స్థాయి కమిటీలను ప్రస్తుతం మార్చే ఉద్దేశం లేదు. లోన్సు విషయం చెప్పాను. అంతా రాష్ట్ర ప్రభుత్వమే చేయలేదు. రిజర్వు బ్యాంకు నుంచి పొందవలసిన రాయితీలు చూడాలి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి, వారి టీం వస్తుంది. రాయితీలు ఇస్తే ఎంత భరించవలసి ఉంటుందో లెక్కలు తయారు చేయమని ముఖ్య మంత్రి గారు

నిన్ననే ఆదేశించారు వాటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడిన తరువాత ప్రభుత్వం నిర్ణయానికి వచ్చి సహాయం చేస్తుంది. అందులో ఉన్నవి ఎస్యూరెన్సెస్ అంటున్నారు. హామీ కాదని నేను అంటున్నాను.

శ్రీ పి. వెంకట్రావు :— క్రితం సంవత్సరం పశ్చిమ బెంగాలులో తుఫాను వచ్చినప్పుడు పరిశ్రమలకు రెండున్నర శాతం వడ్డీతో సహాయం చేసారు. ఆ రకంగా ఇక్కడే ఉండే చిన్న తరహా పరిశ్రమలకు సహాయం చేస్తారా అని అడిగాను జవాబు రాలేదు. పర్మనెంటు మెజర్సు విషయమై చెప్పలేదు. అవి కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— పారిశ్రామిక సంస్థలకు సంబంధించి వారు చెప్పింది ఒప్పుకున్నారు. నేషనల్ మిటిగేషన్ కమిటీ వారు 1354 షెల్టర్లు కట్టాలంటే ప్రభుత్వం మరల ఆలోచించి 1376 కట్టాలని నిర్ణయించారు. వీటిని ఫేజ్డ్ కార్యక్రమంగా చేయవలసిఉంది. ఎక్కువ ధనం కావలసిన పని. మిటిగేషను కమిటీ రిపోర్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేయలేనప్పుడు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి. కేంద్ర సహాయాన్ని కోరాము. ఇంతలో 500 షెల్టర్లు టేకప్ చేసి 75 పూర్తి చేసాం. ఇవి చాలా ఉపయోగపడ్డాయి. ఈ కార్యక్రమం కొనసాగిస్తాం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— గ్రామ స్థాయిలో కమిటీలు వేయము అని చెప్పారు. ఎవరెవరికి మీరు పంచినది లిస్టు ఇప్పిస్తారా ? వర్క్సు మీద 20–25 శాతం ఎక్కువ పెడుతున్నారు. ఎస్టిమెట్సు ఎట్లా వేస్తారో ఇప్పించండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— ప్రతి పంచాయితీలోను ఎవరెవరికి ఇచ్చారో నోటిఫై చేసారు. ప్రత్యేకంగా ఇక్కడ పెట్టవలసిన అవసరం ఏమి ఉంది ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— తాలూకా కమిటీలకు ఇప్పించండి వివరాలన్నీ.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— వారికి కావాలంటే ఇస్తారు.

శ్రీ శ్రీనివాసరావు : —మహబూబ్‌నగర్ జిల్లాను సైక్లోను హిట్ ఏరియాగా ఎపుడు డిక్లేర్ చేస్తారు? ఇప్పటికి ఒక జీవు కాదు, రెండు జీవులు పెట్టి అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు పట్టుకొంటున్నారని నిన్న ఉదాహరణ పూర్వకంగా చెప్పాను. వాటిని తక్షణమే ఆపుతారా?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— సైక్లోన్ ఏరియాగా డిక్లేర్ చేసినందువల్ల బెనిఫిట్ అన్నారు. నేషనల్ మిటిగేషన్ కమిటీ రిపోర్టులో వున్నది చదువు
12-50 p. m. తాను.

"A formal declaration about the concerned area as having been subjected to cyclone havoc should be issued by the State Government expenditiously so that timely help as permissible under Rules can be given to Government servents." స్టేటు, సెంట్రల్ గవర్నమెంటు సర్వెంట్సు సహాయం కోసము డిక్లేర్ చేస్తారు. దానికి నెల్లూరు, ప్రకాశం జిల్లాలు సైక్లోన్ ఏరియాస్‌గా డిక్లేర్ చేశారు. లోన్స్ కలెక్షన్స్ విషయంలో వెంటనే ఆదేశాలు ఇస్తాను

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అందరితో సంప్రతిస్తున్నామన్నారు. కమిటీలు వేశామన్నారు. G.O. No. 781 was passed on 12-6-1979. 12న పాస్ చేశారు. జిల్లాస్థాయిలో 6-6-1979. Both these G.Os. speak for themselves and the Government have appointed All Party Committees. 6న యిష్యూ చేసిన జి. ఓ.లో 'Parties which are not otherwise represented through Legislators' అని వుంది, మార్క్సిస్టు పార్టీ, కాంగ్రెసుపార్టీ జనత పార్టీల వారు దానికి ఒప్పుకోలేదని బాయ్‌కాట్ చేస్తే దానిని రెక్టిఫై చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అలా చెప్పినటుగా నాకు గుర్తు. చెప్పారని వారు ఒప్పుకుంటే జి.ఓ.ని ఎప్పుడు రెక్టిఫై చేస్తారు? తుఫాను వచ్చి నెల అయింది ఒక నెల అయినా కమిటీలు వేయకపోవడం పొరపాటు కాదా? బియ్యం గురించి 10 Kgs. of rice for family was given immediately gratuitous relief for all those whose houses have been damaged, an additional quantity of 10 Kgs. for family has been given as second instalment అని జి. ఓ వుంది. దానితో నిమిత్తం లేకుండా దీనితో నిమిత్తం లేకుండా అందరికీ రైస్ ఇచ్చామన్నారు. నేను దాన్ని ప్రత్యక్షంగా ఒప్పడానికి సిద్ధముగా వున్నాను. 500 కుటుంబాలకు బియ్యము యివ్వవలసిన అవసరం లేదని తహశీల్దారు, సబ్‌కలెక్టరు ఆర్డర్ చేశారు. గ్రామాలలో రణరంగము క్రింద మారింది. అందువల్ల 5 ఎకరాల నిబంధన లేకుండా పెట్టారేమో చెప్పాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్తు దగ్గరకు ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు ప్రజలను ఎవరు తీసుకువచ్చారు అంటే ఏమి చెప్పలేదు. అక్కడ వారి బాధలు ఎందుకు చెబుతున్నారు, ఎవరు వీరిని యిక్కడకు తీసుకువచ్చారని అంటే ప్రజలే వచ్చారు, వారితో ఎందుకు మాట్లాడ కూడదు అంటే రెవిన్యూ మంత్రిగారు బయటను వెళ్ళి తాను మాట్లాడుతాను అన్నారు. బాధలు చెప్పవలసిన కర్మ మాకు లేదు.

ప్రధాన మంత్రిగారితో ఇంటర్‌వ్యూ విషయం. ఇప్పటికి ఛార్జి చేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో ఎక్కువ జరిగింది. విజయవాడలో శోభనాద్రీశ్వరరావుగారిని బయటకు తీసుకువెళ్ళారు. ప్రధాన మంత్రిగారు వచ్చినపుడు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులు వారిని కలిసి వారినుంచి సమాధానం పొందే అవకాశం యిచ్చారా? వెంకయ్యనాయుడు—ఆరోపణల వెంకయ్యనాయుడు అన్నారు. దానిని నేను చాల గర్వపడుతున్నాను. ఇంత శాసన సభలో నాకు ఒక్కనికే అంత గౌరవం యిచ్చారు అంటే. అందరూ మాట్లాడడానికి భయపడుతున్నప్పుడు ప్రెస్‌వారు కూడ పబ్లిష్ చేయడానికి భయపడుతున్నప్పుడు నేను ఒక్కడినే ధైర్యముగా ఆరోపణలు చేస్తున్నానని సర్టిఫికెట్ యిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు నవ్వితే సంతోషముగా వుంది.

Sri N. Janardhan Reddy:—Sir I have already clarified.

శ్రీ బి. నిరంజనరావు (మల్లెశ్వరం):—దివి ప్రాంతములో ఫ్లడ్ బ్యాంక్ వేశామన్నారు. రక్షణ వచ్చింది అన్నారు. బందరులో కూడ లో లయింగ్

ఏరియాస్‌కి ఫ్లడ్ బ్యాంక్ వేస్తారా? దివి, బందరు తాలూకాలలోని రైతుల పైన పెనాల్టీలు రద్దు చేస్తారా?

శ్రీ యన్. జనార్దనరెడ్డి :—ఎఫెక్టెడ్ ఏరియాస్ విషయంలో యిప్పుడున్న పద్ధతి ప్రకారం పరిశీలన చేస్తారు. ఫ్లడ్ బ్యాంక్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆదేశమిచ్చారు నెదర్‌లాండ్ వంటి దేశాలనుంచి రిపోర్టులు తెప్పించుకుని దీర్ఘ కాల ప్రణాళిక క్రింద ప్లాను తయారు చేయాలని ఆలోచన ఉంది.

శ్రీ పి. సుందరయ్య :—ఏయే పంటలకు ఎంత సబ్సిడీ, ఎంత లోను అని ఒక లిస్టు యిచ్చారు. ఎకరానికి రు 400 అవుతుంది. 400 ఇస్తారా, 100 రూపాయలు యిస్తారా అనేది కాదు. సగము సబ్సిడీ, సగము లోన్‌గాను యివ్వాలని రైతులు అన్నారు. ఎకరానికి రు 2000 యివ్వాలని అంటున్నారు. వారిచ్చిన ఆర్డరు ప్రకారం నాలుగవ వంతు సబ్సిడీ యిస్తామని వుంది. 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట గలవారిని చిన్నకారు రైతులుగా పరిగణిస్తామన్నారు దీని కోసము.

శ్రీ యన్. జనార్దన్ రెడ్డి :—సెంట్రల్ టీమ్ ముందు పెట్టి, వారి అభిప్రాయం తీసుకొన్న తరువాత చేస్తాము. నోట్‌లో చెప్పినదానికి జి. ఓ. కు తేడా వుంది.

శ్రీ పి. సుందరయ్య :—మాకు యిచ్చిన జి. ఓ. లతో పాటు స్మాల్ ఫార్మర్ అంటే రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట కాదు. ఈ రిలీఫ్ ఆపరేషన్స్ కోసం 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట కలిగినవారు అని గవర్నమెంటు డిసైడ్ చేసినది అన్నారు మిగతా జి.ఓ. లతో పాటు ప్రభుత్వ నిర్ణయాన్ని కూడ ముఖ్యమంత్రిగారు చెప్పారు. సెంట్రల్ టీమ్ ముందు పెడతారా లేదా అనేది కాదు. ముఖ్యమంత్రిగారు చెప్పినదాని ప్రకారం 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాలు మెట్ట కలిగిన స్మాల్ ఫార్మర్స్‌కి నాలుగవ వంతు సబ్సిడీ వర్తిస్తుందని ఆర్డరు వుంది. సబ్సిడీ ఎకరానికి రు. 100 లు అవుతుంది. ఆ పేరుతో అప్పు అయినా యివ్వండి అంటే రు 400 ల కంటె

1-00 p. m. అప్పు యివ్వము, 100 రూపాయలు సబ్సిడీ యిస్తాము అన్నారు. లాంగ్ టరమ్ లోన్ రు. 10,000 వరకు యివ్వకపోతే చాల కష్టమనేది వుంది ఈ తూఫానులు, వరదలు తరచుగా వస్తున్నాయి. సబ్సిడీ పేరు పెట్టకుండా 4 శాతము వడ్డీపైన అప్పులు యివ్వాలి. దానిపైన కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతామంటే వారు పరిశ్రమలకు 2 శాతం వడ్డీపైన ఎట్లా ఒప్పుకున్నారు? చిన్న రైతులకు 4 శాతం వడ్డీపైన అప్పులుయిస్తారాలేదా? ఇంకా ఏమైనా మార్పులు చేశారాఅనేదిచెప్పాలి. వారికి వున్న భూమిని బట్టి, పంటను బట్టి 400 రూపాయలనే లిమిట్ కాకుండా ఎకరానికి యింకా ఎక్కువ అప్పు యివ్వటానికి సిద్ధంగా వున్నారా? మీరు ఇచ్చిన హామీ, చేయబోయేదాని గురించి చెప్పండి.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ముఖ్యమంత్రిగారి నోటు చదివి వినిపిస్తాను

The Government have decided that it would be fair in the context of a natural calamity of the magnitude of the recent cyclone, to treate farmers owing 5 acres of wet or 10 acres of dry land, on par with the small farmers, for purposes of extending the 25% subsidy on various loans advanced to agriculturists by the co-operative and commercial banks and the matter is accordingly being purchased with the Government of India.

శ్రీ పి. సుందరయ్య :— మధ్య చేరం చదవలేదు. నేను చదివి వినిపిస్తాను. Under the existing guidelines.. The Government have decided that it would be fair, in the context of a natural calamity of the magnitude of the recent cyclone, to treat farmers owning 5, acres of wet or 10 acres of dry land, on par with the small farmers for purposes of extending the 25% subsidy on various loans advanced to agriculturists by the co-operative and commercial banks and the matter is accordingly being pursued with the Government of India. అంటే సబ్జక్టు టు గవర్నమెంటు పర్మిషను అని అర్థం చేసుకోమంటారు? The Government decided ....I want to be very clear. Unless the Central Government agrees అని మీరు ఎక్కడా చెప్పలేదు

డా॥ ఎం. చెన్నారెడ్డి :—వారు ఇవ్వకపోతే మీరు ఏమి చేస్తారనే మాట సుందరయ్యగారు అడుగుతున్నారు వారితో మాట్లాడుతున్నాము. మా అభిప్రాయం చెబుతున్నాము పర్స్యూ చేయడానికి డిసైడ్ చేశాము. వారు ఇవ్వకపోతే ఏమి చేస్తామనేది ఇప్పుడే ఎలా చెబుతాము? ఇంగ్లీషులో వ్రాసింది. భాషలో పొరపాటు వుంటే వుండవచ్చు కాని మా వుద్దేశం అదే.

శ్రీ పి. సుందరయ్య :—సబ్జెక్టు టు కండిషన్ అని మీరు చెప్పవలసిన అవసరం లేదు. దీనిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించటానికి మేము ప్రయత్నిస్తున్నామని వేగ్ గా వదలిపెట్టారు. వారు యివ్వకపోతే మీరు యిచ్చే హామీ ఏమిటి? with firm decision we are trying to get all the resources whenever possible and we are trying to convince the Central Government to give it. అని అంతవరకే వదలండి. మీరు యింకోచోట we may have to meet the same as a part అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చెయకపోతే, రిజర్వు బ్యాంకు యివ్వకపోతే if such bad debt reserve is exhausted or is not adequate, we may have to meet the same as a part of cyclone relief operation, అని క్లియర్ గా ఇచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోతే గట్టిగా అడగవచ్చు. దానిని సాధించడానికి ప్రయత్నిస్తున్నామనే సంగతి వేరు కాని..... .....

Mr. Deputy Speaker :—There is no difference of opinion on that Mr. Sundaraiah garu.

డా॥ ఎం చెన్నారెడ్డి :—సైక్లోన్ రిలీఫ్ ఫండ్ అనేది 8½ కోట్లు ప్లస్ ఎడిషనల్ అమౌంటు అది మా ఒక్కరిది కాదు. జాయింటు డెసిషన్ కావాలి. 8 సంవత్సరాలు ఎరియర్సు వుంటే రైటాఫ్ చేయాలని రిజర్వు బ్యాంకును అడుగుతున్నాము. కోపరేటివ్ బ్యాంకులను అడుగుతున్నాము. వారు ఒప్పుకోకపోతే సైక్లోను రిలీఫ్ క్రింద తీసికొస్తాము. Cyclone relief is a

matter which should be agreed and decided upon jointly by the Central and State Governments Therefore, we have invited the second team and the Central Government was good enough to agree to send the second team once again and we are working out all these figures.

శ్రీ గౌతు లచ్చన్న :—చదివిన దానిలో 5 ఎకరాలు, 10 ఎకరాల వారిని మార్జినల్ ఫార్మర్సుగా ట్రీట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు అండర్ టెనెంట్సుకు కూడా ఈ సౌకర్యం కలుగచేస్తున్నారో లేదో స్పష్టంగా చెప్పాలి. సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస లిస్టు స్పెసిఫిక్‌గా రావటం లేదు. కొన్ని చోట్ల స్పెసిఫై చేసిన ప్రాంతాలలో లాండు రెవెన్యూ వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఏరియర్స వసూళ్ళు ఆపు చేశామని ప్రభుత్వం స్టేటుమెంటు ఇచ్చింది. కోపరేటివ్ సొసైటీ ఋణాలు కాని, గవర్నమెంటు అప్పులు మిగిలిన వాటి విషయంలో కాని ప్రభుత్వం మారిటోరియం ప్రకటించాలి. ఇకటాపర్స గురించి ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. వారి నుండి ఎక్సైజ్ డ్యూటి వసూలు చేయకుండా ఆర్డర్స ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—టెనెంట్సకు 750 రూపాయల వరకూ ఋణ సహాయం ఇచ్చే విషయం చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న —25 పర్సంటు సబ్సిడి 5 ఎకరాల వెట్‌కు, 10 ఎకరాల డ్రై గల వారికి ఇచ్చామన్నారు. అదే సౌకర్యం అండర్ టెనెంట్సకు కూడా ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—750 రూపాయలలోన్ ఇవ్వటానికి, సబ్సిడి ఇవ్వటానికి ప్రయత్నిస్తామని చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న :—టాపర్స విషయం చెప్పలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ప్రకాశం జిల్లాలో ఇరిగేషన్ డిపార్టుమెంటులో కంట్రాక్టు ఇచ్చే విషయంలో పెద్ద గోల్‌మాల్ జరిగిందని నేను స్పష్టమైన ఆరోపణ చేశాను. కొన్ని కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తున్నది. ఒకే వ్యక్తికి, ఆయన తమ్మునికి రెండు షెడ్యూల్స 25, 30 పర్సంటు ఎబౌ షెడ్యూల్ రేట్స ఇచ్చారని, నెల్లూరు నార్త్ డివిజన్‌లో 15 మందికి 40 పర్సంటు తగ్గించి ఇచ్చారని, దీనిపై ఏమీ చర్య తీసికొంటారని నేను అడిగాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:—నేను నా సమాధానంలో దాని గురించి చెప్పాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—నేను రుజువు చేయటానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—25 పర్సంటు కాదు 10 పర్సంటు ఎలిజిబిలిటి వున్నా దానిని తగ్గించి ఇస్తున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఎంక్వయిరి ఆఫీసర్‌ను పంపి విచారణ జరిపించండి.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:—ఎంక్వయిరీ చేసిన తరువాతనే చెబుతున్నాను. 1-10 p.m

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—సెక్రటరీ టు గవర్నమెంటును ఎంక్వయిరీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—టూపర్సు సంగతి టూప్ అయిపోయిందా?

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:— ఎక్కడెక్కడ డామేజ్ అయిందో మేము కలెక్టర్సును రిపోర్ట్సు పంపించమని అడిగాము. రాగానే వెంటనే చూస్తాము.

శ్రీ జి. లచ్చన్న:—సైడ్ ట్రాక్ చేస్తున్నారు ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో భూమి శిస్తు ఎలాగయితే వసూళ్ళను ఆపుచేశారో అదేవిధంగా చెట్టు పన్ను వసూళ్ళను ఆపడానికి ప్రభుత్వం స్పష్టంగా తాకీదులు యిస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:— వారం రోజుల్లో కలక్టర్సునుంచి రిపోర్ట్సు తెప్పిస్తాం.

శ్రీ జి లచ్చన్న : - డొంక తిరుగుడు సమాధానం వద్దు. ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో చెట్టు పన్ను వసూళ్ళను నిలుపుదల చేయడానికి ఒప్పుకుంటారా అంటే కలెక్టర్లను అడిగామంటే ఎట్లా? టూపర్సు అంటే వేళాకోళంగా వుందా వ్యవహారం?

Mr Deputy Speaker:—Heve you gone into that matter?

Sri G. Latchanna:— What is the harm in it? ఎందుకు చెప్పడానికి సందేహిస్తున్నారు? నాకు అర్థం కాలేదు. ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో చెట్టు పన్ను వసూళ్ళ గురించి చెప్పండి.

డాక్టరు యం. చెన్నారెడ్డి:—టూపర్సు గురించి. రైతులకుకూడ తీసివేశామనే మాట అనలేను. స్టే చేసి రిపోర్ట్సు తెమ్మన్నాము.

శ్రీ జి. లచ్చన్న :—స్టే అనే అడుగుతున్నాను.

డా యం. చెన్నారెడ్డి:—స్టే యిస్తాం. లచ్చన్నగారు చెప్పింది సబబుగా వుంది. సిమిలర్ కండిషన్సులో వారికికూడ స్టే యిచ్చి రిపోర్టు తెప్పించుకుంటాము. రిపోర్ట్సు తెప్పించుకున్నతరువాత ఏదైతే ల్యాండుమీద వ్యవహారం వుంటుందో చెట్టుకు సంబంధించికూడ అదే వుంటుంది.

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, రైతాంగం సహాయం విషయములో రెండున్నర ఎకరాల పైన 5 ఎకరాల లోపు మాగాణివారికి, 5 ఎకరాల పైన 10 ఎకరాల లోపు మెట్టవారికి త్వరలో మైనరు యిరిగేషను ప్రోగ్రాం క్రింద 50 పర్సెంటు సబ్సిడీతో సెంట్రల్ గవర్నమెంటు ఎప్రూవ్ చేయబోతుందని మొన్న బడ్జెటులో చరణ్‌సింగుగారు పెట్టారు. నేను మనవి చేసేది, యాని

మల్ హాస్బెండ్రీ గురించి. అది దానిలో లేదు ఎద్దు, బాతులు, గొర్రెలు, యిట్లా పశువులు కోల్పోయినవారు, స్మాల్ ఫార్మర్సుకన్నా పైవారు అయినప్పటికీ, వారికి గవర్నమెంటుతరఫున కొంత ఫైనాన్షియల్ హెల్ప్ యిచ్చి మిగిలింది బ్యాంకులనుండి అప్పు యిప్పించాలనేది ఒకటి. రెండవది, ల్యాండు రెవిన్యూ వసూళ్ళు ప్రస్తుతానికి వాయిదా వేశారు ల్యాండు రెవిన్యూ రిమిషను రిలాక్స్ చేసి వాస్తవంగా ఎంత పంట పోయింది అనేది చూచి రిమిషను యివ్వాలనేది ఆలోచించాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి . — నేను చెప్పినప్పుడు శోభనాద్రీశ్వరరావుగారు లేరు. తిరిగి చెప్పమంటే ఎట్లా ? ప్రత్యేకమైన పరిస్థితులలో దానిని ఎగ్జామిన్ చేసి ఏ విధంగా యివ్వాలనేది చెప్పమని కమీషనర్, ల్యాండ్ రెవిన్యూకు చెప్పడం జరిగింది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పశువుల గురించి చెప్పమనండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి —చెప్పాను.

శ్రీ కె. ఓ. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, తుఫాను వచ్చిన ప్రాంతాలలో ఎ.పి.యస్ ఆర్ టి పి శాఖవారు వారి సిబ్బందికి ఒక్కొక్కరికి 500 రూపాయలు బోనసుగా యిచ్చారు, ఇందులో ఎలాంటి భేదాభిప్రాయం లేదు. కాని తుఫాను ప్రాంతములో స్థిర నివాసం వుండి యితర చోట్ల పని చేస్తూ వుంటే, వారు ఆస్తులు, గృహాలు పోగొట్టుకున్నా. వారికి ఆ సహాయం యివ్వడం లేదు. అది చాలా అన్యాయము. వారు ఎక్కడ పని చేస్తున్నా స్థిర నివాసం తుఫాను ప్రాంతములో వుండి ఆస్తులు పోగొట్టుకున్నారు గాబట్టి వారికి కూడా యీ సహాయం అందించేటట్లు చూడాలి.

Sri N Janardhana Reddy .—Those who are living in that area అన్నాము. చాలాచోట్ల వారికి యిండు వుండవచ్చు

శ్రీ పి. సుబ్బయ్య :— స్యాండ్ కాస్టు సిల్టింగ్ వచ్చిన చోట రైతులకు సబ్సిడీ, రుణాలు యిస్తామంటే సరిపోదు. బుల్ డోజర్సు సహాయముతో దానిని తీసివేస్తే తప్ప తిరిగి సేద్యం చేసుకోలేరు. కనుక వస్తుంది రెండవది పొగాకు రైతులు వున్నారు ఇంకా కొనవలసిన పొగాకు వుంది అది కొననే ఏర్పాటు చేయకపోతే అన్యాయం. వెంటనే అది చేయాలి. మూడవది, అఖిలపక్ష కమిటీన్ను వేశామన్నారు. ఎక్కడ వేశారు ? మార్కాపురములో వేయలేదు. మంత్రిగారు జి ఓ. యిస్యూ చేశామన్నారు. ఇక ఆఖరుకు చెప్పేది, శ్రీనివాసులు రెడ్డిగారు పాయింటు చెబుతున్నారు హౌస్ కమిటీని వేసి ఎక్కడెక్కడ ఏమి జరుగుతుందో చూడాలి

Mr Deputy Speaker .—I don't think they have started the works even How do you expect the House Committee to go into that

శ్రీ పి. సుబ్బయ్య:—ఎక్కడైతే పనులు జరుగుతున్నాయో ఆ జరిగేచోట 10 పర్సెంటు ఎక్కువగా ఆఫీసర్సు వసూలు చేస్తున్నారు. ఇది కోట్లకు సంబంధించింది. అన్ని ఆధారాలు వున్నవి. ఋజువు చేయడానికి సిద్ధముగా వున్నాను. మంత్రిగారు వెళ్ళి పబ్లిక్ ఎంక్వయిరీ పెట్టినా, హౌస్ కమిటీని వేసినా సిద్ధమే. మంత్రిగారు తయారుగా వున్నారేమో చెప్పాలి. They cannot go away. They cannot hoodwink.

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :—ఏ ఆఫీసరు పది పర్సెంటు వసూలు చేశారో తెలిపితే చర్య తీసుకుంటాను.

Sri Poola Subbaiah :—What about tobacco ryots ?

Mr. Deputy Speaker :—All these things will go on record and certainly you will get back the replies and necessary action will be taken by the department concerned.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 15వ తేదీన గుంటూరు వచ్చినప్పుడు అక్కడ రెవిన్యూ ఆఫీసర్సు అందరు కూడ, ప్రజలను తీర ప్రాంతాలనుండి చేరవేయడం ఎంతో కష్టంగా వుందని చెప్పారు. దానిమీద ముఖ్యమంత్రిగారు రెండు రోడ్లకు 90 లక్షలు యిస్తామని వాగ్దానం చేశారు వారికి నా ప్రజల తరఫున ధన్యవాదాలు చెబుతున్నాను. అదే మోస్తరుగా ఏ తీర ప్రాంతాలనుండి ప్రజలను చేరవేయడానికి పక్కా రోడ్సు లేవో వాటి అన్నింటికి కూడ పక్కా రోడ్సు వేయాలి. షెల్ట్ బెల్ట్స్ కట్టేలోపల సముద్ర తీరములోవున్న అడవులను కొట్టకుండా చేయడానికి ఆర్డర్సు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—సమాధానం చెప్పరా ?

శ్రీ ఎస్, జనార్ధనరెడ్డి :—వారు అక్కడ వుండి అడవులను కొట్టకుండా ఆర్డర్సు యిస్తారా అన్నారు, ఆ బెల్ట్ వున్నది అదే ప్రకారముగా, వారు థ్యాంక్సు చెప్పారు, రిసీవ్ చేసుకున్నాం.

Sri B. Machinder Rao (Secunderabad-Contonement):—Whether the Hon. Chief Minister has written to R.B.I. to waive all the loans obtained by the marginal farmers and artisans? Under the provisions of bad and doubtful debts, they can waive them. He has to write a letter. When I enquired, the R.B.I. authorities said that the Chief Minister has not written a letter.

Mr. Deputy Speaker —Just now they have mentioned it.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :—అధ్యక్షా, చిత్తూరు పుత్తూరు, సత్యవీడు తాలూకాలు సైక్లోనువల్ల ఎఫెక్టు అయినవి కలక్టరు రిపోర్టు పంపించారు. ప్రభుత్వం చూస్తుందా ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :—తప్పకుండా చూస్తాం.

## GOVERNMENT BILL

### The Tirumala Tirupati Devasthanams Bill, 1979

Sri P. V. Chowdary :—Sir, I beg move that the Tirumala Tirupathi Devasthanams Bill, 1979 be taken into consideration.

Mr. Deputy Speaker :—Motion moved.

Sri S. Jaipal Reddy :—This is a Bill which contains 51 lengthy sections, voluminous sections. It was wrong in the first place on the part of the Government to have brought this Bill in the form of Ordinance, Therefore, I request that it should be referred to Joint Select Committee,

Mr. Deputy Speaker :—Let the Minister explain as to why it is brought about ?

Sri S. Jaipal Reddy :—He will only explain the salient features and implications of the Bill. The implications are far reaching and the Bill should be referred to the Joint Select Committee It is not the practice for the Government to bring forward fresh and lengthy Bills in the form of Ordinances. Our demand is that it should be referred to the Joint Select Committee.

Mr. Deputy Speaker :—Let him explain.

1-20 p.m. శ్రీ పి. వి. చౌదరి:— గత మాసములో తిరుమల తిరుపతి దేవస్థానం గురించి 10వ నెంబరుగల ఆర్డినెన్సు ఇవ్వబడింది. దానిస్థానే ఇప్పుడు బిల్లు ప్రతిపాదించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన యాక్టులో దేవాలయాలు రెండు కేటగిరీలుగా ఏర్పాటు చేయడం జరిగింది.

Sri S. Jaipal Reddy--He is speaking about the justification of the Bill.

శ్రీ పి. వి. చౌదరి: —గౌరవ సభ్యుల కోరికననుసరించి ఆ విషయం మనవి చేస్తున్నాను. 1966 దేవాదాయ ధర్మాదాయ చట్టంలో రెండు రకాల దేవాలయాలు ఉన్నాయి. రెండు లక్షల ఆదాయం ఉన్నటువంటివి ఒక కేటగిరి. రెండు లక్షలకు పైబడిన దేవాలయాలు ఒక కేటగిరి. తిరుమల తిరుపతి దేవాస్థానము ప్రస్తుత ఆదాయం 14 కోట్లకు మించి ఉంది. అంతేగాకుండా ప్రతి దినం ఆ దేవుని దర్శనం కోసం వచ్చేవారు దాదాపు 25 వేలవరకు ఉన్నారు. అటువంటి పరిస్థితులలో చిన్న దేవాలయాలకు ఉన్న పరిపాలనా వ్యవస్థ ప్రకారమే దీనికి కూడా చేయాలని అనుకుంటే చాలా ఇబ్బందులు ఉన్న సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. గత చట్టాన్ని అనుసరించి ఒక ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 11 మంది సభ్యులు ఉంటారు. అందులో ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించడం జరిగింది. ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు 250 రూపాయల వేతనం కలిగినవారిని నియమించడానికి అర్హత ఉంది. ప్రస్తు

పరిస్థితులలో చూస్తే 250 రూపాయల వేతనం ఉన్నటువంటివారు లేనేలేరు. పర్రీకిది ట్రస్టుబోర్డు ఆలోచించవలసిన అవసరంవుంది. ట్రస్టు బోర్డు 1, 2 మాసాలకు ఒకసారి సమావేశం అయ్యేవరకు ప్రతిచిన్న విషయం కోసం వేచి ఉండవలసి వస్తున్నది దేవాలయానికి ఎంతో క్రౌడ్ వస్తున్నప్పుడు వారికి సదుపాయాలు చేయాలంటే క్రొత్తగా ఉద్యోగులను నియమించడానికి బొత్తిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అధికారం లేదు.

Sri S. Jaipal Reddy:—Under Article 213 of the Constitution an ordinance should be promulgated only when circumstances exist for an urgent action. What circumstances warranted for the issue of an Ordinance ?

శ్రీ పి. వి. చౌదరి:— ప్రస్తుతం ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనా సందర్భంలో గత చట్టాన్ని అనుసరించి యాత్రికులకు కావలసిన సౌకర్యాలు కాని వారికి రక్షణ కాని ఏమాత్రమూ కల్పించడానికి అవకాశం లేనప్పుడు అది అత్యవసరంగా ఆచరణలోకి తీసుకొని రావాలనే ఉద్దేశంతో ఈ ఆర్డినెన్సును తీసుకొని రావడం జరిగిందని మనవిచేస్తున్నాను.

Sri S. Jaipal Reddy.—T. T. D. could be administered under the Endowments Act of 1966. The Ordinance was promulgated on 18th of May and the Assembly sat ou June 14th. When T.T.D, admistration could wait for 13 years why not it wait for three weeks. Let the Minister explain.

శ్రీ పి. వి. చౌదరి:—అధ్యక్షా, వారు ఆ అవసరాన్ని గుర్తించకపోతే నేను ఏమి చేయను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—వారికి ఆ అవసరాన్ని చెప్పే సామర్థ్యం లేకపోతే నేను ఏమి చేయను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఇదివరకు అంసెంబ్లీలో తిరుమల తిరుపతి దేవాలయం మెయిన్‌టెనెన్సు గురించి చాలా క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పుడు చాలా సలహాలు ఇచ్చారు. అప్పుడు ఇటువంటి ఇబ్బందులున్నాయని అప్పుడున్న మంత్రిగారు చెప్పలేదు.

శ్రీ పి. వి. చౌదరి:—మిత్రులు జైపాల్‌రెడ్డిగారికి తెలియదేమో నేను 1957వ సంవత్సరంనుంచి 1966 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గంలో సభ్యుడుగా ఉన్నాను. నాకు అనుభవం ఉంది వచ్చే యాత్రికులకు ఇబ్బంది లేకుండా సౌకర్యం కలుగజేయడం కోసం, రక్షణ కలుగజేయడం కోసం దీనివి తీసుకొని వస్తున్నాము.

Sri S. Jaipal Reddy:—Mr. Deputy Speaker Sir, are you convinced that the question we have raised has been answered ? Whether the Minister made an attempt to answer that question ? Is it proper

for the Government to bring forward a fresh Bill in the form of an Ordinance which did not warrant any urgent action. It runs into 40 pages.

Mr. Deputy Speaker: -Whether the Ordinance was proper or legal is a different matter. Even the earlier Speakers have also observed that as possible they should avoid Ordinances.

Sri S. Jaipal Reddy:—Just as the earlier Speakers remarks were ignored, the present remarks of the Deputy Speaker would also be ignored. What is the remedy? I put a very pertinent question. T. T. D. administration could wait for 13 years and why not they wait for three weeks. They have shown utter contepmt of the House.

Sri M. Venkaiah Naidu:—They should have introduced it in the Budget Session itself if it was so urgent.

Sri Jaipal Reddy :—You may kindly agree to refer this to Join Select Committee. There are a number of sections which are obnoxious.

Sri N Amarnadha Reddy :—It is left to the House whether it should be referred to Join Select Committee or whether it should be discussed in the House.

Sri K. Venkataramaiah :—The Bills are there. And rules are there All those things will be considered on merits. The Minister is expected to explain the circumstances.

Sri S. Jaipal Reddy :—The Mintster never tried to explain the circumstances. అత్యవసతంగా అవసరం వచ్చిందని అంటున్నారు.

Mr. Deputy Speaker :—It is already introduced in the House. This House has permitted its introduction. Now, this is the consideration stage.

Sri S. Jaipal Reddy :—When the permission of the House has to be judge by the brute majority, then all of us are not required.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—మంత్రిగారు ఇంతకు ముందు పాలక వర్గంలో వున్నారు. ఆ అనుభవం దృష్ట్యా యాత్రికుల సౌకర్యం కోసం ఈ ఆర్డినెన్సు తీసుకురావడం జరిగింది.

Sri S. Jaipal Reddy t—Why not we wait for three weeks ?

శ్రీ పి.వి. చౌదరి :-శ్రీ జైపాల్ రెడ్డిగారికి తెలుగు పూర్తిగా అర్థంకాదు వారికి నేను ఇంగ్లీషులో ఎక్స్‌ప్లెయిన్ చేసే పరిస్థితిలో లేను.

Sri S. Jaipal Reddy.— Does it mean that the Minister does not understand English ? If he is prenared to accept that assumption I am not prepared to deny his allegation.

Sri M. Venkaiah Naidu :—I will act as a translator in between the two.

(Laughter)

Mr. Deputy Speaker .—Not necessary. You can speak in Telugu.

శ్రీ పి. వి. చౌదరి:—అధ్యక్షా, యాత్రికుల యొక్క అవసరాలను అన్నిటిని దృష్టిలో వుంచుకుని వెంటనే ఈ ఆర్డినెన్సు ద్వారా దీనిని [illegible] జరిగిందని మనవిచేస్తున్నాను. ఇది పురాతనంగా దాదాపు వంద సంవత్సరాల క్రితం వున్న దేవాలయం. యావత్తు భారతదేశంలో వున్నటువంటి దేవాలయాలలో అన్నిటికంటే పెద్దదైన దేవాలయం. అటువంటి దేవాలయం యొక్క పరిపాలన సక్రమంగా జరగాలి అనే ఉద్దేశంతోనే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

Mr. Deputy Speaker:—You can explain the salient features on the next working day. 1 30 p.m.

the House stands adjourned to meet again at 9-30 a.m. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Thursday, the 21st June, 1979.)